తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

18-1-2024 గురువారం సంపుటి : 29 సంచిక : 348 పేజీలు : 10+4 వెల : 6.50


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ


అయోధ్యకు తొలి ఎయిరిండియా విమానం 5లో

కోలుకుంటున్న కెసిఆర్.. చేతికర్ర సాయంతో నడక 7లో







## నామినేటెడ్ కోటా
# ఎమ్మెల్సీల భర్తీకి బ్రేక్



### హైకోర్టు విచారణలో వివాదం
### తేలే వరకు ఆగాలని గవర్నర్ నిర్ణయం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి17:** గవర్నర్ కోటా ఎమ్మెల్సీ ఎన్నికపై తమిళిసై కీలక నిర్ణయం తీసుకున్నారు. హైకోర్టులో వివాదం తేలే వరకు రెండు ఎమ్మెల్సీ స్థానాలను భర్తీ చేయకూడదని గవర్నర్ తమిళిసై నిర్ణయించారు. రెండు స్థానాల్లో దాసోజు శ్రవణ్, సత్యనారాయణను గత ప్రభుత్వం ప్రతిపాదించింది. ఆ ఇద్దరికి గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నామినేట్ అయ్యేందుకు తగిన అర్హతలు లేవంటూ తమిళిసై తిరస్కరించారు. తమ ≫2

# మారిన ఎమ్మెల్సీ అభ్యర్థి

### దయాకర్ బదులు మహేష్ కుమార్ గౌడ్
### చివరి క్షణంలో కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయం



**హైదరాబాద్, జనవరి 17,ప్రభాతవార్త:** ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో పోటీ చేసే ఇద్దరు అభ్యర్థుల పేర్లను కాంగ్రెస్ అదిష్ఠానం ఖరారుచేసి విడుదల చేసింది. టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్‌ల అభ్యర్థిత్వంను ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోదం తెలిపి ఎంపిక చేశారు. బుధవారం అధికారికంగా ప్రకటించారు. ≫2



5లో

**కేరళలో రూ. 4 వేల కోట్ల పాజెక్టులు ప్రారంభించిన ప్రధాని మోడీ**

## ఒక్కరోజులో రూ. 37,870 కోట్ల పారిశ్రామిక ఒప్పందాలు
# పెట్టుబడుల వెల్లువ

### రూ.12,400 కోట్లతో ముందుకు వచ్చిన అదానీ గ్రూప్
### గోద్రెజ్, అంబుజాసిమెంట్స్, జెఎస్‌డబ్ల్యు మరికొన్ని సంస్థల పెట్టుబడులు.. త్వరలో స్కిల్ వర్సిటీ ఏర్పాటు
### దావోస్‌లో అదానీ మరికొందరు పారిశ్రామిక వేత్తలతో సిఎం రేవంత్ భేటీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి17:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటన బిజీబిజీగా కొనసాగుతోంది. దావోస్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బృందం పెట్టుబడుల వేట కొనసాగుతోంది. ఇప్పటి వరకు రూ. 37,870 కోట్ల పారిశ్రామిక ఒప్పందాలు జరిగాయి. రాష్ట్రంలో రూ.12వేల 400 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు ఆదానీ గ్రూప్ ముందుకొచ్చింది. దావోస్‌లోని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో ఆదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ ఆదానీ సిఎం రేవంత్‌రెడ్డిభేటీ అయ్యారు. పెట్టుబడులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాలు ≫2


బుధవారం దావోస్‌లో గౌతం అదానీతో ఒప్పంద పత్రాలు మార్చుకొంటున్న సిఎం రేవంత్

## మందిరానికి చేరిన బాలరాముని విగ్రహం

### దర్శనం కోసం పోటెత్తిన భక్తజనం
### అయోధ్యలో సాగిన భారీ ఊరేగింపు


ఆహ్వాన పత్రికపై బాలరాముని రూపం

7లో

## పామేడులో హోరెత్తిన తుపాకుల మోత

### 3 బేస్ క్యాంపులపై మావోయిస్టుల దాడి
### 9 మంది సిఆర్‌పిఎఫ్ జవాన్లకు తీవ్ర గాయాలు

7లో





Contact us at 1800-200-[6392] 1800-102-[NEXA] www.nexaexperience.com NOW YOU CAN ALSO BOOK ONLINE

**HYDERABAD: NEXA BANJARA HILLS** (VARUN MOTORS PH: 04067263433), **NEXA JUBLIEE** (RKS MOTORS PH: 04066588489), **NEXA LB NAGAR** (KALYANI MOTORS PVT. LTD. PH: 04071326633), **NEXA MUSHEERABAD** (THE MITHRA AGENCIES PH: 04067263455), **NEXA RAIDURGAM** (PAVAN MOTORS PVT. LTD. PH: 04071327134), **NEXA LUMBINI PARK** (RKS MOTORS PH: 04067263307), **NEXA MALAKPET** (GEM MOTORS INDIA PVT. LTD. PH: 4047474949), **NEXA KUKATPALLY** (ADARSHA AUTO WORLD PVT. LTD. PH: 04071326576), **NEXA GACHIBOWLI** (JAYABHERI AUTOMOTIVE PH: 04067263427), **NEXA QCITY ROAD** (SAI SERVICE PH: 04066588133), **BEGUMPET: NEXA BEGUMPET** (VARUN MOTORS PH: 8886610030), **ATTAPUR: NEXA ATTAPUR** (ADARSHA AUTO WORLD PVT. LTD. PH: 9966666685), **MIYAPUR: NEXA MIYAPUR** (JAYABHERI AUTOMOTIVE PH: 9100053502), **SECUNDERABAD: NEXA BOWENPALLY** (AUTOFIN LTD. PH: 04071326637), **NEXA SAINIKPURI** (VARUN MOTORS PH: 04071326630).

Scan to book

Consumer offers applicable for 2023 model while stocks last. For more details regarding offers please contact your nearest NEXA dealership. T&C apply. Creative visualization. Accessories and features shown may not be part of standard equipment. Black glass on the vehicle is due to lighting effect. Trademarks used belong to respective Trademark Owners. For details on functioning of safety features, including air bag, kindly refer to the Owner's Manual.



కేరళలోని కోచిలో బుధవారం పలు అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ప్రధాని మోడీ

# పెట్టుబడుల వెల్లువ

≫ చేసుకున్నారు. తెలంగాణలో ఆదానీ గ్రీన్ ఎనర్జీ 1350 మెగావాట్ల సామర్థ్యంతో రెండు పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తుంది. దీనికి రూ.5వేల కోట్లు పెట్టుబడి పెడుతుంది. ఆదానీ ఎంటర్‌ప్రైజెస్ చందనవెల్లిలో రూ.5వేల కోట్లతో 100 మెగావాట్ల డేటా సెంటర్‌ను నెలకొల్పనుంది. అంబుజా సిమెంట్స్ లిమిటెడ్ రాష్ట్రంలో రూ.1400 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం చేసుకుంది. అదానీ ఏరోస్పేస్,డిఫెన్స్ కోసం రూ.1000కోట్ల పెట్టుబడిపెడుతుంది. త్వరలో స్కిల్‌వర్సిటీ ఏర్పాటు చేయనుంది. తెలంగాణలో డేటా సెంటర్లను నెలకొల్పేందుకు వెబ్ వర్క్స్ రూ.5,200 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధపడింది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఐదేళ్లలో రూ.8వేల కోట్లతో బ్యాటరీల ఉత్పత్తి సంస్థ స్థాపించి 6వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని గోడి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వెల్లడించింది. తెలంగాణలో ఔషధాల ఆవిష్కరణ, అభివృద్ధి సేవలను విస్తరించేందుకు ఆరాజైన్ లైఫ్ సైన్సెస్ మరిన్ని పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధపడింది. ఈ క్రమంలో రూ.2000 కోట్ల కొత్త పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. 1500 కొత్త ఉద్యోగాలను అందించేలా ప్రాజెక్టులను విస్తరించనుంది. మరో పారిశ్రామిక దిగ్గజం జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ రూ.9వేల కోట్లతో పంప్ స్టోరేజీ ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు ఒప్పందం చేసుకుంది. దావోస్‌లో రాష్ట్ర ప్రభుత్వం,జెఎస్‌డబ్ల్యు నియో ఎనర్జీ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. జెఎస్ డబ్ల్యు గ్రూప్ ఛైర్మన్ సజ్జన్ జిందాల్,సిఎం రేవంత్‌రెడ్డితో సమావేశమై ఈ ప్రాజెక్టుపై చర్చలు జరిపారు. ఈ కొత్త ప్రాజెక్టు 1500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. జెఎస్‌డబ్లు ఎనర్జీ ప్రధానకార్యాలయం ముంబాయిలో ఉన్నది. ఈ సంస్థ థర్మల్,హైడ్రో, సౌరవనరుల నుంచి విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుంది. భారత దేశంలో ప్రముఖ ప్రైవేట్ రంగ విద్యుత్ సంస్థగా, ఇది 4,559 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని కలిగి ఉంది. జెఎస్ డబ్ల్యు నియో ఎనర్జీ పునరుత్పాదక ఇంధన ఉత్పత్తి చేస్తుంది. తెలంగాణలో ఏర్పాటు చేసే పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు కు అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందిస్తామని సిఎం రేవంత్ హామీ ఇచ్చారు. మంత్రి శ్రీధర్‌బాబు,ఐటి ముఖ్యకార్యదర్శి జయేశ్‌రంజన్,ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ స్పెషల్ సెక్రటరీ విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో సిఎం రేవంత్‌రెడ్డి,గోద్రెజ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఛైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ నాదిర్ గోద్రెజ్‌తో కీలకమైన సమావేశం జరిగింది. తెలంగాణలో అపారమైన అవకాశాలు ఉన్నాయని, వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు గోద్రెజ్ కంపెనీ ఆసక్తిని ప్రదర్శించింది. వ్యూహాత్మకమైన పెట్టుబడులతో తెలంగాణ అడుగు పెట్టాలని చూస్తున్నామని నాదిర్ గోద్రెజ్ ముఖ్యమంత్రి చర్చలు జరిపారు. రాష్ట్రంలో పామ్ అయిల్ మిషన్‌ను నడపడంలో గోద్రెజ్ ఇప్పటికే కీలక పాత్ర పోషిస్తున్నది. ఖమ్మం జిల్లాలో మొదటి దశలో రూ.270 కోట్ల పెట్టుబడితో దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ అయిల్ పామ్ ప్రాసెసింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేస్తోంది. మలేషియాకు చెందిన అతి పెద్ద పామాయిల్ కంపెనీ సిమ్ డార్బీతో గోద్రెజ్ జాయింట్ వెంచర్ కుదుర్చుకుంది. ఈ రెండు కంపెనీల జాయింట్ వెంచర్‌గా దేశంలోనే మొట్టమొదటి ఆయిల్ పామ్ సీడ్ గార్డెన్ వాణిజ్య యూనిట్‌ను ఖమ్మంలో ఏర్పాటు చేస్తోంది. ఈ సందర్భంగా తెలంగాణలో రూ.1000 కోట్ల పెట్టుబడితో కెమికల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు గోద్రెజ్ అంగీకరించింది. దీంతో పాటు స్కిల్ డెవలప్‌మెంట్,రియల్ ఎస్టేట్,క్రీమ్‌లైన్ డెయిరీ తదితర రంగాలలో పెట్టుబడులు పెట్టేందుకు అనువైన అంశాలపై చర్చించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన గోద్రెజ్ ప్రతినిధులకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని సిఎం రేవంత్‌రెడ్డి భరోసా ఇచ్చారు.

# కాంగ్రెస్‌లో ఎమ్మెల్సీ ఎంపిక చిచ్చు

## మహేశ్‌కుమార్‌గౌడ్ ఓకే

## బల్మూరి వెంకట్ అభ్యర్థిత్వంపై అసంతృప్తి

**హైదరాబాద్,జనవరి 17,ప్రభాతవార్త:** కాంగ్రెస్‌లో ఎమ్మెల్సీ ఎన్నికలు కలహాలకు ఆజ్యం పోసేవిధంగా మారాయి. ఎమ్మెల్సీ అభ్యర్థులుగా టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్, బల్మూరి వెంకట్ పేర్లను అదిష్ఠానం ఖరారు చేయడంతో కలహాల కుంపటి రాజేసింది. సోమవారం వరకు ఎమ్మెల్సీ అభ్యర్థులుగా అద్దంకి దయాకర్, చిన్నారెడ్డిలను ఎంపిక చేస్తారని ప్రచారం జరిగింది. మంగళవారం అద్దంకి దయాకర్ పేరుతోపాటు తెరపైకి బల్మూరి వెంకట్ పేరు వచ్చింది. ఎమ్మెల్సీ అభ్యర్థిగా దయాకర్ ఎంపిక విషయంలో సీనియర్లు సమర్థిస్తున్నా వెంకట్‌కు ఇవ్వడాన్ని ససేమిరా అన్నారు. వెంకట్ పేరు ప్రచారంలోకి రాగానే ఏఐసిసి తెలంగాణ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీతో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, వేంనరేందర్ తదితరలు భేటీ అయి వారంతా తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలిసింది. పార్టీ కోసం ఎంతో మంది సీనియర్లు కష్టపడ్డారని వారిని కాదని వెంకట్ ఇవ్వడమేంటని ప్రశ్నించినట్లు తెలిసింది. సీనియర్లకు ఎవ్వరికి ఇచ్చినా అభ్యంతరం లేదని వారు అన్నట్లు ప్రచారం జరుగుతోంది. వెంకట్‌కు అభ్యర్థిత్వంకు వ్యతిరేకంగా సంతకాలు సేకరణకూడా జరిగిందని కాంగ్రెస్ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఎన్ఎస్‌యుఐలో పనిచేయడమే ప్రామాణికంగా తీసుకుంటే 30 ఏళ్ళక్రితం పనిచేసిన మహేశ్‌కుమార్‌గౌడ్‌ను కూడా పరిగణలోకి తీసుకోవాలి కదా అని విమర్శలు సంధించారు. మొత్తానికి ఏఐసిసి తెలంగాణఇంచార్జ్ దిద్దుబాటు చర్యలుచేపట్టడంతో అద్దంకి దయాకర్‌పేరు తెరవెనక్కి వెళ్ళి టిపిసిసి కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్‌కుమార్ గౌడ్ పేరు తెరపైకి వచ్చింది.

**రేవంత్‌రెడ్డి చాణిక్యంతో బల్మూరి వెంకట్‌కు ఎమ్మెల్సీ టికెట్**

ముఖ్యమంత్రి టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సీనియర్లను కాదని తన శిష్యుడైన బల్మూరి వెంకట్‌కు ఎమ్మెల్సీ టికెట్టు ఇప్పించుకొని సీనియర్లను కోలుకోని చావు దెబ్బకొట్టారని రాజకీయవర్గాల్లో చర్చ జరుగుతోంది. ఏఐసిసి అదిష్ఠానం వద్ద తనకు ఎంత పలుకుబడి వుందో ప్రదర్శించుకొనేందుకు బల్మూరి వెంకట్ టికెట్ ప్రబల ఉదాహరణగామారింది. అద్దంకి అభ్యర్థిత్వం పట్ల సానుకూలత ప్రదర్శించిన సీనియర్‌లకు ఝలక్ ఇవ్వడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనదైన రీతిలో రాజకీయ చతరుత ప్రదర్శించారు. అద్దంకి పేరు జాబితా నుంచి తొలగించి ఆయన స్థానంలోపు సీనియర్లు కోరుకుంటున్న విధంగానే వారిలో ఒక్కరైన" టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేశ్‌కుమర్ గౌడ్ ను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేసేలా పావులు కదిపారు. రేవంత్ అనుచరుడైన అద్దంకిని కూడా సీనియర్లు వత్తాసు పలకడం ఆయన జీర్ణించుకోలేదని స్పష్టమైన సంకేతాలు పంపినట్లైందని కాంగ్రెస్ రాజకీయాలను దగ్గరి నుంచి చూసే వారు వ్యాఖ్యానిస్తున్నారు. గతంలో హుజురాబాద్‌ఉప ఎన్నికల సందర్భంగా టికెట్ కూడా రేవంత్ ఇప్పించారని ప్రచారం జరిగింది. మళ్ళీ ఇప్పుడు సీనియర్‌లు వ్యతిరేకించినా ఎమ్మెల్సీ టికెట్టు ఇప్పించుకున్నారు. బల్మూ అభ్యర్థిత్వం మార్పు చేయకుండా సీనియర్‌లకు చెక్ పెట్టడంతో పాటు పార్టీపై తన పట్టు పెంచుకోవడానికి ఈ అవకాశంను రేవంత్ చక్కగా ఉపయోగించుకొన్నారని రాజకీయ పరిశీలకులు భాష్యం చెబుతున్నారు.

**వెంకట్ స్థానం ఆశించిన రేసులో వున్న సీనియర్లకు మిగిలింది అసంతృప్తి**

అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్టు లభించని వారికి ఎమ్మెల్సీ పదవులు ఆశచూపారు. ప్రస్తుతం ఆరు ఖాళీలు భర్తీకి సన్నాహాలు జరుగుతున్నాయి. గవర్నర్ నిర్ణయంతో నాలుగుమాత్రమే భర్తీకి అవకాశం ఏర్పడింది.అయితే అత్యంత సమీపంలో మాత్రం ఎమ్మెల్యే కోటాలో ఖాళీలు రెండింటికి ఉప ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో అశావాహులు నాకంటే నాకు అంటూ డిమాండ్ చేస్తున్నారు. పటేల్ రమేశ్‌రెడ్డి, ఈరవత్రి అనీల్, నిరంజన్‌రెడ్డి, నేరెళ్ళశారద, కోండరెడ్డి వంటివారు వెంకట్‌కు ఎమ్మెల్సీ అభ్యర్థిగా అవకాశం ఇవ్వడం అసంతృప్తితో వున్నట్లు ప్రచారం జరుగుతోంది. పార్టీ కోసం మేం కష్టపడలేదా అని వారు ప్రశ్నిస్తున్నారు.

# ఎమ్మెల్సీల భర్తీకి బ్రేక్

≫ అభ్యర్థిత్వాల తిరస్కరణను సవాల్ చేస్తూ దాసోజు శ్రవణ్, సత్యనారాయణ ఇటీవల హైకోర్టులో పిటీషన్లు వేశారు. నాయకులు వేసిన పిటీషన్ల విచారణ అర్హతపై ఈనెల 24న హైకోర్టులో విచారణ జరగనుంది.మరోవైపు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రెండు ఎమ్మెల్సీలను కైవసం చేసుకునేందుకు ఇప్పటికే కసరత్తు ముమ్మరం చేసింది. గవర్నర్ పేర్కొన్న అర్హతలకు అనుగుణంగా ఇద్దరి పేర్లను కేబినెట్ ద్వారా ప్రతిపాదించాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలో గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థుల భర్తీకి ప్రభుత్వ ప్రతిపాదనలపై ఎలాంటి చర్య తీసుకోవద్దని తమిళిసై నిర్ణయం తీసుకున్నారు. నామినేటెడ్ కోటా ఎమ్మెల్సీల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు తీసుకోవద్దని నిర్ణయించారు. అయితే హైకోర్టులో ఉన్నందున రిట్ పిటీషన్లపై తీర్పు వచ్చే వరకు వేచి ఉండాలని నిర్ణయించినట్లు రాజ్ భవన్ వర్గాలు వెల్లడించాయి.

# గొర్రెల కొనుగోలు స్కాంలో నా ప్రమేయం లేదు

## ఎసిబి ఎలాంటి నోటీసులు ఇవ్వలేదు: మాజీ మంత్రి తలసాని స్పష్టీకరణ

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన పశు సంవర్ధక శాఖలో గొర్రెల కొనుగోలు స్కాంలో తన ప్రమేయం ఎంతమాత్రం లేదని మాజీ మ ంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ వెల్లడించారు. గొర్రెల కొనుగోలుకు సంబంధించి వెలుగుచూసిన రెండు కోట్ల పది లక్షల రూపాయల కుంభకోణంలో ఎసిబి అధికారు లు తనకు ఎలాంటి నోటీసులు జారీ చేయలేదని ఆయన తెలిపారు. ఇదే అంశంపై బుధవారం మీడియాలో వచ్చిన వార్తలను ఆయన ఖండించారు. దీనిపై ఎసిబి విచార ణ నిస్పక్షపాతంగా జరగాలని ఆయన కోరారు.

# తెలంగాణలో గోడి ఇండియా భారీ ప్రాజెక్టు

## రూ.8000కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సంసిద్ధత

## గిగా స్కేల్ సెల్ తయారీ కేంద్రం

**హైదరాబాద్, జనవరి 17 ప్రభాతవార్త:** గోడి ఇండియా ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ తెలంగాణలో గిగా స్కేల్ బ్యాటరీ సెల్ తయారీ కేంద్రాన్ని నెలకొల్పనుంది. ఇందుకు సంబంధించి రూ.8వేల కోట్ల భారీ పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ యూనిట్‌లో 12.5 గిగావాట్ ఫర్ అవర్ సామర్థ్యం ఉండే బ్యాటరీ సెల్ తయారు చేయనున్నట్లు ప్రకటించింది. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో భాగంగా గోడి ఇండియా కంపెనీ వ్యవస్థాపకుడు, సిఈఓ మహేష్ గోడి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సమావేశం అయ్యారు. ఈ వేదికగా తెలంగాణ ప్రభుత్వంతో గోడి ఇండియా అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. రాబోయే ఐదు సంవత్సరాల వ్యవధిలో తెలంగాణలో లిథియం, సోడియం ఆయాన్, సంబంధిత సాంకేతిక పరిజ్ఞానాల పరిశోదన, అభివృద్ధి, గిగా స్కేల్ సెల్ తమారీ కేంద్రం నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. ఈ ప్రాజెక్టు మొదటి దశలో 6000 మందికి ఉద్యోగాలు లభిస్తాయి. ముందుగా 2.5 గిగావాట్ల కెపాసిటీ సెల్ అసెంబ్లింగ్ లైన్ తయారు చేసి, రెండో దశలో 10 గిగా వాట్లకు విస్తరిస్తారు.

గోడి ఇండియా పెట్టుబడులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వాగతించారు. తెలంగాణ కొత్త ప్రభుత్వం ఎలక్ట్రానిక్ వాహనాలను, ఎనర్జీ స్టోరేజీ సిస్టంలను ప్రొత్సహించటంతో పాటు పర్యావరణ అనుకూల వ్యవస్థను నెలకొల్పేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. అందుకు అవసరమైన విధానాలకు తమ ప్రభుత్వం మద్దతుగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం, పర్యావరణ వ్యవస్థలపై రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న ఆలోచనలకు అనుగుణంగానే ఈ ప్రాజెక్టు అనుసంధానమై ఉందని, ఎనర్జీ స్టోరేజ్ సిస్టంల రూపకల్పనలో గోడి కీలకంగా నిలుస్తుందన్నారు. తమ కంపెనీ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్న తెలంగాణ ప్రభుత్వానికి మహేష్‌గోడి కృతజ్ఞతలు తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత తెలంగాణలో వ్యాపార సానుకూల వాతవరణంతో పాటు పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెరిగిందన్నారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు, ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్‌రంజన్, ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ స్పెషల్ సెక్రటరీ విష్ణు వర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.




అయోధ్య నుంచి బెంగళూరు, కోల్‌కతాకు విమాన సర్వీసులను ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా

# మారిన ఎమ్మెల్సీ అభ్యర్థి

≫ గురువారం నామినేషన్ దాఖలు చేయడానికి ఎన్నికల కమీషన్ తుది గడువుగా విధించింది. గురువారం ఉదయం 11 గంటలకు వారిరువురు నామినేషన్ దాఖలు చేస్తారు. తొలుత అద్దంకి దయాకర్‌కు ఇచ్చారని ప్రచారం జరిగింది.కానీ ఆయన స్థానంలో మహేశ్‌కుమార్‌గౌడ్‌కు ఇచ్చారు.. ఎమ్మెల్యేల కోటాలో రెండు ఎమ్మెల్సీ స్థానాలు వుండగా వాటిభర్తీకి విడివిగా ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సంఖ్యాబలం ఉన్నందు వల్ల రెండు స్థానాలు గెలిచే అవకాశం ఉంది. ఉప ఎన్నికలు రెండు విడివిగానే జరగం సాంప్రదాయంగా కొనసాగుతోన్నది. శాసనమండి సభ్యులు కడియం శ్రీహరి, పాడి కౌశిక్‌రెడ్డిలు ఎమ్మెల్యేలుగా విజయం సాధించడంతో వారి ఎమ్మెల్సీ పదవులకు రాజీనామా చేశారు. దీనితో శాసనమండలిలో ఉప ఎన్నికలు అనివార్యమైనాయి. మొదట్లో అద్దంకి దయాకర్ పేరు ఉన్నప్పటికీ, చివరి క్షణంలో ఆయన పేరు స్థానంలో మహేశ్‌కుమార్‌గౌడ్ పేరును అధిష్ఠానం పొందుపరిచింది.

**జగ్గారెడ్డి సంతాకాలతో బిఫారంలు .... ఎమ్మెల్యేల సంతకాల సేకరణ బాధ్యత డిప్యూటీ సిఎం భట్టీది**

తెలంగాణ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల నామినేషన్‌కు జతపరిచే బిఫారంలపై వర్కింగ్ ప్రసిడెంట్ తూర్పుజయప్రకాశ్‌రెడ్డి సంతకం చేశారు. టిపిసిసి చీఫ్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటనలో ఉన్నందున జగ్గారెడ్డికి ఈ బాధ్యతను అప్పగించారు. మంగళవారం అద్దంకి దయాకర్, వెంకట్ పేర్లు ఖరారైనాయని వారికి బిఫారాలు జగ్గారెడ్డి అందజేస్తారని ప్రచారం జరిగింది. అయితే బుధవారం అనూహ్యంగా మహేశ్‌కుమార్ గౌడ్ పేరు తెరపైకి వచ్చింది. నామినేషన్లపై ఎమ్మెల్యేలతో సంతాకలు చేయించే బాధ్యతను డిప్యూటీ సిఎం మల్లు భట్టీ విక్రమార్కకు ఇచ్చారని సమాచారం . కాంగ్రెస్ ఎన్నుకొన్న అతి చిన్న వయస్సు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌గా చరిత్రలో నిలిచి పోతారు. ఆయన వయస్సు 30 ఏళ్ళ 9నెలలు, గుజరాత్‌లో 33 సంవత్సరాల వయస్సుకలిగిన వ్యక్తి ఎమ్మెల్సీగా ఎన్నికైనారు. ఇపుడు వెంకట్ ఆ రికార్డును అదిగమించారు.

**వెంకట్ ఎంబిబిఎస్ చదువుతో ఎన్ఎస్‌యుఐలో ప్రవేశం**

ఎంబిబిఎస్ చదువూ ఎన్ఎస్‌యుఐ ద్వారా రాజకీయ రంగంలోకి ప్రవేశించారు. ఆయన మెడికోగావున్నపుడే ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు.హుజురాబాద్ ఉప ఎన్నికల్లో పోటీ డిపాజిట్‌కూడా పొందలేనంతగా చిత్తుచిత్తుగా ఓడిపోయారు. ఇటీవల అసెంబీ ఎన్నికల్లో హుజురాబాద్ నుంచి పోటీ చేయాలని ఆశించినా టికెట్టు ఇవ్వలేదు. కేంద్రప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై నిరంతరం వెంకట్ పోరాటం చేశారు.సిఎం రేవంత్‌రెడ్డికి వెంకట్ అత్యంత సన్నిహితుడు. ఇదిఇలా వుంటే టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్ అద్దంకిని ఓవర్‌టేక్ చేసి దూసుకొచ్చారు. ఆయన నిజామాబాద్ అర్బన్‌సీటును త్యాగం చేశారు. ఎమ్మెల్సీ అభ్యర్థుల గుర్తింపు విషయం పరిశీలిస్తే శాసనసభ ఎన్నికలలో టికెట్లు పొందని వారికి ప్రాధన్యత ఇచ్చినట్లుగా ఉంది.

## వారం - వర్జ్యం

తేది : 18-01-2024, గురువారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
పుష్య మాసం, ఉత్తరాయనం
హేమంత ఋతువు, శుక్లపక్షం
అష్టమి రా.8.45, అశ్వని రా.2.57
వ.రా.11.03-12.37
దు.ఉ.10.33-11.18, 2) మ.3.02-3.47
శుభసమయం లేదు, శ్రావణ కార్తె
రాహుకాలం-మ.1.30-3.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** కాంట్రాక్టులు అతికష్టం మీద దక్కించుకుంటారు. రాజకీయ రంగాల వారికి అనుకూలంగా ఉంది

**వృషభం:** బంధువుల నుండి శుభవార్తలు అందుకుంటారు. చికాకులు కొంతవరకు తీరుతాయి.

**మిథునం:** జీవితభాగస్వామి సహాయ సహకారాలతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు

**కర్కాటకం:** ఆర్థిక సంబంధమైన వ్యవహారాలు వెనకడుగు వేస్తాయి. చేబదుళ్ళు సమయానికి అందవు.

**సింహం:** ఆస్తి వ్యవహారాలలో ఎదురైన చికాకులు కొంతవరకు తీరుతాయి. వాహన యోగం.

**కన్య:** సన్నిహితుల సహాయంతో ముఖ్యమైన వ్యవహారాలు పూర్తి చేస్తారు. శుభవార్తల వింటారు.

**తుల:** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**వృశ్చికం:** భాగస్వామ్య వ్యాపారాలు ప్రారంభిస్తారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**ధనుస్సు:** కొత్త కార్యక్రమాలకు, వ్యాపారాలకు శ్రీకారం చుడతారు. నూతన పరిచయాలు పెరుగుతాయి.

**మకరం:** గృహ నిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ఆహ్వానాలు అందుతాయి.

**కుంభం:** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. సంతాన విద్యావకాశాలు పొందుతారు.

**మీనం:** మీలోని ప్రతిభకు గుర్తింపు పొందుతారు. ఆరోగ్య సమస్యలు ఎదురైన అధిగమిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో, హైదరాబాద్

## పార్లమెంట్‌లో తెలంగాణ గళం వినిపించేది బిఆర్‌ఎస్సే

### -మాజీ మంత్రి కెటిఆర్

### పేరు మార్పుతో తీగ తెగిందని రఘునందన్ కౌంటర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి17:** రానున్న లోకసభ ఎన్నికల్లో కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్‌ఎస్‌కు ఎందుకు ఓటు వేయాలో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ఎక్స్ (ట్విట్టర్) వేదికగా తెలిపారు. 17వ, 18వ లోక్‌సభలలో ఏ పార్టీ ఎన్ని ప్రశ్నలు సంధించిందో ట్వీట్‌లో వెల్లడించారు. పార్లమెంట్‌లో తెలంగాణ ప్రజల గళాన్ని గట్టిగా, స్పష్టంగా వినిపించేది కేవలం బిఆర్‌ఎస్ మాత్రమేనని కెటిఆర్ తెలిపారు. తెలంగాణ హక్కులు,ప్రయోజనాల కోసం పార్లమెంట్‌లో బిఆర్‌ఎస్ ఎంపీలు కేంద్రాన్ని పలు మార్లు ప్రశ్నించినట్లు తెలిపారు. 16,17వ లోక్‌సభలో బిఆర్‌ఎస్ ఎంపీలు కేంద్రాన్ని 4,754 సార్లు ప్రశ్నించగా, కాంగ్రెస్ 1271 సార్లు, బిజెపి 190 సార్లు మాత్రమే ప్రశ్నించినట్లు గణాంకాలు చెబుతున్నట్లు ట్వీట్ చేశారు. 2014లో రాష్ట్రం సాధించినప్పుడు తెలంగాణకు ఉన్న ఏకైక గొంతుక టిఆర్‌ఎస్ మాత్రమేనని.. 2024లో కూడా తెలంగాణకు ఉన్న ఏకైక గొంతుక బిఆర్‌ఎస్ పార్టీ మాత్రమే అని అన్నారు. నాడు, నేడు, ఏనాడైనా తెలంగాణ గళం, తెలంగాణ బలం, తెలంగాణ దళం.. మనమే అని కెటిఆర్ పేర్కొన్నారు.

పార్లమెంట్‌లో తెలంగాణ ప్రజల గళాన్ని గట్టిగా,స్పష్టంగా వినిపించేది కేవలం బిఆర్‌ఎస్ మాత్రమేనంటూ ట్వీట్ చేసిన కెటిఆర్‌కు బిజెపి నేత, మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు అదే ఎక్స్ వేదికగా కౌంటర్ ఇచ్చారు. టిఆర్‌ఎస్ నుంచి బిఆర్‌ఎస్‌గా పేరు మార్చుకోవడం ద్వారా తీగ తెగిందని పేర్కొన్నారు.
గత పదేళ్లలో మీ బిఆర్‌ఎస్ ఎంపీలు తెలంగాణ ప్రజల కోసం ఏనాడూ పార్లమెంట్‌లో గొంతెత్తలేదని విమర్శించారు. 2024లో లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క లోక్‌సభ స్థానంలోనూ గెలిపించకుండా తెలంగాణ ప్రజలు మీ పార్టీతో ఉన్న బంధాన్ని కూడా తెంచేసుకుంటారని వ్యాఖ్యానించారు. కాగా, అంతకు ముందు.. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కెసిఆర్‌కు తెలంగాణ ప్రజలు ఎందుకు ఓటు వేయాలి? అని వివరిస్తూ ఓ ట్వీట్ చేశారు. దీనికి రఘునందన్‌రావు కౌంటర్ ఇచ్చారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:17/01/24

DAY - SINGAM SERIES Dr No:222
1st Prize Rs.100000/- 517144
2nd Prize Rs.7000/- 45935
3rd Prize Rs.3500/-
16182 17267 29390 56798 63346
69360 69443 75305 87557 94798
4th Prize Rs.200/-
0436 0747 1509 3984 5822 7684 8282
8486 8530 9840
5th Prize Rs.100/-
0249 1160 1846 2755 2936 3523 4943
6285 8000 8124
6th Prize Rs.50/-
0083 1275 3323 5014 6540 7619 9326
0205 1316 3387 5023 6549 7787 9461
0303 1702 3811 5140 6599 8034 9594
0336 1778 3899 5154 6632 8073 9637
0350 1905 3999 5361 6740 8213 9658
0377 1955 4219 5824 6749 8264 9702
0457 1993 4280 5875 6751 8274 9771
0461 2078 4304 5885 6847 8322 9845
0499 2556 4398 5937 6876 8393 9921
0504 2586 4410 5986 7107 8406 9987
0782 2814 4460 6063 7114 8567
0800 2857 4482 6114 7177 8723
0808 3023 4532 6226 7204 8800
1099 3088 4610 6402 7266 9029
1192 3285 4852 6453 7579 9220

DAY - KUIL SERIES Dr No:222
1st Prize Rs.100000/- 955871
2nd Prize Rs.7000/- 69974
3rd Prize Rs.3500/-
18367 32866 33939 35170 42803
55517 62150 63362 70868 85599
4th Prize Rs.200/-
0161 2471 5422 5648 5839 7357 7825
9276 9298 9854
5th Prize Rs.100/-
0412 1211 3643 4791 5762 6163 6193
6955 8187 8485
6th Prize Rs.50/-
0087 1162 2746 4851 6538 7610 9307
0159 1189 2860 5315 6562 7628 9418
0258 1382 3344 5382 6629 7671 9424
0288 1469 3413 5470 6655 7761 9540
0303 1656 3625 5616 6724 7941 9605
0368 1855 3729 5636 6924 7965 9624
0370 1909 3937 5649 7040 7974 9841
0371 1959 4304 5783 7181 8007 9918
0606 2002 4376 5820 7323 8044 9944
0646 2094 4459 5890 7350 8063 9955
0659 2228 4483 5939 7394 8074
0738 2231 4485 6372 7567 8269
0747 2313 4664 6373 7573 8400
0867 2345 4685 6387 7586 8669
0904 2535 4752 6436 7588 9146

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:17/01/24

DAY - ROSA SERIES Dr No:222
1st Prize Rs.100000/- 493783
2nd Prize Rs.7000/- 22914
3rd Prize Rs.3500/-
12028 13552 14541 23596 31668
36856 38184 46687 65144 81951
4th Prize Rs.200/-
2256 5719 6959 7417 7616 7823 8519
8986 9557 9817
5th Prize Rs.100/-
0556 0768 1602 4776 6714 7144 7314
8131 9709 9715
6th Prize Rs.50/-
0046 1471 2819 4748 6231 7226 8774
0101 1493 2825 4813 6251 7322 9333
0259 1592 2868 4886 6339 7515 9392
0485 1655 2923 4905 6344 7518 9511
0498 1797 3239 4950 6389 7926 9580
0508 1825 3259 5108 6495 8022 9640
0653 1904 3609 5142 6515 8082 9673
0688 2025 3681 5271 6529 8127 9790
0723 2026 3770 5362 6534 8235 9955
0728 2130 3812 5418 6611 8304 9989
0741 2207 3847 5459 6705 8418
1083 2242 3934 5562 6737 8621
1271 2410 4146 5770 7039 8678
1310 2542 4213 6066 7177 8688
1372 2751 4592 6125 7190 8690

DAY - DEAR SERIES Dr No:222
1st Prize Rs.100000/- 729908
2nd Prize Rs.7000/- 71937
3rd Prize Rs.3500/-
00192 02474 13335 17546 37676
50966 69644 87149 89668 93253
4th Prize Rs.200/-
0088 1031 1686 2000 4086 4863 6466
7617 8514 9063
5th Prize Rs.100/-
0746 1941 5548 6177 6723 6980 7370
7844 9759 9937
6th Prize Rs.50/-
0023 1350 2789 4437 6010 7189 8758
0063 1460 2792 4465 6011 7199 8922
0241 1477 2796 4702 6036 7322 9007
0342 1587 3011 4790 6133 7359 9175
0363 1651 3115 4846 6183 7612 9238
0371 1704 3381 4854 6261 7656 9285
0453 1779 3407 4925 6285 7713 9290
0608 1892 3535 5135 6288 7897 9414
1100 2066 3574 5256 6374 7980 9894
1105 2129 3798 5351 6468 8059 9901
1170 2248 3933 5479 6484 8110
1183 2384 3991 5757 6659 8192
1194 2446 4093 5903 6713 8423
1303 2633 4193 5950 6806 8728
1334 2747 4348 5966 6884 8738

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:17/01/24

DAY - THANGAM SERIES Dr No:222
1st Prize Rs.100000/- 213587
2nd Prize Rs.7000/- 36257
3rd Prize Rs.3500/-
22935 41482 46903 47991 55424
58058 61187 89167 93252 99388
4th Prize Rs.200/-
0575 1445 1531 2678 3577 4078 4659
7027 7331 7706
5th Prize Rs.100/-
1200 1948 2140 5303 6457 7026 7350
8488 8596 8999
6th Prize Rs.50/-
0010 1410 3249 4740 5996 7582 8812
0018 1428 3251 4749 6249 7869 9286
0116 1536 3481 4978 6551 8116 9392
0481 1545 3560 5096 6818 8131 9419
0505 1866 3692 5150 6821 8211 9511
0690 2380 3890 5170 6859 8231 9592
0692 2398 3975 5259 6994 8325 9638
0724 2457 4057 5281 6996 8356 9689
0728 2520 4100 5351 7061 8536 9696
0820 2620 4121 5356 7361 8639 9883
0861 2701 4133 5383 7405 8647
1164 2836 4299 5388 7450 8662
1195 2929 4429 5696 7543 8663
1212 2973 4688 5777 7558 8747
1292 3208 4727 5908 7576 8800

DAY - VAIRAM SERIES Dr No:81
1st Prize Rs.50000/- 681852
2nd Prize Rs.7000/- 79134
3rd Prize Rs.3500/-
02055 04870 07197 10163 12985
42750 42948 49503 84393 94846
4th Prize Rs.200/-
0020 1843 3187 4423 4671 5705 6215
7699 8492 9010
5th Prize Rs.100/-
0326 3233 5641 6501 6578 6611 7415
7729 8170 8413
6th Prize Rs.50/-
0196 2007 2989 4347 5904 7612 9005
0238 2017 3048 4505 5975 7724 9220
0405 2060 3061 4615 6010 7812 9453
0443 2248 3078 4843 6227 7975 9462
0667 2257 3082 5027 6441 8211 9647
0747 2353 3084 5203 6493 8286 9724
0799 2428 3481 5205 6653 8333 9824
0918 2610 3571 5337 6669 8352 9851
1060 2646 3590 5493 6715 8562 9861
1256 2704 3610 5494 6837 8591 9882
1277 2758 3716 5595 7149 8645
1607 2783 3734 5656 7187 8647
1719 2892 3746 5689 7361 8723
1831 2958 3853 5753 7524 8850
1871 2984 3854 5802 7597 8917

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:17/01/24

DAY - NALLANERAM SERIES Dr No:222
1st Prize Rs.50000/- 875725
2nd Prize Rs.7000/- 29531
3rd Prize Rs.3500/-
02918 32728 35900 41135 48798
64743 78502 87884 99126 99941
4th Prize Rs.200/-
2137 4150 4324 5285 5440 6595 8014
8090 9091 9883
5th Prize Rs.100/-
0936 1895 2287 2681 2831 5633 5876
7158 7575 9301
6th Prize Rs.50/-
0004 0996 2575 4368 5710 7076 8765
0050 1126 2649 4377 5778 7116 8816
0106 1336 2763 4404 5972 7161 8880
0126 1402 3010 4446 5989 7316 9133
0247 1425 3058 4487 6147 7462 9298
0337 1540 3125 4639 6287 7637 9330
0338 1602 3364 4763 6303 7745 9428
0428 1697 3450 4934 6325 7979 9760
0459 1809 3692 4965 6424 8002 9765
0473 1865 3796 5096 6457 8011 9842
0612 2072 3995 5302 6458 8164
0765 2259 4139 5494 6558 8619
0776 2319 4219 5512 6644 8628
0975 2436 4350 5513 6942 8719
0977 2547 4361 5683 6960 8755

DAY - MANI SERIES Dr No:81
1st Prize Rs.50000/- 321439
2nd Prize Rs.7000/- 80053
3rd Prize Rs.3500/-
21351 23583 27001 30961 35125
41062 48179 60043 62924 88885
4th Prize Rs.200/-
1853 2114 2136 4590 5104 5748 8097
8247 9953 9979
5th Prize Rs.100/-
2030 2755 3405 3462 3557 3590 5805
5893 6126 8543
6th Prize Rs.50/-
0233 1818 3057 4705 6364 7909 8913
0380 1955 3074 4747 6453 7918 8937
0460 2004 3090 4770 6460 7964 9006
0490 2154 3149 4815 6477 7977 9057
0620 2175 3413 4973 6914 8040 9089
0693 2269 3576 5076 6925 8093 9327
0703 2356 3708 5239 6976 8338 9338
0834 2379 3917 5295 6998 8372 9466
0963 2489 3994 5297 7272 8375 9856
1009 2559 4028 5387 7364 8415 9937
1069 2595 4194 5415 7432 8441
1174 2638 4234 5683 7442 8492
1310 2957 4428 5725 7518 8550
1482 2968 4485 5798 7651 8588
1780 2970 4540 5898 7803 8800

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:17/01/24

DAY - KUMARAN SERIES Dr No:222
1st Prize Rs.50000/- 125336
2nd Prize Rs.7000/- 64318
3rd Prize Rs.3500/-
00931 01445 09069 15394 34638
35895 37822 44736 54139 88390
4th Prize Rs.200/-
3166 3765 3919 4352 5839 5855 6149
6584 8819 9940
5th Prize Rs.100/-
0315 0973 1384 1415 2669 3471 3524
5681 5764 8363
6th Prize Rs.50/-
0152 1894 3318 4658 6420 7366 9451
0318 1915 3613 4898 6446 7638 9543
0518 1965 3634 4989 6541 7667 9547
0631 1984 3636 5013 6578 7758 9616
0679 2001 3646 5093 6581 7851 9685
0690 2301 3759 5114 6646 8580 9699
0742 2351 4251 5175 6851 8602 9742
0801 2462 4323 5268 6856 8662 9792
1044 2563 4421 5293 6905 8696 9918
1204 2618 4459 5733 6920 8786 9954
1401 2635 4502 5816 6968 8829
1561 2774 4532 5911 7001 8932
1819 2847 4593 6080 7044 9137
1884 2976 4606 6092 7155 9277
1887 3087 4630 6236 7204 9331

DAY - VISHNU SERIES Dr No:222
1st Prize Rs.50000/- 145736
2nd Prize Rs.7000/- 62441
3rd Prize Rs.3500/-
01064 08517 14104 32410 45699
65789 67954 82360 97096 98106
4th Prize Rs.200/-
0787 1315 3585 4428 6524 8072 8188
8405 8751 9172
5th Prize Rs.100/-
0808 3550 3999 5425 5602 5610 5724
6790 8939 9762
6th Prize Rs.50/-
0026 1367 2627 4006 5620 7106 9195
0067 1368 2685 4009 5711 7302 9263
0182 1372 2765 4033 5898 7427 9323
0255 1591 2862 4317 5952 7559 9348
0412 1593 2909 4407 6029 7643 9367
0494 1720 2984 4429 6193 7694 9576
0611 1887 3043 4678 6204 7708 9777
0676 1901 3145 4772 6274 7809 9882
0682 1985 3461 5034 6323 8282 9919
0806 1988 3536 5086 6376 8397 9926
0807 2056 3571 5103 6401 8533
0872 2176 3607 5248 6633 8650
0891 2249 3688 5368 6731 8798
0906 2361 3703 5459 6832 8982
1357 2590 3985 5546 6983 9063

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:17/01/24

SWARNALAXMI SERIES Dr No:222
1st Prize Rs.50000/- 347822
2nd Prize Rs.7000/- 58831
3rd Prize Rs.3500/-
14686 25334 36238 36638 47269
58567 69473 71475 82748 93199
4th Prize Rs.200/-
0045 0309 0603 0856 1118 1446 1733
5175 5950 8667
5th Prize Rs.100/-
0135 0666 1946 2080 6178 6461 6547
9240 9674 9909
6th Prize Rs.50/-
0005 1704 3639 5522 6687 8202 8950
0062 2139 3703 5595 6714 8277 9082
0191 2174 3745 5605 6767 8287 9121
0252 2179 3861 5688 7174 8318 9183
0522 2310 3940 5714 7224 8380 9602
0700 2490 4063 5745 7259 8412 9616
0865 2678 4069 5801 7382 8485 9690
0976 2874 4291 5825 7398 8606 9814
0993 2876 4336 5868 7759 8638 9936
1336 2967 4484 5970 7848 8689 9979
1353 3149 4557 5975 7942 8830
1365 3163 4986 6250 8069 8837
1426 3481 5124 6482 8130 8848
1496 3495 5256 6656 8193 8925
1615 3620 5267 6676 8195 8947

DAY - LION SERIES Dr No:81
1st Prize Rs.50000/- 946953
2nd Prize Rs.7000/- 81185
3rd Prize Rs.3500/-
13752 24726 35320 46680 57359
68367 79543 81462 92110 92385
4th Prize Rs.200/-
0688 3344 4727 5177 6541 6717 7146
7775 8151 9308
5th Prize Rs.100/-
0886 1463 3232 4170 5057 6714 6978
9184 9515 9722
6th Prize Rs.50/-
0117 2595 4121 5361 6167 7571 9186
0314 2663 4186 5372 6240 7651 9189
0637 2967 4223 5459 6243 7732 9262
0668 2983 4245 5473 6382 7821 9357
0854 3026 4288 5501 6452 7829 9399
0903 3035 4500 5505 6570 8138 9455
0936 3158 4509 5525 6713 8142 9496
0962 3187 4510 5669 6844 8159 9684
1028 3242 4992 5703 6874 8269 9699
1142 3601 5010 5908 6936 8373 9789
1451 3745 5025 5948 7054 8523
1470 3803 5093 6023 7369 8595
1581 3874 5173 6083 7474 8733
2408 3990 5196 6099 7477 8796
2427 4052 5199 6141 7541 8846

# తెలంగాణకు మరో ఆరుగురు ఐపిఎస్‌లు

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** కేంద్ర హోంశాఖ తెలంగాణకు ఆరుగురు ఐపిఎస్ అధికారులను కేటాయిస్తూ ఆదేశాలు జారీ చేసింది. ఇదే సమయంలో ఏపికి ముగ్గురు ఐపిఎస్‌లను కేటాయించింది. తెలంగాణకు పదిమంది ఐపిఎస్‌లను కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల ఢిల్లీ పర్యటనలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాను కోరడం తెలిసిందే. జాతీయ పోలీసు అకాడమిలో శిక్షణలో వున్న వారిలో పదిమంది ఐపిఎస్ అధికారులను ఈ ఏడాది తెలంగాణకు కేటాయిస్తామని ఈ సందర్భంగా అమిత్ షా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హామీ ఇచ్చారు. ఈ హామీ మేరకు ప్రస్తుతం కేంద్రం ఆరుగురు యువ ఐపిఎస్‌లను రాష్ట్రానికి కేటాయించింది. తెలంగాణకు కేటాయించబడిన వారిలో ఐపిఎస్ ఫాతిమా, మంధారే సోహం సునీల్, సాయి కిరణ్, మనన్ భట్, రాహు ల్ కాంత్, రుత్విక్ సాయిని వున్నారు. ఏపికి కేటాయించిన వారి పేర్లు వెల్లడి కాలేదు. వీరంతా ప్రస్తుతం పోలీసు అకాడమిలో శిక్షణలో ఉన్నారు. ఈ ఏడాది అక్టోబర్ చివరన అకాడమీలో దీక్షాంత్ పరేడ్ తరువాత విధుల్లో చేరనున్నారు.

# పులుల మృతి కేసులో నలుగురు అధికారుల సస్పెన్షన్

## మరికొందరిపైనా వేటు పడే అవకాశం

## నిందితులను కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్న అధికారులు



**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త నెట్‌వర్క్ :** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన రెండు పెద్ద పులుల మృతి ఘటనలో నలుగురు అటవీ శాఖ సిబ్బందిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. పులులు మృతి చెందిన సమాచారాన్ని సకాలంలో ఉన్నతాధికారులకు చేర్చడంలో నిర్లక్ష్యంతో పాటు ఘటనను తప్పుదారి పట్టించే విధంగా వ్యవహరించారన్న ఆరోపణలతో వీరిపై సస్పెన్షన్ వేటు పడింది. ఈనెల 6, 8వ తేదీల్లో రెండు పులులు కొమరంభీం జిల్లాలోని దరిగాం అటవీ ప్రాంతంలో మృతిచెందిన తరువాత అటవీ శాఖ చీఫ్ డోబ్రియాల్ రంగంలో దిగి పరిస్థితిని సమీక్షించారు. పులుల మృతికి ప్రధానంగా సిబ్బంది నిర్లక్ష్యం ఉందని గమనించారు. ఈ ఘటనలో బాధ్యులుగా గుర్తించిన అటవీ శాఖ డివిజనల్ అధికారి వేణుబాబు, ఎఫ్ఆర్‌వో వేణుగోపాల్, కాగజ్ నగర్ సెక్షన్ ఆఫీసర్ పోశెట్టి, బీట్ ఆఫీసర్ శ్రీకాంత్‌లను సస్పెండ్ చేశారు. మరికొందరి నిర్లక్ష్యం కూడా ఉందని గుర్తించిన అధికారులు మరిన్ని వివరాలు సేకరించే యత్నంలో ఉన్నారు. పులులు మృతి చెందిన వెంటనే వీరిని సస్పెండ్ చేయడానికి నిర్ణయించినప్పటికీ పులుల గాలింపు, కేసు దర్యాప్తులో సమస్యలు తలెత్తకుండా ఆగినట్లు సమాచారం. ఉన్నతాధికారులు సంఘటనా స్థలికి వెళ్లే వరకు కూడా పులులు స్థానికత కోసం జరిగిన పోరాటంలో మృతి చెందినట్లు ప్రచారం జరిగింది. అయితే అధికారులు స్వయంగా జరిపిన దర్యాప్తులో 8వ తేదీన మృతి చెందిన పులి మెడకు ఇనుప ఉచ్చును గుర్తించడమే కాకుండా సమీపంలో పడి ఉన్నపశువు కళేబరం వద్ద కొన్ని ఈగలు మృతి చెంది ఉండటాన్ని గమనించారు. దీనితో పులులకు విషప్రయోగం జరిగిందని నిర్ధారించారు. మృతి చెందిన పశువు యజమాని కోవ గంగుతో పాటు, ఆత్రం జలపతిలను అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టారు. అనంతరం కోర్టు అనుమతితో తమ కస్టడీలో తీసుకుని విచారణ కొనసాగించారు. 11యేళ్ల బాలుడి ప్రమేయం కూడా ఉందని గుర్తించినప్పటికీ మైనర్ కావడంతో తల్లిదండ్రుల బైండోవర్‌తో వదిలిపెట్టారు. నిందితులు వాంకిడి మండలం వెళ్లి గ్రామ పంచాయితీ పరిధిలోని రెంరేట్ గ్రామానికి చెందిన వారు. అనంతరం జరిపిన దర్యాప్తులో ఆరుగురు వ్యక్తులకు ఈ ఘటనతో ప్రమేయం ఉందని గుర్తించారు. అనుమానితులను అదుపులో తీసుకుని విచారించగా వాస్తవాలు వెలుగుచూశాయి. విషం పూసిన పశుమాంసాన్ని మూడు పులులు తిన్నట్లు వీడియోలు లభించాయి. అప్పటి నుంచి గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. చివరకు శనివారం 73వ క్యాంపు సిబ్బందికి కే14 పులి పాదముద్రలు, 51 క్యాంపు సిబ్బందికి కే16, 17పులులు ట్రాప్ కెమెరాలో తారసపడ్డాయి. ఆసీఫాబాద్ జిల్లా చింతలమానేపల్లి మండలం దిందా గ్రామంలోని ఒక రైతుకు పత్తి చేనులో పులి కనిపించింది. అయితే పులుల వ్యవహారం అటు అటవీ శాఖలోను ఇటు గిరిజనల్లోను చిచ్చు రేపింది. ఇద్దరు గిరిజనులను అరెస్ట్ చేయడంపై మానవహక్కుల వేదిక నిరసన వ్యక్తం చేసింది. గంగుకు చెందిన ఆవు నెల రోజుల క్రితమే ఆటవీ ప్రాంతంలో తప్పిపోయిందని, అప్పటి నుంచి దాని కోసం గాలిస్తూనే ఉన్నారని వేదిక ప్రతినిధులు చెప్పారు. అయితే అనూహ్యంగా పశువు చనిపోవడం, దాని మాంసం తిన్న పులులు కూడా మృత్యువాత పడటం జరిగిందని, ఈ ఘటనలో అమాయకులైన గిరిజనులను బాధ్యులు చేసి జైలుకు పంపడం సరికాదని వారు ఆరోపిస్తున్నారు. కాగా పెద్దపులుల మృతిపై అటవీ శాఖ, వైల్డ్‌లైఫ్ సంస్థలు సీరియస్‌గా తీసుకున్నాయి. గత పదేళ్లుగా ఈ ప్రాంతంలో పెద్దపులుల సంచారం కనిపిస్తోంది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గడ్ రాష్ట్రాల నుంచి పులులు 12 మార్గాల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోకి ప్రవేశిస్తున్నాయి. కొన్ని ప్రాణహిత నదిని దాటి ఇంద్రావతి, తడోబా అభయారణ్యాలలోకి వెళుతున్నాయి. కాగజ్‌నగర్ కారిడార్‌లో 400 వరకు గ్రామాలు ఉన్నాయి. ప్రస్తుతం పులుల సంచారం పెరగడంతో ఈ గ్రామాల్లో నివసిస్తున్న గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. అటవీ ప్రాంతాన్ని నమ్ముకుని జీవనం సాగిస్తున్న గిరిజనులకు పెద్దపులుల వల్ల సమస్యలు పెరిగాయి. ఒకపక్క పులులు గిరిజనులపైనా, పశువులపైనా దాడులు చేస్తున్నాయి. అటవీ శాఖ అధికారులు తమ సమస్యలను పట్టించుకోకుండా పులుల పరిరక్షణ మాత్రమే తమ బాధ్యత అన్నట్లు వ్యవహరించి గిరిజనులపై కేసులు పెట్టడం సరికాదని మానవ హక్కుల వేదిక విచారం వ్యక్తం చేస్తోంది. పులులను రక్షించడంతో పాటు గిరిజనుల సమస్యను కూడా పరిష్కరించాలని వారు కోరుతున్నారు.

# ప్రజాభవన్ వద్ద కారు ప్రమాదం

## మాజీ ఎమ్మెల్యే షకీల్‌పై కేసు, లుకవుట్ నోటీసులు జారీ

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ప్రజా భవన్ వద్ద జరిగిన కారు ప్రమాదం కేసులో బోధన్ మాజీ ఎంఎల్ఏ షకీల్ పై పంజాగుట్ట పోలీసులు తాజాగా కేసు నమోదు చేశారు. గత నెల 23వ తేదీన ప్రజా భవన్ వద్ద అర్ధరాత్రి సమయంలో సాహిల్ కారులో వేగంగా వస్తూ అక్కడి బారికేడ్లను ఢీకొట్టి వాటిని ధ్వంసం చేయడం సంచలనం రేపడం తెలిసిందే. ప్రమాదం జరిగిన వెంటనే పంజాగుట్ట పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని సాహిల్‌తో పాటు కారులో వున్న వారిని స్టేషన్‌కు తరలించిన తరువాత కారును నడిపిన సాహిల్‌కు బ్రీత్ ఎనలైజర్ పరీక్షలు నిర్వహించేందుకు ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌కు పంపగా అక్కడి నుంచి సాహిల్ పారిపోయి తనకు బదులు తన డ్రైవర్‌ను పంపి తానే కారును నడిపినట్లు అబద్ధం ఆడించడం విదితమే. ఈ కేసులో సాహిల్‌కు బదులు అతని డ్రైవర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. అయితే ఈ వ్యవహారం అంతా అక్కడి సిసి టివిల్లో నమోదవడంతో ఇదికాస్త సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో ఈ ఘటనను కొత్వాల్ శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా పరిగణించి పంజాగుట్ట ఇన్స్‌పెక్టర్ దుర్గా రావును సస్పెండ్ చేసి ఏసిపి, హెడ్ కానిస్టేబుల్‌కు తాఖీదులు జారీ చేశారు. దీని తరువాత ఈ కేసులో సాహిల్‌ను ఎ1గా ఈలోపే సాహిల్ దుబాయ్‌కు పారిపోయాడు. అయితే గత నెల 24వ తేదీన దుబాయ్ పారిపోయిన సాహిల్ తిరిగి రాకపోవడంతో అతనిపై లుకవుట్ నోటీసులు జారీ చేశారు. దీని తరువాత సాహిల్ పై నమోదైన కేసులో పోలీసులు అరెస్టు చేయకుండా చూడాలని షకీల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసి, తన కుమారుడికి ముందస్తు బెయిల్ పొందారు. దీనిపై కోర్టు లో ఓవైపు విచారణ సాగుతుండగానే షకీల్‌పై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో పోలీసులను మభ్య పెట్టినందుకు షకీల్‌పై కేసు నమోదయ్యింది.

అయితే షకీల్ ఆచూకీ తెలియక పోవడంతో ఆయనపైనా లుకవుట్ నోటీసులు జారీ చేశారు. కాగా ఇదేకేసులో 10 మంది నిందితులు వుండగా ఇద్దరి ఆచూకీ లేకపోవడంతో వారిపైనా లుకవుట్ నోటీసులు జారీ చేశారు.

# రామచంద్ర పిళ్లై మధ్యంతర బెయిల్ పొడిగింపునకు ఢిల్లీ హైకోర్టు నో

## లిక్కర్ స్కాంలో కీలక పరిణామం

## నేటి విచారణకు కేజ్రీవాల్ హాజరు కాకుంటే తీవ్రమైన చర్యలుంటాయని ఇడి హెచ్చరిక

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో బుధవారం నాడు కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో తన భార్య అనారోగ్య కారణాలతో మధ్యంతర బెయిల్ పొందిన హైదరాబాద్‌కు చెందిన చార్టెడ్ అకౌంటంట్ రామచంద్ర పిళ్లై దానిని మరికొన్ని రోజులు పొడిగించాలని ఢిల్లీ హైకోర్టును కోరగా ఈ పిటిషన్‌ను న్యాయమూర్తి బుధవారం నాడు తిరస్కరించారు. ఈ కేసులో ఈ నెల 20వ తేదీలోపు పిళ్లై కోర్టులో లేదా ఈడీ ఎదుట లొంగిపోవాలని ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. రామచంద్ర పిళ్లై బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవితకు బినామిగా వ్యవహరించారని ఈడీ అభి యోగాలు మోపడం తెలిసిందే. లిక్కర్ స్కా ంలో సౌత్ గ్రూప్‌కు సంబంధించి సేకరించిన వంద కోట్ల రూపాయలను కవిత ద్వారా రామచంద్ర పిళ్లై ఆప్ నేతలకు అందించారని ఈడీ తన అభియోగంలో పేర్కొనడ ం విదితమే. ఇదే కేసులో కవితను ఈడీ అధికారులు ఇంతకు ముందు పలుమార్లు విచారించగా తాజాగా మంగళవారం నాడు మరోదఫా విచారణకు రావాలని కోరగా అందుకు కవిత తిరస్కరించారు. ఈడీ విచారణపై తాను సుప్రీం కోర్టులో వేసిన కేసు ఇంకా పెడింగ్‌లో వుందని, దీనిపై ఏ విషయం తేలేవరకు తాను విచారణకు రాలే నని ఆమె ఈడీ అధికారులకు తెలిపారు. కవిత గైర్హాజర్‌పై ఈడీ అధికారులు ఇప్పటి వరకు స్పందించలేదు.

**నేటి విచారణకు కేజ్రీవాల్ హాజరయ్యేనా?:** ఇది లావుండగా లిక్కర్ స్కాంలో ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌కు ఈడీ అధికారులు సమన్లు జారీ చేసి గురువారం విచారణకు హాజరు కావాలని కోరడం ఇప్పుడు హాట్ టాఫిక్‌గా నిలిచింది. ఇంతకు ముందు మూడుసార్లు కేజ్రీవాల్‌కు ఈడీ అధికారులు తాఖీదులు జారీ చేయగా ఒక్కసారి కూడా ఆయన విచారణకు రాలేదు. దీనిపై ఆప్ నేతలు ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ కూడా దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరుగుతుండగానే ఈడీ అధికారులు మూడు రోజుల క్రితం మరోసారి కేజ్రీవాల్‌కు నోటీసులు జారీచేసి ఈ నెల 18వ తేదీన విచారణకు హాజరు కావాలని కోరారు. కాగా ఈడీ విచారణకు కేజ్రీవాల్ హాజరు కావడంపై సస్పెన్స్ కొనసాగుతోంది. గురువారంవిచారణకు కేజ్రీవాల్ రాకుంటే తీవ్రంగా పరిగణిస్తామని ఈడీ అధికారులు బుధవారం ఢిల్లీలో మీడియాతో చెప్పడం గమనార్హం.

# సొంతూళ్ల నుంచి తిరిగి నగరానికి చేరుకుంటున్న ప్రజలు

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగ నేపథ్యంలో పల్లెలకు వెళ్లిన ప్రజలు తిరిగి పట్నం బాట పట్టారు. మూడు రోజుల పండుగ సెలవులు ముగియడంతో రాజధాని హైదరాబాద్‌కు చేరుకుంటున్నారు. దీంతో హైదరాబాద్‌కు వచ్చే జాతీయ రహదారులు, టోల్‌ప్లాజాలపై విపరీతమైన రద్దీ ఏర్పడింది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ నుంచి తిరిగి హైదరాబాద్ చేరుకుంటున్న వేలాది మందితో రహదారులు కిటకిటలాడుతున్నాయి. విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారిపై ఉన్న టోల్ ప్లాజా వద్ద వాహనాల రద్దీ భారీగా పెరిగింది. దీంతో చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ ప్లాజా వద్ద 10 టోల్ బూత్‌లను అధికారులు ఏర్పాటు చేశారు. అదే విధంగా కేతేపల్లి మండలం కొర్లపాడ్ టోల్‌ప్లాజా వద్ద 8 బూత్‌లు ఓపెన్ చేశారు. ఫాస్టాగ్ సిస్టం ద్వారా సెకన్ల వ్యవధిలోనే వాహనాలు టోల్గేట్ దాటుతున్నాయి. జనగామ, వరంగల్, నిజామాబాద్, సిద్దిపేట, విజయవాడ, కర్నూలు, ఘట్‌కేసర్ టోల్ ప్లాజాల మీదుగా వాహనాలు హైదరాబాద్ చేరుకుంటున్నాయి. ట్రాఫిక్ నియంత్రణకు రాచకొండ పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అండర్‌పాస్‌లు లేని చోట క్రాసింగ్‌ల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశారు.

# లక్షల మంది రైతుల భూ హక్కుల సమస్య

## అన్ని సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరిస్తాం

## సిసిఎల్ఏలో మరో సమావేశం నిర్వహిస్తాం

## గత యుపిఎ ప్రభుత్వ ప్రతిపాదనలపై పరిశీలిస్తాం

## ధరణి సమస్యలపై సచివాలయంలో కమిటీ రెండో సమావేశం: కోదండరెడ్డి

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త :** ధరణి కీలక అంశమనీ, ఇది లక్షల మంది రైతుల భూమి హక్కుల సమస్య అని ధరణి పోర్టల్‌పై ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీ సమావేశం అభిప్రాయపడింది. ఈ పోర్టల్ అనేక సమస్యలను తెచ్చి పెట్టిందనీ, వీటిన్నంటిని పరిష్కరించాల్సిన పెద్ద బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు. ధరణి పోర్టల్‌తో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు... పరిష్కారంపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటి రెండో సమావేశం బుధవారం తెలంగాణ సచివాలయంలో జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా ప్రతినిధుల సమావేశంలో కమిటీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కోదండరెడ్డి మాట్లాడుతూ 2023 డిసెంబర్ నాటికి ధరణి తీసుకువచ్చి ఆరు సంవత్సరాలు పూర్తి అయ్యిందనీ, ఈ పోర్టల్‌లో లోపాలపై ప్రధానంగా చర్చించామన్నారు. ఒక్కొక్క సమస్యపై చర్చించుకుంటూ వస్తా మన్నారు. వచ్చే సోమవారం సిసిఎల్ఏ భేటీ తరువాత పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు. ఈ లోపాల కారణంగా రైతులకు అనేక సమస్యలను తెచ్చిపెట్టిందని స్పష్టం చేశారు. సిసిఎల్ఏ కమి షనర్ కమిటీకి పూర్తిసమాచారం అందజేశారనీ, ఈరోజు కీలక అంశాలపైచర్చించామన్నారు. ధరణ కమిటి రెండో సమావేశంలో కీలక అంశాలపై చర్చలు జరిపిందన్నారు. అసలైన పని ఇప్పటి నుంచే ప్రారంభం కాబోతున్నదనీ, తొందరపాటు వల్ల ఏదైనా తప్పు జరిగితే ఇబ్బందేనని వ్యాఖ్యానించారు. అందుకే అన్ని సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరిస్తామని వెల్లడించారు. భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు రాకుండా తమ కమిటీ పని చేస్తుందనీ, ఆనాటి యూపీఏ ప్రభుత్వం పెట్టిన ప్రపోజల్స్‌ను అమలు చేసే అంశంపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. ధరణి కమిటీ సభ్యుడు సునీల్ మాట్లాడుతూ సోమవారం పూర్తి స్థాయి సమావేశం సిసిఎల్ఏలో జరుగుతుందనీ, ఆ సమావేశంలో చాలా వరకు సమస్యలను పరిష్కారం కనుక్కుంటామని చెప్పారు. కాగా, సచివాలయంలో ధరణి సమస్యలపై కమిటీ సభ్యులు అధికారులను సమాచారం కోరగా పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ధరణిపై తీవ్ర ఆరోపణలు చేసిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ధరణి స్థానంలో భూమాత పోర్టల్‌ను తీసుకువస్తామని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగానే ధరణితో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారంపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కమిటీని వేసింది.

# తెలంగాణలో గ్రీన్ ఫీల్డ్ డేటా సెంటర్

## వెబ్‌వెర్క్స్ రూ.5200 కోట్ల పెట్టుబడులు

**హైదరాబాద్, జనవరి 17 ప్రభాతవార్త:** తెలంగాణలో డేటా సెంటర్‌ను నెలకొల్పేందుకు వెబ్‌వెర్క్స్ రూ.5200 కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టనుంది. డేటా సెంటర్ల నిర్వహణలో అగ్రగామి సంస్థల్లో ఒకటైన ఐరన్ మౌంటెన్ అనుబంధ సంస్థ వెబ్‌వెర్క్స్. దావోస్‌లో జరుగుతున్న వరల్ ఎకనామిక్ ఫోరమ్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో ఐరన్ మౌంటేన్ సిఈఓ విలియం మీనీ, వెబ్ వెర్క్స్ సిఈఓ నిఖిల్ రాఠీతో సమావేశం అయ్యారు. తెలంగాణలో డేటా సెంటర్ల ఏర్పాటు, నిర్వహణపై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా రూ.5200కోట్ల పెట్టుబ డులకు వెబ్‌వెర్క్స్ కంపెనీ తెలంగాణ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చు కుంది. హైదరాబాద్‌లో 10 మెగావాట్ల నెట్ వర్కింగ్, హెవీ డేటా సెంటర్‌లో ఇప్పటికే ఈ కంపెనీ రూ.1200 కోట్లు పెట్టుబడి పెడుతోంది. దీనికి అదనంగా రూ.4000కోట్లకు పైగా పెట్టుబడులతో రాబోయే కొన్ని సంవత్సరాలలో గ్రీన్ ఫీల్డ్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ విస్తరించేందుకు ఈ ఒప్పందం చేసుకుంది. తెలంగాణలో డేటా సెంటర్ల ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వాగతించారు. డేటా సెంటర్ల ద్వారా ఐటి రంగం అత్యున్నతంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. దేశంలోనే డేటా సెంటర్ల ఏర్పాటుకు తెలంగాణ అసలైన గమ్యస్థానంగా నిలుస్తుందని అన్నారు. పెట్టుబడదారులు అందుకు అవసరమైన విద్యుత్‌ను కూడా పునరుత్పాదక వనరుల ద్వారా సమకూర్చుకుంటున్నారని అన్నారు. ఇదంతా తమ కొత్త ప్రభుత్వం అనుసరించే వ్యాపార అనుకూల విధానాలు తాము ఎంచుకున్న ఫ్రెండ్లీ పాలసిపై వాళ్లకున్న నమ్మకాన్ని చాటిచెబుతుం దన్నారు. తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేయటం, దేశంలో తమ డేటా సెంటర్ కార్యకలా పాలను విస్తరించడంపై ఐరన్ మౌంటైన్ ఆనందం వ్యక్తం చేసింది. తెలంగాణ రాష్ట్రానికి స్పష్టమైన ప్రాధాన్య తలున్నాయి. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా మా డేటా సెంటర్‌లలో 100 శాతం పునరుత్పాదక శక్తిని ఉపయోగిస్తున్నామని, దీనిని భారతదేశంలో విస్తరిం చాలని చూస్తున్నామన్నారు. కొత్త కాంగ్రెస్ ప్రభుత్వం డేటా సెంటర్లు, పునరుత్పాదక ఇంధనం రెండింటికి మద్దతు అందించడం ద్వారా పెట్టుబడులను ఆకర్షణీయంగా మార్చిందని, విలియం మినీ అన్నారు.

# పదవీ విరమణపొందినా పాతుకుపోయిన అధికారులు

## ఎనిమిది కీలక స్థానాల్లో రిటైర్డు అధికారులు, జిల్లాల్లో కూడా రిటైర్డు సిబ్బందిదే హవా

**హైదరాబాద్,జనవరి 17,ప్రభాతవార్త:** మేడిపండు లాంటి మేడగడ్డ ప్రాజెక్టు నిర్మించి తెలంగాణకు గుదిబండగా మార్చిన గత పాలకులు తమ అక్రమాలగుట్టు దాచుకోవడానికి పదవి విరమణ పొందిన అధికారులను కీలక స్థానాల్లో నియమించుకొన్నదని అధికార కాంగ్రెస్ పార్టీ నాయకుల నుంచి విమర్శలు వెల్లువెత్తున్నాయి. తెలంగాణ ఇరిగేషన్ కార్యాలయాల్లో అత్యున్నత స్థానంలో రిటైర్డు అధికారులు ఎనిమిది మందిని గత ప్రభుత్వం కొనసాగించింది. 2013 జులై 30న రిటైర్డు అయిన సి.మురళీధర్‌రావును ఐఅండ్‌సిఎడి ఇఎన్‌సిగా కొనసాగిస్తున్నారు. 2019 మార్చి 31న రిటైర్డ్ అయిన వెంకటేశ్వర్లను కాళేశ్వరం లిఫ్ట్‌ఇరిగేషన్ ఎస్‌ఇగా రామగుండంలో నియమించారు. 2020 మార్చి 31లో రిటైర్డుఅయిన హమీద్‌ఖాన్‌ను నాగర్‌కర్నూల్ పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్‌ఇరిగేషన్ సిఇగా, 2021జనవరి31 లో రిటైర్డు అయిన సుధాకర్‌రెడ్డిని దేవాదుల ప్రాజెక్టు కోసం వరంగల్‌లోని సూపరింటెండెంట్ ఇరిగేషన్ సర్కిల్ ఆఫీసులో ఎస్‌ఇగా నియ మించారు. 2020లో జనవరి31లో రిటైర్డు అయిన టి.వేణును గజ్వేల్ సూపరింటెండెంట్ ఇంజనీర్‌గా నియించారు. 2020జూలై 31న రిటైర్డు అయిన రామ్‌శ్రీనివాస్ రావ్‌ను హైదరాబాద్‌లో క్యూసిఇ సర్కిల్‌లో పోస్టింగ్ ఇచ్చారు. 2020 ఆగస్టు 31లో ఆర్ కోటేశ్వరావు రిటైర్డు కాగా ఆయకు ఐఅండ్‌సిఎడి ఎస్‌ఇగా ఇచ్చారు. 31జూలై 2020లో రిటైర్డు అయిన గోపాల్‌రెడ్డిని ఇఇ క్యూసి డివిజన్ జివి గూడెం నల్లగొండలో కొనసాగించారు. క్యాడెర్ పోస్టుల్లోనే కాదు అనేక నాన్ క్యాడెర్‌పోస్టుల్లో అక్రమార్కులను యథేచ్ఛగా కొనసాగించారని కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ పాలకులు అభిప్రాయ పడుతున్నారు. ఏదిఏమైనా తెలంగాణలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో కన్సెల్టెన్సీ పేరుతో కొనసాగుతున్న వారిని తొలగిస్తే నిరుద్యోగ యుతవతకు ఉపాధి మార్గాలు దొరుకుతాయని అంటున్నారు.

# హైదరాబాద్‌లో ఆరాజెన్ విస్తరణ

## రూ.2000కోట్ల పెట్టుబడులు...కొత్తగా 1500 ఉద్యోగాలు

## దావోస్‌లో సిఎం రేవంత్‌రెడ్డితో కంపెనీ సిఇఒ మణి కంటిపూడి భేటి

**హైదరాబాద్, జనవరి 17 ప్రభాతవార్త:** తెలంగాణలో ఔషదాల ఆవిష్కరణ, అభివృద్ధి సేవలను విస్తరించేందుకు ఆరాజెన్ లైఫ్ సైన్సెస్ మరిన్ని పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధపడింది. రూ.2000కోట్ల కొత్త పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. 1500 కొత్త ఉద్యోగాలను అందించేలా తమ ప్రాజెక్టులను విస్తరించనుంది. తెలంగాణలోని మల్లాపూర్‌లో ప్రస్తుతం ఉన్న ప్లాంట్‌ను మరింత విస్తరించేందుకు కొత్త పెట్టుబడులు పెడుతోంది. ఈ పెట్టుబడితో ఆసియాలోనే ఔషద పరిశ్రమకు హబ్‌గా పేరొందిన హైదరాబాద్ స్థానం మరింత సుస్థిరమవనుంది. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో భాగంగా ఆరాజెన్ లైఫ్ సైన్సెస్ సిఈఓ మణి కంటిపూడి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో భేటి అయ్యారు. ఫార్మారంగంలో గ్లోబల్ లీడర్‌గా ఉన్న ఆరాజెన్ లైఫ్ సైన్సెస్ హైదరాబాద్‌లో భారీ పెట్టుబడి ప్రణాళికలను ఎంచుకోవడంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ కొత్త ప్రభుత్వ సంకల్పాన్ని నెరవేర్చేందుకు ఈ పెట్టుబడులు దోహదపడతాయని అన్నారు. అద్భుతమైన మౌలిక సదుపాయాలు సిద్ధించటంతో పాటు భవిష్యత్తుకు అవసరమైన శక్తివంతమైన పర్యావరణ వ్యవస్థ ఏర్పడుతుందని అన్నారు. కొత్త ఆవిష్కరణలతో ఇక్కడున్న ప్రతిభానైపుణ్యాలకు మరింత గుర్తింపు వస్తుందని సిఎం అన్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో తమ సేవలను విస్తరించే ప్రణాళికను ప్రకటించడం సంతోషంగా ఉందని కంపెనీ సిఈఓ మణి కంటిపూడి అన్నారు. హైదరాబాద్ రూ.2000కోట్ల పెట్టుబడులకు నిర్ణయం తీసుకున్నామన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కొత్త ఔషద ఆవిష్కరణలు, పరిశోదన సంస్థల కేంద్రంగా హైదరాబాద్ జాతీయ స్థాయిలో తనకున్న హోదాను నిలబెట్టుకుం టుందనే విశ్వాసం కలుగుతోందని అన్నారు. తమ కంపెనీ విస్తరణకు తగినంత మద్దతు ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆరాజెన్ లైఫ్ సైన్సెస్ విస్తరణతో హైదరాబాద్ దేశంలోనే కాంట్రాక్టు రీసెర్చ్ ఆర్గనైజేషన్ హబ్‌గా మారనుంది. కొత్త డ్రగ్స్, డివైజ్‌ల ను కనుగొనేందుకు, అభివృద్ధి చేసేందుకు ప్రపంచ వ్యాప్తంగా 1000 మందికి పైగా ఆవిష్కర్తలకు హైదరాబాద్ సేవలందిస్తోంది. కొత్త ఔష దాల సృష్టి, అభివృద్ధి,తయారీ సేవల విభాగంలో ఆరాజెన్ కంపెనీకి 20 సంవత్సరాల అనుభవంఉంది. ఫార్మాస్యుటికల్, బయోటెక్నాలజీ రంగాలకు కాంట్రాక్ట్ రీసెర్చ్అండ్‌డెవలప్‌మెంట్‌సేవలను ఈకంపెనీ అందిస్తోంది.

# తెలంగాణ సాంస్కృతిక శాఖపై సర్కార్ నజర్

## సుదీర్ఘకాలంగా ఒకే పదవిలో కొనసాగుతున్న అధికారి

## తెలంగాణ కళాకారులకు మొండి చేయి, అవినీతి ఆరోపణలతో బదలీకి రంగం సిద్ధం

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త :** సుదీర్ఘ కాలంగా ఒకే పదవిలో కొనసాగుతున్న ఉద్యోగులకు స్థాన చలనం కలిగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం సాంస్కృతిక శాఖపై దృష్టి సారించినట్లు సమాచారం. గత పది సంవత్సరాలుగా ప్రభుత్వ పెద్దల అండదండలతో బదిలీ లేకుండా ఒకే స్థానంలో ఉన్న అధికారుల బదిలీకి రంగం సిద్ధమైనట్లు సమాచారం. ఇందులో భాగంగా సాంస్కృతిక శాఖ డైరెక్టర్‌గా కొనసాగుతున్న అధికారి బదిలీ తప్పదన్న ప్రచారం జరుగుతోంది. సాంస్కృతిక శాఖకు కేంద్రమైన రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమాలను తెలంగాణకు చెందిన కళాకారులకు కాకుండా కేవలం ఆంధ్ర ప్రాంత కళాకారులకే కార్యక్రమాలు చేసుకోవడానికి అనుమతిస్తున్నాడని సదరు అధికారిపై గతంలో పలుమార్లు ఆరోపణలు వచ్చాయి. దీంతో పాటు కళా ప్రదర్శనలకు తనకు తెలిసిన వారికైతే రవీంద్రభారతి వేదికను వెంటనే అనుమతి మంజూరు చేస్తాడనీ, తనకు తెలియని వారైతే నెలలతరబడి కార్యాలయం చుట్టూ తిప్పుకుంటాడనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రవీంద్రభారతితో ఎలాంటి సంబంధం లేనప్పటికీ సినీవారం పేరుతో ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నాడని తోటి ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. భాషా సాంస్కృతిక శాఖ పదవిని అడ్డు పెట్టుకుని అనేక మంది సినీ ప్రముఖులతో పరిచయాలు ఏర్పరచుకుని ప్రభుత్వ సొమ్ముతో ముద్రించిన పుస్తకాలను నచ్చిన వారికి ఉచితంగా పంపిణీ చేసి వారి మన్ననలు పొందుతాడన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదే విషయాన్ని ప్రశ్నించిన తమను ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆరోపిస్తున్నారు. ఈ అధికారి అవినీతి ఆరోపణలపై ఎన్నోమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ గత ప్రభుత్వంలోని పెద్దలతో ఉన్న సాన్నిహిత్యంతో ఎలాంటి చర్యలు లేకుండా బయటపడ్డారని సమాచారం. తాజాగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో కొందరు ఆయన వ్యవహారంపై మరోమారు ఫిర్యాదు చేయగా సదరు అధికారి బదిలీకి రంగం సిద్ధమైనట్లు తెలిసింది.

# సంక్షోభంలో ఉన్న సిరిసిల్ల చేనేత కార్మికులను ఆదుకోవాలి

## సిఎం రేవంత్‌రెడ్డికి బిజెపి ఎంపి బండి సంజయ్ లేఖ

**హైదరాబాద్, జనవరి 17 ప్రభాతవార్త:** సిరిసిల్ల జిల్లాలో వస్త్ర పరిశ్రమ తీవ్రమైన సంక్షోభంలో కొట్టుమిట్టాడుతోందని, ఈ రంగంపై ఆధారపడిన 20వేల మంది కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బిజెపి ఎంపి బండి సంజయ్‌కుమార్ అన్నారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలపై సిఎం రేవంత్‌రెడ్డి లేఖ రాసారు. సిరిసిల్ల ప్రాంతంలో మొత్తం 33వేల మరమగ్గాలుండగా, ఇందులో 28వేల మగ్గాలపై పాలిస్టర్ వస్త్రాలు, ఐదువేల మగ్గాలపై కాటన్ వస్త్రాలు తయారవుతున్నాయని, ఉత్పత్తి వ్యయం పెరగడంతో, పాలిస్టర్‌బట్టలకు గిట్టుబాటు ధర, సరైన మార్కెట్ లేకపోవడంతో సిరిసిల్లాలో సాంచాలను బంద్ పెట్టారు. దీనికి ప్రధాన కారణం గత బిఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ విధానాలే అన్నారు. గత ఏడు సంవత్సరాలుగా ప్రభుత్వ ఆర్డర్లపైనే ఆధారపడి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ మనుగడ సాగిస్తోందని, వస్త్రోత్పత్తి దారులు సొంతంగా వస్త్ర వ్యాపారం చేయడం లేదని లేఖలో పేర్కొన్నారు. ప్రధానంగా బతుకమ్మ చీలకు సంబంధించి గత బిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులకు రూ.220కోట్ల బకాయిలు పెట్టిందన్నారు. ఈ బకాయిలు చెల్లిస్తామని అప్పటి అప్పటి మంత్రి కెటిఆర్ పలుసార్లు హామి ఇచ్చినా, బకాయిలు చెల్లించలేదన్నారు. చివరకు ఎన్నికల కోడ్‌ను సాకుగా చూపి బకాయిలు చెల్లించలేదన్నారు. కార్మికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. ప్రభుత్వ ఆర్డర్లతో సిరిసిల్ల కార్మికులు ఉపాధి పొందుతున్న నేపథ్యంలో మీరు ప్రత్యేక చొరవ తీసుకోవని ప్రభుత్వ ఆర్డర్లు ఇచ్చి ఆదుకోవాలన్నారు. సిరిసిల్లాలో నేత కార్మికులను ఓనర్లుగా మార్చేందుకు 2017 అక్టోబరు 11న అప్పటి సిఎం కెసిఆర్ వర్కర్ టూ ఓనర్ పథకం కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. తొలివిడతలో ఈ కార్యక్రమానికి రూ.220కోట్లను కేటాయిస్తున్నామని, 1104 మంది కార్మికులను మొదటి దశలో ఓనర్లుగా మారుస్తామని ప్రకటించారు. కానీ ఇంత వరకు అమలు కాలేదన్నారు. మీరు కార్మికుల సంక్షేమం కోసం తక్షణమే ఆ నిదులు కేటాయించి నేత వర్కర్లను ఓనర్లుగా చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని లేఖలో పేర్కొన్నారు. సిరిసిల్లాలో మరమగ్గాలను ఆధునీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, మరమ గ్గాల ఆదునీకరణకు అవసరమైన నిధులు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా సిరిసిల్లాలో మెగా పవర్‌లూమ్ క్లస్టర్‌ల ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారని, దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం తగిన ప్రతిపాదనలు పంపితే దీన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరగా మంజూరు చేయించేందుకు తనవంతుకృషి చేస్తానన్నారు.


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

**జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము**

సంగారెడ్డి జిల్లా

**ఫారం-7(ఎ)**

**రెవెన్యూ రికవరీ చట్టం, 1864**

**భూమి అమ్మకానికి సంబంధించిన నోటీసు**

గెజిట్ సంఖ్య: 45 తేది: 02.01.2024

సంఖ్య నెం.బి/1428/2023 తేది: 02.01.2024

డిఫాల్టర్ లేదా అతని తరఫున వ్యవహరించే ఇతర వ్యక్తి లేదా అట్టి భూమిపై ఆసక్తిని క్లయిము చేసే వ్యక్తి 1864 నాటి ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ రికవరీ చట్టం II లోని నిబంధన ప్రకారం కింద పేర్కొన్న భూములు మరియు యంత్రములతో సహా అమ్మకం కోసం నియమించబడిన రోజు కంటే ముందు సూర్యాస్తమయానికి ముందు మొత్తం రెవెన్యూ బకాయిలు, వడ్డీ మరియు ఇతర చార్జీలతో బకాయిలు పూర్తి మొత్తాన్ని చెల్లించని యెడల రెవెన్యూ బకాయిలు కోసం బహిరంగ వేలం ద్వారా విక్రయించబడుతుందని ఇందుమూలముగా తెలియజేయబడింది.

| మండలం | గ్రామము | ఫీల్డ్: సర్వే నెంబర్ | ఫీల్డ్: సబ్-డివిజన్ | [illegible] | అంచనా విస్తీర్ణము, ఎకరములు, గుంటలు | బకాయిలు చెల్లించాల్సిన మొత్తం | డిఫాల్టర్ పేరు | అమ్మకపు తేదీ |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| జహీరాబాద్ | కొత్తూర్-బి | 18 | 18/2 | పాడి బహిరంగ భూమి | Ac.0.07 gts | Rs.9,01,06,341/- | M/S ట్రైడెంట్ షుగర్స్ లిమిటెడ్ | 20.01.2024 |
| | | 19 | 19 | | Ac.18.12. gts | | | |
| | | 20 | 20 | | Ac.15.23 gts | | | |
| | | 261 | 26/1/1 | | Ac.7.00 gts | | | |
| | | 73 | 173/1/2 | | Ac.0.05 gts | | | |
| | | | | మొత్తం | Ac.41.07 Gts | Rs. 9,01,06, 341/- | | |

**ప్లాంట్ మరియు మెషినరీ**

| మండలం | గ్రామము | డిఫాల్టర్ | వివరాలు |
|---|---|---|---|
| జహీరాబాద్ | కొత్తూర్-బి | M/S ట్రైడెంట్ షుగర్స్ లిమిటెడ్ | చెరకు అందజేయడం, తయారీ & రసం తీసే యంత్రం |
| | | | మరిగే ఇల్లు మరియు ప్రాసెస్ హౌస్ |
| | | | బాయిలర్ హౌస్ మరియు ఇంధన హ్యాండింగ్ పరికరాలు |
| | | | పవర్ హౌస్ మరియు దాని ప్యానెల్స్ కేబుల్స్ |
| | | | పంపులు మోటార్లు మరియు దాని ఇతర ఉపకరణాలు |
| | | | ఇన్స్ట్రుమెంటేషన్ మరియు ఇతర PLC ఆధారిత నియంత్రణ వ్యవస్థ |
| | | | దుకాణాలు మరియు వర్క్ షాప్ |
| | | | ఫ్యాక్టరీ షెడ్లు, గోదాన్లు మరియు దాని ఇతర కార్యాలయ ఫర్నీచర్ |
| | | | కొత్త పరికరాల జాబితా |

**గమనిక:**

బహిరంగ వేలం పాట జరుగు స్థలము, తేదీ మరియు సమయం: M/s. ట్రైడెంట్ షుగర్స్ లిమిటెడ్, కొత్తూరు (బి), మండలం జహీరాబాద్, జిల్లా సంగారెడ్డి, ఉ.11.00 గం, తేది: 20.01.2024.

ఆసక్తి కలవారు జిల్లా కలెక్టర్ సంగారెడ్డి వారిచే అధికారికంగా నియమించబడిన అధికారి అయిన తహసీల్దార్ జహీరాబాద్ గారి పేరున E.M.D. రూ.8.628 (అక్షరాల ఎనిమిది కోట్ల అరవై రెండు లక్షల ఎనభై వేల రూపాయలు) నిర్ణయించి రిజర్వ్ ధరలో **(రూపాయలు 86.28 కోట్లు)** 10% డి.డి./RTGS ద్వారా అమ్మకానికి ఒక రోజు ముందు అనగా తేది: 19.01.2024, సా.5.00 గం. లోపు సమర్పించగలరు.

ఈ బహిరంగ వేలం నందు పాల్గొనువారు ట్రైడెంట్ చక్కర కర్మాగారాన్ని మొత్తంగా కొనుగోలు చేస్తూ చక్కెర తయారీ రంగం నందు అనుభవజ్ఞులై ఉండి రాబోవు క్రషింగ్ సీజన్ (కాలము) నుండి చెరుకు రైతుల ఉపయోగార్థమై చక్కెర కర్మాగారమును నడపడానికి హామీ పత్రము సమర్పించగలరు.

జిల్లా కలెక్టర్ గారు లేదా వారి తరపున అధికారం పొందిన ఇతర అధికారి ధృవీకరించే వరకు అమ్మకం అంతిమంగా ఉండదు మరియు అప్పీళ్లను సమర్పించే అటువంటి విక్రయాలకు సంబంధించి ఏదైనా ప్రొసీడింగ్‌ల ద్వారా బాధపడే పార్టీలను అంగీకరించడానికి విక్రయం మరియు నిర్ధారణ మధ్య ముప్పై రోజుల వ్యవధి అనుమతించబడుతుంది. విక్రయం జరిగినట్లు నిర్ధారించిన తర్వాత, ఆ భూములు కొనుగోలుదారు పేరుపై నమోదు చేయబడి, కలెక్టర్ సంతకం చేసి సీల్ చేసిన విక్రయ ధృవీకరణ పత్రాన్ని అతనికి మంజూరు చేస్తారు.

భూముల వివరణలో లేదా వాటి అంచనా విస్తీర్ణంలో తప్పులకు ప్రభుత్వం బాధ్యత వహించదని స్పష్టంగా అర్థం చేసుకోవాలి.

వేలం ద్వారా వచ్చిన మొత్తము చెరకు బకాయిలు, తనఖాదారు (Mortgage) బకాయిలు, మిగతా చట్టరీత్యా బకాయిలు చెల్లించుచూ మిగతా మొత్తమును కర్మాగార యాజమాన్యమునకు చెల్లించబడును.

స్థలము: జహీరాబాద్ సం/- తాహసీల్దార్

తేది: 02.01.2024 జహీరాబాద్ మండలము

DIPR.RO.NO: 820/LA/PP/Advt/Pub/2023-24

వార్త

ఐకమత్యం ద్వారా చిన్న చిన్న రాజ్యాలు అభివృద్ధి చెందుతాయి. కాని విభేదాలు జనిస్తే పెద్దపెద్ద దేశాలే సర్వనాశనమవుతాయి.

-సాలస్ట్

# కాటేస్తున్న కల్తీ మందులు

జనారోగ్యమే జాతి మహాభాగ్యమంటారు. ఆ లక్ష్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని, దేశప్రజలందరికీ వైద్యసేవలు అందుబాటులోకి తెస్తామని పాలకులు ఎంతగా చెబుతున్నా, స్వాతంత్య్రం వచ్చినప్పటి నుండి ఎన్నో లక్షల కోట్ల రూపాయలు వెచ్చించినా, వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. దేశ ప్రగతికి పట్టుకొమ్మలైన గ్రామసీమల్లో ఆరోగ్యపరిస్థితి ఆందోళనకరంగా ఉందనే చెప్పొచ్చు. అందరికి కనీస వైద్యం అనేది ఇన్నిదశాబ్దాలు దాటిపోయినా కనుచూపుమేరలో కన్పించడం లేదు. ఇప్పటికీ భారత్‌లో దాదాపు సగం మందికి అత్యవసర మందులు అందుబాటులో లేవనే చెప్పొచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా దేశంలో నిరుపేదలు, దిగువ మధ్యతరగతి ప్రజలు పెట్టే ఖర్చుల్లో దాదాపు డెబ్బైశాతం పైగా మందుల కొనుగోళ్లకై వెచ్చిస్తున్నారు. ఈ మందుల్లో నాసిరకం, నకిలీవి జనారోగ్యాన్ని పతనాంచుకు తీసుకుపోతున్నాయి. దేశవ్యాప్తంగా దాదాపు ఇరవైఐదువేల రకాలకుపైగా మందులు ఉంటే అదే స్థాయిలోనో,అంతకు రెట్టింపులోనో అనధికారికంగా రకరకాల నాసిరకం,నకిలీ మందులు విచ్చలవిడిగా సరఫరా అవుతున్నాయి.ప్రజారోగ్యాన్ని గుల్ల చేస్తున్న ఈ నకిలీ మందులను ఒక వ్యూహం ప్రకారం పక్కా ప్రణాళికతో మార్కెట్లోకి ప్రవేశపెడుతున్నారు. మందుల్లో ప్రామాణికత దెబ్బతినడంవల్ల చోటుచేసుకుంటున్న అనర్థాలు అన్నీఇన్నీకావు.గతంలో ఇలా నకిలీమందులు వాడడంలో ఎందరో ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. ముంబాయిలో నాసిరకంమందులు వాడడంతో డజన్‌మందికిపైగా మరణించినట్లు ఆనాటి ప్రభుత్వం జస్టిస్ లెంటిన్ కమిషన్‌ను నియమించింది. మంత్రిత్వస్థాయి మొదలు దిగువస్థాయి వరకు ఆరోగ్య ఔషధ విభాగాల్లోని లొసుగులను, వైఫల్యాలను అవకతవకలను, అవినీతిని ఎత్తిచూపుతూ లెంటిన్ తన నివేదికలో ఆనాడే స్పష్టంచేశారు.ఆ నివేదికలో చేసిన ప్రతిపాదనలను ప్రభుత్వం పట్టించుకోలేదనే చెప్పొచ్చు. నకిలీ మందులు రానురాను పెరిగిపోతున్నాయి. జబ్బులు నయం కాకపోగా రకరకాల సమస్యలతో కొత్త రోగాలను తీసుకువస్తున్నారు. నకిలీ, నాసిరకం మందులు భారత్‌లో పదిశాతానికిపైగా ఉండవచ్చునని ఐదారేళ్ల క్రితమే ప్రపంచ ఆరోగ్య సంస్థ తీవ్రఆందోళన వ్యక్తం చేసింది. ప్రాణాలు హరిస్తున్న ఈ నకిలీ నాసిరకం మందుల సరఫరాను ఉక్కుపాదంతో అణచివేయాలని హెచ్చరించింది. అయినా ఇలాంటివి ఏమీ తగ్గడం లేదు. ఆ మధ్య ఉత్తరాఖండ్ నుంచి హైద రాబాద్‌కు వచ్చిన దాదాపు ఇరవై లక్షలకుపైగా నిల్వచేసే ఔషధాలు అధికారులకు పట్టుబడ్డాయి.గత నెలలోఖమ్మం జిల్లాలోదాదాపు ఐదున్నర కోట్ల విలువైన దొంగ మందులు పట్టుకున్నారు. హైదరాబాద్‌లో తరచుగా పట్టుబడుతూనే ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లోని ఏలూరు, గుంటూరు తదితర ప్రాంతాల్లో ఈ నకిలీ మందుల అమ్మకాలుయధేచ్ఛగా జరుగుతున్నట్లు వార్తలు అందుతున్నాయి.కొన్ని సందర్భాల్లో ప్రభుత్వ వైద్యశాలలకు సరఫరా అవుతున్న మందుల్లో కూడా నాసిరకం,నకిలీ జాడలు ఉన్నట్లు బయటపడింది. దేశ రాజధాని ఢిల్లీలోనే ప్రభుత్వ వైద్యశాలలకు సరఫరా అయిన మందులునాసిరకం ఉన్నట్లు ఆరోపణలు రావడంతో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ సిబిఐ దర్యాప్తుకు సిఫారసు చేశారు. ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్న కాటేస్తున్న ఈ నకిలీ మందులను అరికట్టడంలో సంబంధిత అధికారులు విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. సిబ్బంది కొరత, మందుల నాణ్యతను పరిశీలించే కేంద్రాలు తగిన సంఖ్యలో లేకపోవడంలాంటి కారణాలు ఎన్నోఇందుకు ఉదహరించవచ్చు.ఫలితంగా దేశంలో నకిలీ నాసిరకం మందుల సరఫరా అంతకంతకు పెరిగిపోతున్నది.భారత్ నుంచి విదేశాలకు వెళుతున్న మందుల్లో కూడా నకిలీ, నాసిరకం ఉండడంతో దేశప్రతిష్ఠను కూడా ప్రశ్నార్థకంగా మారుస్తున్నది.నకిలీ మందులవల్ల కలిగే దుష్పరిణామాలు అటుంచి జబ్బులు తగ్గకపోతే వైద్యుడి వైఫల్యమా? ఉపయోగించిన మందులు కారణమా? అర్థంకాక వైద్యులు మళ్లీమళ్లీ పరీక్షలు చేయిస్తూ ఇతర మందులతో రోగులపై ప్రయోగాలు చేస్తున్నారు.దానివల్ల రోగి ఆరోగ్యంతోపాటు ఆర్థికంగా కుప్పకూలిపోతున్నాడు.అసలు వైద్యం,ఆరోగ్య విషయంలో నిర్దిష్టమైన ప్రణాళికలు ముందుచూపులేకపోవడం వల్లనే ఈపరిస్థితి దాపురిస్తున్నాయి. ఇటీవల కాలంలో డెంగ్యూ వ్యాధి ప్రబలిపోతున్నది. భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా కూడా ఈవ్యాధి మానవాళిపై పంజా విసురుతున్నది. యేటాదాదాపు ప్రపంచవ్యాప్తంగా నలభై కోట్ల మంది ఈ వ్యాధినబారిన పడుతున్నారని అందులోనలభై వేల మందికిపైగా అసు వులు బాస్తున్నట్లు అంచనా. ఇది ఆసియా ఖండంలోనే అధికంగా విస్తరిస్తున్నది. దేశంలో చూస్తే కేరళలో అత్యధిక కేసులు నమోదుకాగా ఆతర్వాత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు ఉన్నాయి. అయితే గ్రామీణ ప్రాంతాల్లో డెంగ్యూ వ్యాధినిసకాలంలో గుర్తించలేకపోతున్నారు. ఈ నకిలీ,నాసిరకం మందులు వాడడంతో వ్యాధి ముదిరిప్రాణాలకు ముప్పుతెస్తున్నది. పెరుగుతున్న వ్యాధులకు అనుగుణంగా సిబ్బందిలేరు, ఆస్పత్రులు లేవు.దారిద్ర్యరేఖ దిగువనున్న బడుగువర్గాల కుటుంబాలకు ప్రభుత్వవైద్యం అందుబాటులో లేదనే చెప్పొచ్చు. దీంతోగ్రామాల్లో వచ్చీరాని వైద్యంతో డాక్టర్లుగా చెలామణి అవుతూ తోచినమందులు ఇచ్చేవారు ఎక్కువైపోతున్నారు. అర్హతలేనివైద్యులు చేసే చికిత్సల్లో కొన్ని సందర్భాల్లో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి.రాబోయేరోజుల్లో ప్రజారోగ్యం అత్యంత క్లిష్టపరిస్థితులు ఎదుర్కోబోతున్నట్లు వైద్యనిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా గత అనుభవాలతో పాఠాలు నేర్చుకొని ప్రజారోగ్యం ఎదుర్కోబోతున్న సవాళ్లకు అనుగుణంగా సమాయత్తం కావాలి.

కష్టతరమైన పనిని చేసే వ్యక్తి, అప్పగించబడిన పనిని చాలా బాగా చేసే వ్యక్తి ఎన్నటికీ తన ఆత్మగౌరవాన్ని కోల్పోడు.



జార్జ్ బెర్నార్డ్ షా

ఈ ప్రపంచం మార్పును ద్వేషిస్తుంది. కానీ మార్పు మాత్రమే అభివృద్ధిని కనపరచగల ఏకైక సాధనం.



ఛార్లెస్ కాథరింగ్

# ప్రజావాక్కు



## గీతకార్మికుల ఆవేదన ఎవరికీ పట్టదా?

కొన్ని వందల సంవత్సరాల క్రితం ఏర్పడింది కల్లుగీత వృత్తి.దీనినే నమ్ముకుని ఇప్పటికి కొన్ని వేల కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నాయి. పల్లెలలో ఈ వృత్తిని నమ్ముకుని ఎక్కువగా ఉన్నారు. ఈవృత్తిని నమ్ముకూని జీవనం కొనసాగించే గీతకార్మికుల కుటుంబాలు పూర్వం చాలా వైభవంగా ఉన్నతంగా ఉండేవి.నాటి గౌడకులవృత్తి వ్యవస్థలోగీతకార్మికులే మూలస్తంభాలుగాఉండేవారు. పూర్వం ఈ వృత్తికి గౌరవ మర్యాదలు మెండుగా ఉండేవి. నేడు ఆ పరిస్థితులు భిన్నంగా మారి ఆరిపోతున్న ఇంటి దీపాన్ని కాపాడలేకపోవటమేకాక గీతన్నల బతుకులకు భరోసా కరవై వృత్తికి రక్షణలేకపోయింది. పాలకులకు చిత్తశుద్ధి లేకుండాపోయింది. గీత కార్మికులకు టూవీలర్ వెహికల్స్ ఇచ్చి ఆదుకోవాలి. నీరాస్టాల్ ఏర్పాటు చేసి వాటికి గౌడ కులస్తులను భాగస్వాములను చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

## బిజెపి పాలిట రాష్ట్రాల్లో హింస

మేం అధికారంలో ఉండిఉంటే నక్సలిజం అంతమైఉండేదనిహింస అమాయకుల ప్రాణాలు పోవడం వంటి ఘటనలు జరిగి ఉండేవి కావని ఛత్తీస్‌గఢ్ ఎన్నికల సందర్భంగా జరిగిన సభల్లో ప్రసంగిస్తూ చెప్పారు బిజెపి పెద్దలు. అయితే వారు చెప్పినవేమీ జరగలేదు. బిజెపి అధికారంలోకి వచ్చాక కూడా ఛత్తీస్‌గఢ్‌లో హింస ఆగలేదు. పోలీసులు గాయపడడం, మరణించడం జరుగుతోంది.ఇటీవలే నక్సలైట్లకి పోలీసులకి మధ్య జరిగిన కాల్పుల్లో అభంశుభం తెలియని చిన్నారి మరణించడం తల్లి గాయపడడం వంటి హృదయ విదారక ఘటన జరిగింది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## అంత తొందరెందుకు?

తెలంగాణలో ప్రభుత్వం ఏర్పడిన నెలలోపే బిఆర్ఎస్, బిజెపిలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు బురద జల్లే కార్యక్రమాలకు శ్రీకారం చుట్టేశారు. మూడు నెలల తరువాత ఆరునెలల తరువాత చేయవలసిన పనులను ఇప్పుడే చేస్తున్నారు.అయితే జరగవలసినదంతా జరిగిపోయింది. నవంబర్ 30న ప్రజలు ఏం చేయాలో అదే చేశారు. ఇప్పుడు ఆ పార్టీల వారు ఎంత గింజుకున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి జరిగే నష్టమేమి ఉండదు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## రీ కాల్ హక్కు కల్పించాలి

రాజకీయవ్యవస్థలో ధనబలం,కండబలం మాత్రమే ఆధిపత్యం వహిస్తున్న విషయం కఠోరసత్యం.ధనికులు, బడా పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్‌రంగం వారు తాము విరాళాలు ఇచ్చిన రాజకీయపార్టీలకు ప్రచార నిమిత్తంధనం కుమ్మరిస్తున్నారు. 2018లో అధికారంలో బిజెపి ప్రభుత్వం ఎలక్టోరల్ బాండ్ల పథకం ప్రవేశపెట్టడం ద్వారా దేశ రాజకీయ ఎన్నికల నిధులను క్లిన్ అప్‌చేస్తుందని పేర్కొంది. 2019లోక్‌సభ ఎన్నికలలో అభ్యర్థుల ఖర్చుదాదాపు60వేలకోట్ల రూపాయలని'సెంటర్ ఫర్ మీడియా' వారి అంచనా.అంటే దాదాపు ఒక్కొక్క నియోజకవర్గానికి 100 కోట్ల రూపాయలు ఖర్చు చేశారు. కోటీశ్వర్లు ఉన్న పార్టీలు ప్రతి నియోజకవర్గానికి కనీసం 10 కోట్లు ఖర్చు చేసినను పేదలు లబ్ధిపొందుతారు. ఎలక్టోరల్ బాండ్ల రూపంలో ఎవరు ఏ పార్టీకి ఎంత పెట్టుబడి పెట్టారో ప్రజలకు తెలపకుండా దాచి పెట్టడంపై ప్రతిపక్షాలు అభ్యంతరాలు వ్యక్తపరుస్తున్నాయి. ఎన్నికైన ప్రతినిధి ప్రజల ప్రయోజనాలను అనుగుణంగా వ్యవహరించకపోతే ఏ సమయంలోనైనా తిరిగి పిలిపించుకునే 'రీకాల్' హక్కు ప్రజలకు కల్పించాలి.

-ఆళవాందర్ వేణుమాధవ్, హైదరాబాద్

## పరిశోధకుల గ్యాలరీ

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం సభలు, సమావేశాలు జరిగేటప్పుడు ప్రోటోకాల్ పాటించేవిధంగా యూనివర్సిటీల నుండి పిహెచ్‌డి పట్టా పొందిన పరిశోధకులకు మేధావులకు ఉన్నత విద్యావంతులకు ప్రత్యేక గ్యాలరీ ఏర్పాటు చేయాలి. వారి సలహాలను సూచనలను ప్రభుత్వం పాటించాలి. రాష్ట్ర అభివృద్ధిలో పరిశోధకుల పాత్ర భాగస్వామ్యం ఉండే విధంగా కృషి చేయాలి. వారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున గుర్తింపు కార్డులను మంజూరు చేయాలి. తగిన ప్రాధాన్యత కల్పించాలి. మండలస్థాయిలోనూ, జిల్లాస్థాయిలో జరిగే సర్వసభ్య సమావేశానికి హాజరయ్యే విధంగా ఆదేశాలు జారీ చేయాలి.

–రాపాక రవీందర్, జనగామ

## మానవసేవే మాధవసేవ

దేవుడు గుళ్లోనే ఉండడు సృష్టిలోని అణువణువునా ఉన్నాడు. ఎక్కడో గుడికట్టి ఆడంబరంగా, ఆర్భాటంగా ప్రారంభోత్సవం చేయడం అందుకోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేయడం ఎందుకు?ఆడబ్బుల్ని పేదవారికి అన్నంపెట్టడం కోసం యువతకు ఉపాధి కల్పించడం కోసం నిలువనీడలేని వారికి ఆశ్రయం కల్పించడం కోసం వినియోగిస్తే ఎంత బావుంటుంది.

-మిథునం, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# సమస్యల పరిష్కారమే లక్ష్యం కావాలి!

**కొత్త ప్రభుత్వం ప్రజాసమస్యల సేకరణ కోసం టోల్‌ఫ్రీ నెంబర్,వెబ్‌సైట్‌ను తక్షణమే ప్రారంభించాలి. 365 రోజులు నిరంతరాయంగా సమస్యలను సేకరించాలి. ప్రతినెల వచ్చిన సమస్యలను క్రోడీకరించి పత్రికాముఖంగా ప్రకటించాలి. తీసుకున్న చర్యల నివేదిక బహిర్గత పరచాలి. ఫిర్యాదుదారుల వివరాలు అత్యంత గోప్యంగా ఉంచే ఏర్పాటు చేయాలి. రహస్యాలు వెల్లడించే 'విజిల్ బ్లోయర్స్'కు ప్రాణహాని లేకుండా వారి వివరాలు గోప్యంగా ఉంచాలి. ముఖ్యమంత్రి మంత్రులు తరచుగా గ్రామాలు, బస్తీలను నేరుగా సందర్శించి స్థానిక నాయకుల ప్రమేయం లేకుండా అభివృద్ధి తీరు, సమస్యలు, అవినీతి, నాణ్యత ప్రమాణాలు పరిశీలించాలి.**



తండ ప్రభాకర్ గౌడ్

రాష్ట్రంలో కొత్తగా కొలువు దీరిన కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర, సుస్థిర అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేయాలని ప్రజలందరూ అభిలాషిస్తున్నారు.టిఆర్ఎస్ గత పది సంవత్సరాలలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించి ఉపయుక్తమైన వాటిని కొనసాగించాలి. అదే సమయంలో వారు ఉపేక్షించిన, నిరాదరించిన శాఖలు రంగాలను తిరిగి పట్టాలెక్కించాలి. నిత్య రాజకీయాలు మాట్లాడకుండా అభివృద్ధిపైనే దృష్టి కేంద్రీకరించాలి. ప్రజలు నిత్య విమర్శలను కోరుకోవడం లేదు. సోషల్ మీడియాలో పత్రికలు, ఛానళ్లు, ప్రజావాణి తదితర మార్గాల ద్వారా వెళ్లడవుతున్న ప్రజా సమస్యలను ఏరోజుకారోజు గుర్తించి, క్రోడీకరించి మండల, జిల్లా,రాష్ట్ర స్థాయిలో పరిష్కరించగల అధికారులు,కాలవ్యవధి, పర్యవేక్షణ, పరిష్కారం, ఫీడ్‌బ్యాక్ తదితరాల కోసం రాష్ట్రస్థాయిలోనే పటిష్ట ప్రణాళిక రూపొందించాలి. ఒక గ్రామం పట్టణంలో సిసి రోడ్డు, డ్రైనేజీ కాలువ కోసం ఏళ్ల తరబడి వేచి ఉండాల్సి రావడం, చిన్న సమస్యల కోసం సిఎంను కలవాల్సిరావటం మన వ్యవస్థ వైఫల్యాన్ని తెలియచేస్తుంది. కొత్త ప్రభుత్వం ప్రజాసమస్యల సేకరణ కోసం టోల్‌ఫ్రీ నెంబర్,వెబ్‌సైట్‌ను తక్షణమే ప్రారంభించాలి. 365 రోజులు నిరంతరాయంగా సమస్యలను సేకరించాలి. ప్రతినెల వచ్చిన సమస్యలను క్రోడీకరించి పత్రికాముఖంగా ప్రకటించాలి. తీసుకున్న చర్యల నివేదిక బహిర్గత పరచాలి. ఫిర్యాదుదారుల వివరాలు అత్యంత గోప్యంగా ఉంచే ఏర్పాటు చేయాలి. రహస్యాలు వెల్లడించే 'విజిల్ బ్లోయర్స్'కు ప్రాణహాని లేకుండా వారి వివరాలు గోప్యంగా ఉంచాలి. ముఖ్యమంత్రి మంత్రులు తరచుగా గ్రామాలు, బస్తీలను నేరుగా సందర్శించి స్థానిక నాయకుల ప్రమేయం లేకుండా అభివృద్ధి తీరు, సమస్యలు, అవినీతి, నాణ్యత ప్రమాణాలు పరిశీలించాలి.మంత్రులు 33 జిల్లాలు తిరుగుతూ రాష్ట్రమంతటికి మంత్రులుగా పని చేయాలి. మంత్రివర్గంలోని ఖాళీ శాఖలను తక్షణమే భర్తీ చేయాలి. ఆఫీసు సబార్డినేట్ నుంచి ఐఎఎస్‌ల వరకు 'ఇన్చార్జి' వ్యవస్థలను తొలగించి 'శాశ్వత ఉద్యోగులను' నియమించాలి. కారుణ్య నియామకాల కోసం ఎళ్లతరబడి వేచి చూడకుండా దరఖాస్తు చేసిన నెలలోగా నియామకం చేయాలి. అన్ని శాఖల్లో శాఖపరమైన పదోన్నతుల కమిటీలను నియమించి ఏళ్లుగా ఉద్యోగులు ఎదురుచూస్తున్న బదలీలు పదోన్నతులు కల్పించాలి. గతంలో వైఎస్సార్ అమలు చేసిన నెలవారి పదోన్నతుల జీవోలను అమలులోకి తేవాలి. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటవ తారీఖున జీతాలు ఇవ్వాలి.ఇతర బిల్లులు నెలలోగా చెల్లించాలి. పాఠశాలలు, కార్యాలయాల నిర్వహణ ఖర్చులు, రవాణా భత్యాలు,పరీక్షలు నిర్వహణ మూల్యాంకన ఛార్జీలు, గౌరవభృతి తదితరాలు ఆలస్యం లేకుండా నిర్ణీతకాలంలో చెల్లించాలి. దశాబ్ది కాలంగా ఖాళీగా ఉం



టున్న విశ్వవిద్యాలయాల అధ్యాపకులు, జిల్లా విద్యాశాఖ అధికారులు, ఉపవిద్యాశాఖ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, బిఈడి, డిఈడి, లెక్చరర్లు, జూనియర్ లెక్చరర్లు, తదితర ఖాళీలను పాఠశాల విద్యలోని స్కూల్ అసిస్టెంట్లు, లాంగ్వేజ్ పండిట్లు, పిఎస్‌హెచ్ఎంలు తదితర ఖాళీలను పదోన్నతులు, ప్రత్యక్ష నియామకాల ద్వారా భర్తీ చేయాలి. ప్రభుత్వ పంచాయతీరాజ్ ఉపాధ్యాయ సంఘాలను సమావేశపరిచి ఒప్పందం ద్వారా పదోన్నతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి. జిల్లా విద్యాశాఖ కార్యాలయాలలో సెక్టార్ ఆఫీసర్లను శాశ్వత ప్రాతిపదికన నియమించాలి. జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలను గురుకుల పాఠశాలలో ప్రతిమండలంలో రెండు జెడ్పిరెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలి.రహదారుల నాణ్యతలో సమూల మార్పులు తేవాలి. ఆధునిక రోడ్లను ప్రవేశపెట్టాలి. ప్రతి ఇంటి ముందు సిసిరోడ్డు, డ్రైనేజీ అనేనినాదంతో అభివృద్ధి చేయాలి. దోమల బెడద నివారించడానికి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీకి ప్రాధాన్యత ఇవ్వాలి. కొత్త జిల్లాలు మండలాలలో ఎమ్మార్వో, ఎండిఓ, ఎంఈఓ, ఎస్‌టిఓ తదితర కార్యాలయాలను నిర్మించడంతోపాటు పాత ఆఫీసులను కూడా కార్పొరేట్ కంపెనీల ఆఫీసుల తరహాలో ఆధునీకరించాలి. గ్రామీణ పట్టణ నగరాలలో వీధుల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి. అన్ని గ్రామాలలో ఆధునిక గ్రంథాలయాలను నెలకొల్పాలి. కలుషిత ఆహారం తిని ప్రజలు రోగాలబారిన పడకుండా కాపాడటానికి అధికారుల నియామకం, పటిష్ట నిబంధన రూపొందించి అమలు చేయాలి.మీసేవ కార్యాలయాలను మరింత అభివృద్ధి పరిచి ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండానే అవసరమైన పత్రాలుఅందేలా చేయాలి. సున్నాశాతం అవినీతి దిశగా రాష్ట్రాన్ని నడపడానికి స్కాన్డినేవియన్ దేశాల విధానాలను అధ్యయనంచేసి అమలుపరచాలి. సబ్‌రిజిస్ట్రర్ కార్యాలయాలు,పోలీసు కార్యాలయాలు,ఆర్డీవో కార్యాలయాలు,ఎమ్మార్వో, ఎస్‌టిఓ, న్యాయస్థానాలు, సివిల్ కాంట్రాక్టు పనులు తదితర కార్యాలయాల్లో ప్రత్యక్షంగా కనిపిస్తున్న అవినీతి లంచగొండితనాన్ని నిర్మూలించడానికి మార్గాలు అన్వేషించాలి. సాధ్యమైనంత మేరకు వారి విచక్షణ అధికారాలను తగ్గించాలి.మద్యపానం,సిగరెట్, గుట్కా, పొగాకు, డ్రగ్స్, వినియోగం తదితర అనర్థాలపై విద్యార్థులకు చిన్ననాటి నుండే అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత విద్యలాగా ప్రతి తరగతిలో ఒక చాప్టర్ ఉండేలా చేయాలి. మద్యనిషేధం కంటే ప్రజల్లో వచ్చే ఆరోగ్య స్పృహే వారిని దూరంగా ఉంచేలా చేస్తుంది.స్త్రీలు, వృద్ధులు, పిల్లలపై నిశ్శబ్దంగా జరుగుతున్న హింస అత్యాచారాల నిరోధానికి ప్రతినెల ప్రతి ఇంటిని సందర్శించి గుర్తించే పోలీసు అధికారులను ప్రతి వెయ్యి మంది జనాభాకు ఒకరు చొప్పున నియమించాలి. ఎవరు కంప్లైంట్ చేయకుండానే వేధింపులు, హింస ఆనవాళ్లను గుర్తించి ఎఫ్ఐఆర్ నమోదు చేసే అధికారం ఈ పోలీసు అధికారులకు ఇవ్వాలి. బస్టాండ్లను ఆధునీకరించాలి. సోలార్ పవర్ ఉత్పత్తి నిచ్చే ఐదు సంవత్సరాలలో 20వేల మెగావాట్లకు పెంచేలా రంగాన్ని ప్రోత్సహించి అనుమతించాలి. తద్వారా కర్బన ఉద్గారాలను తగ్గించి పర్యావరణానికి మేలు చేసినట్లు అవుతుంది. రాష్ట్రంలో పురాతన ఆలయాలు పర్యాటక ప్రాంతాలు, చెరువులు మొదలైన వాటిని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి. సంక్షేమ రాజకీయాలు అధికారానికి ఆలంబనగా మారిన నేటి పరిస్థితుల్లో ప్రజలను కూడా చైతన్యపరిచి సామాజిక అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కొంత త్యాగం చేయాలి. కృషి చేయాలి అనే చైతన్యం కల్పించాలి. ●

# తగ్గుతున్న పేదరికం దేనికి సంకేతం?



డాక్టర్ తిరునహరి శేషు

పేదరికం ఒక సామాజిక ఆర్థిక సమస్య. అన్ని సమస్యలలో కెల్లా పేదరికం ఒక తీవ్రమైన సమస్య. కాబట్టి ప్రతి కాలంలోనూ వ్యవస్థలోనూ పేదరికం లేని సమాజాన్ని నిర్మించటమే అంతిమ లక్ష్యంగా ఉంటుంది. దశాబ్దాలుగా ప్రపంచంలోని అనేక దేశాలతోపాటు భారతదేశం కూడా పేదరికం చేత పీడించబడుతుందనేది వాస్తవం. అయితే గత కొంతకాలంగా భారతదేశంలో పేదరికం తగ్గుముఖం పడుతుందని ముఖ్యంగా దేశంలో బహుముఖీయ (మల్టీ డైమెన్షనల్) పేదరికం తగ్గుతుందని నీతి ఆయోగ్ తన నివేదికలో స్పష్టంచేస్తుంది. నీతిఆయోగ్ సభ్యుడైన రమేష్ చాంద్ విడుదల చేసిన రిపోర్టు ప్రకారంగా గడచిన తొమ్మిది సంవత్సరాలలో పేదరికం 17.89శాతం తగ్గటం వలన భారతదేశంలో 24.82కోట్లమంది పేదరికం నుండి బయటపడినారని రమేష్ చాంద్ రిపోర్టు వెల్లడి చేస్తుంది. రిపోర్టులో మరొక ఆసక్తికరమైన విషయం ఏమిటంటే దేశంలో పేదరికంలో ఉన్న పెద్ద రాష్ట్రాలైన ఉత్తరప్రదేశ్‌లో 5.94బీహార్‌లో 3.77 మధ్యప్రదేశ్‌లో 2.30, రాజస్థాన్‌లో 1.87 కోట్ల మంది పేదరికం నుండి బయటపడినారు. ఈ ఐదురాష్ట్రాల్లో దరిదాపు 14కోట్ల మంది పేదరికం నుండి బయటపడటం శుభపరిణామంగానే చెప్పాలి. భారతదేశంలో పేదరికం ఈ విధంగానే తగ్గుతుంటే సుస్థిరాభివృద్ధి లక్ష్యమైన 10 శాతం కంటే తక్కువ పేదరికాన్ని భారత్ తొందరగానే అధిగమించే అవకాశం కనిపిస్తుంది. ప్రపంచ వ్యాప్తంగాను భారతదేశంలోనూ మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్‌లోని ఆరోగ్యం విద్య జీవన ప్రమాణం లాంటి మూడు ముఖ్య అంశాలకు సంబంధించి 12 సుస్థిరాభివృద్ధి లక్ష్యాల ఆధారంగా పేదరికాన్ని అంచనా వేస్తున్నారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలైన పౌష్టికాహారం శిశు మరణాలు, బాలింతల ఆరోగ్యం పాఠశాలలలో హాజరుశాతం, వంటచెరుకు పరిశుభ్రత సురక్షిత తాగునీరు విద్యుత్ శక్తి వినియోగం, గృహసౌకర్యం బ్యాంకు ఖాతాలు లాంటి అంశాలను ఆధారంగా చేసుకుని పేదరికాన్ని లెక్కిస్తున్నారు. అయితే ఈ 12అంశాలకు సంబంధించి కేంద్ర,



రాష్ట్ర ప్రభుత్వాలు అనేకకార్యక్రమాలు చేపట్టడంవలన దేశంలో పేదరికం నుండి బయటపడేవారి శాతం గణనీయంగా పెరుగుతుందనే భావన వ్యక్తంఅవుతుంది.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్నా యోజన ద్వారా ఉచిత బియ్యం పంపిణీ,ఉజ్వలయోజన, స్వచ్ఛభారత్ జల్ జీవన్ మిషన్ సౌభాగ్య ప్రధానమంత్రి ఆవాస్‌యోజన,ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన, ప్రధాన మంత్రి ఆత్మనిర్భర స్వస్తి భారత్‌యోజన ప్రధానమంత్రి మాతృవందనంయోజన, మధ్యాహ్న భోజనపథకాలతోపాటు వివిధరాష్ట్రాలలో అమలు చేస్తున్న పేదరిక నిర్మూలన కార్యక్రమాలు సత్ఫలితాలు ఇవ్వటం వలన దేశంలో పేదరికం గణనీయంగా తగ్గిందనే చెప్పాలి.తెలుగు రాష్ట్రాలై తెలంగాణలోనూ, ఆంధ్రప్రదేశ్‌లోనూ ప్రభుత్వాలు అమలు చేస్తున్న పేదరిక నిర్మూలన సంక్షేమ కార్యక్రమాల వలన పేదరికాన్ని తగ్గించడంలో రెండు రాష్ట్రాలు ముందు వరుసలో నిలబడినాయనే చెప్పాలి. 2023 నీతిఆయోగ్‌రిపోర్టు ప్రకారంగా తెలంగాణలో పేదరికం13.18శాతం నుండి 5.88 శాతానికి ఆంధ్రప్రదేశ్‌లో 11.27 శాతం నుండి 6.06శాతానికి తగ్గటమే ఇందుకు ఉదాహరణ. 1975 నుండి 1990వరకు సంక్షేమ కార్యక్రమాల ద్వారా పేదరికాన్ని నిర్మూలించొచ్చని ప్రభుత్వాలు భావించాయి.కానీ 1990 తర్వాత సరళీకరణ అభివృద్ధిలో భాగంగా అభివృద్ధిసంక్షేమ కార్యక్రమాల ద్విముఖ వ్యూహంతోపేదరికం నిర్మూలించవచ్చనే ప్రభుత్వాల వ్యూహాలు సత్ఫలితాలు ఇస్తున్నట్లుగానే కనపడుతుంది. ప్రపంచంలోనే భారత్ ఐదవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఎదిగి నాలుగు ట్రిలియన్ డాలర్ల ఏకానమీగా ఆవి ర్భవించబోతున్న తరుణంలో పేదరికం తగ్గటం సంతోషించాల్సి న విషయమేకానీ, నిరుద్యోగం ధరలపెరుగుదల ఆందోళనకర స్థాయిలోఉండటం, రూపాయి విలువ పతనంకావడం అసమానతలు ముఖ్యంగా ఆదాయ అసమానతలు పెరిగిపోవడం ఆందోళన కలిగించే విషయాలే. భారతదేశంలో ఆదాయ అసమానతలు తీవ్రస్థాయిలో పెరుగుతున్నాయని ఆక్స్‌ఫామ్ నివేదిక ఆందోళనవ్యక్తం చేసిందనే విషయాన్ని గమనించాలి. దేశంలో పెరుగుతున్న సంపద అభివృద్ధి సంక్షేమఫలాల కింది వర్గాలకు చేరువకావడమే నిజమైన అభివృద్ధి. అప్పుడే భారత దేశం విశ్వగురువుగా వికసిత్ భారత్‌గాఎదుగుతుంది. అమృత్ కాల్‌లోకి ప్రవేశించిన భారత్ ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగానే కాదు అతి తక్కువ పేదరికం ఉన్న దేశంగా ఎదగాలి. ●

# అన్ని పార్టీలపై ప్రభావం చూపుతున్న జోడోయాత్ర



డాక్టర్ సంగని మల్లేశ్వర్

పద్దెనిమిదోవ లోక్‌సభ ఎన్నికలు ముంచుకొస్తున్న తరుణంలో ఫ్రీ ఫైనల్‌గా భావించిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ మినహా మూడు రాష్ట్రాల్లో కేంద్రంలో ఉన్న అధికార భారతీయ జనతాపార్టీ విజయదుందుభి మ్రోగించింది.కేంద్రంలో2014, 2019లో ఓటమి పాలైన కాంగ్రెస్ పార్టీకి జవసత్వాలు నింపేందుకు గాంధీ ఇతర కుటుంబానికి పార్టీ పగ్గాలు అప్పజెప్పిన రాహుల్ గాంధీ ప్రజల కష్ట,సుఖాలను తెల్సుకునేందుకు చేపట్టిన భారత్ జోడో యాత్ర కాంగ్రెస్ పాలిట 'సంజీవిని' అయ్యింది. 12 రాష్ట్రాల్లో 75 జిల్లాలు, 2 కేంద్రపాలిత ప్రాంతాలు కలిపి 136 రోజుల పాటు కన్యాకుమారి నుండి జమ్మూ,కశ్మీర్ వరకు పాల్గొని గళాన్ని వినిపించారు. దాని ప్రభావం కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో భారత్ జోడో యాత్ర కొనసాగిన జిల్లాల్లో వచ్చిన ఫలితాలు రుజువు చేసాయి. యాత్ర సందర్భంగా రాహుల్ కేంద్రంపై సంధించిన ప్రశ్నలు, ఉక్కిరి బిక్కిరి చేసాయి. ఆయా రాష్ట్రాల అస్తిత్వ సమస్యలు, ప్రతిపాదించిన గుణాత్మక పరిపాలన విధానాలను పూసగుచ్చినట్టు చెప్పడం వల్ల కర్ణాటకలో అధికారంలో ఉన్న బిజెపి తమ అభ్యర్థులను గెలిపించుకోలేని దుస్థితి వచ్చింది. 2014 లోక్‌సభ ఎన్నికల్లో ముక్త భారత్ పేరుతో హిందుత్వం ఎజెండా 282స్థానాల్లో గెలిచి బొటాబొటి మెజార్టీ సాధించిన భారతీయ జనతా పార్టీ 2019లో తిరిగి గతంలో కంటే ఎక్కువ 303 సీట్లతో అజేయంగా నిలవడానికి విపక్షాల ద్వంద వైఖరనే ప్రచారం ఉంది. కేంద్రంలోనూ అధికారం మార్పుకోరుకుంటున్నా దాన్ని అందిపుచ్చుకోవడానికి విపక్షాలు కనుచూపు మేరకు సిద్ధంగా ఉన్నట్లు కన్పించడం లేదు. సొంత ఎజెండాతో ముందుకు సాగడం వల్ల, ప్రజల్లో నమ్మకం సన్నగిల్లి అపశకునాలు ఎదురవుతున్నాయనే విమర్శ ఉంది. దేశంలో బిజెపి అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో విపక్షాలు పూర్తిగా విఫలమయ్యాయి. నాడు ఎన్నికల ప్రచారంలో ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, సంకీర్ణ ప్రభుత్వాలతో అభివృద్ధి జరగదని,రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని ఊకదంపుడు ఉపన్యాసాలతో నమ్మించి అధికారం చేపట్టి రైతులను, యువత గొంతు కోసింది. ఇక కార్పొరేట్లకు దోచిపెట్టేందుకు తెచ్చిన నల్లచట్టాలతో వ్యవసాయరంగం ప్రమాదంలో పడనున్నదని నిపుణులు చెప్పినా వెనకకు తీసుకోలేదు. విపక్షాల అనైక్యత కారణంగా ఎండగట్టలేకపోయారనే భావన అందిరిలో దాపురించింది. ఇలా చెప్పుకుంటూవెళ్తే కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలు కూడా అనేకం. దేశ ప్రజలకు ఇచ్చిన హామీలపై విపక్షాలు పార్లమెంటులో, వెలుపల గొంతెత్తుతే నిమ్మకు నీరెత్తినట్టు అధికారపార్టీ వ్యవహరించింది. భారత దేశం ప్రజాస్వామ్య దేశం అంటూ ప్రపంచదేశాలు చెప్పుకుంటాయి కానీ, దేశ పార్లమెంటరీ చరిత్రలో ఎమర్జెన్సీని తలపించే విధంగా 146మంది ప్రతిపక్ష పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేసి ప్రజావ్యతిరేక బిల్లులను ఆమోదించడం బిజెపి అప్రజాస్వామిక పాలనకు నిలువెత్తు నిదర్శనం. నియంతృత్వం వల్ల సుదీర్ఘకాలంగా మిత్రులుగా కొనసాగిన ఉద్ధవ్ శివసేన, అకాలీదళ్ దూరమైనాయి. దక్షిణాదిన పాగా వేయాలని కలలు కన్న బిజెపి అధికారంలో ఉన్న కర్ణాటక ఎన్నికల ఫలితాల తర్వాత ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్ ఫలితాలు అసెంబ్లీకి ఇస్తూ పార్లమెంట్‌కు అవకాశం ఇవ్వరనేది గత



అనేక ఫలితాలు సాక్షాత్కరిస్తున్నాయి. భారత్ జోడో యాత్రకు వచ్చిన ఆదరణ చూసి రాహుల్ గాంధీ ప్రజలతో మమేకం కావాలనే సంకల్పంతో మరోమారు భారత్‌జోడో న్యాయయాత్ర పేరుతో ఈ నెల 14 మణిపూర్ నుండి మార్చి, ముంబయి వరకు దేశంలో జిఎస్టీ పేరుతో చేస్తున్న దోపిడిని, గ్యాస్, డీజిల్, పెట్రోల్ అధిక ధరల భారాన్ని, సామాన్యులకు జరుగుతున్న అన్యాయాలను చాటి చెప్పేందుకు, దేశ వ్యాప్తంగా, మహిళలపై, దళితులపై, గిరిజనులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ, న్యాయం కోసం 66 రోజుల పాటు 15రాష్ట్రాల్లోని 110జిల్లాల్లో 6,717 కిలోమీటర్ల మేర యాత్ర కొనసాగనుంది. యాత్ర కొనసాగితే పుట్టగతులు ఉండవని, హాట్రిక్ కొట్టడం మిస్ అవుతామనే భావంతో అడుగడునా బిజెపి ప్రభుత్వం అవరోధాలు కల్పిస్తున్నది. మణిపూర్ ప్రభుత్వం కోర్టు మెట్లు ఎక్కితే కానీ షరతులతో కూడిన అనుమతి ఇవ్వలేదంటే రాహుల్ యాత్ర ప్రభావం నలుచెరుగుల ఉంటేందనే భయం మోడీని వెంటాడుతున్నది. ఎక్కితే కానీ షరతులతో కూడిన అనుమతి ఇవ్వలేదంటే రాహుల్ యాత్ర ప్రభావం నలుచెరుగుల ఉంటుందనే భయం మోడీని వెంటాడుతున్నది. ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేసి, కేంద్ర, రాష్ట్రాల సమాఖ్య స్ఫూర్తికి భంగం కల్గిస్తూ పాసిస్టు పాలన కొనసాగిస్తున్నా బిజెపిని గద్దె దించడానికి భారత్ జోడో న్యాయ యాత్ర దోహద పడుతుందనే నమ్మకం కాంగ్రెస్ క్యాడర్‌లోనే కాదు, ప్రజాస్వామ్యవాదులకు ఏర్పడింది. మూడు రాష్ట్రాల్లో గెలుపొందిన బిజెపి 2024లో 400 సీట్లు కైవసం చేసుకుంటామని చెప్పుతుంది. అయితే ఓటు షేరింగ్ బిజెపి కంటే కూడా కాంగ్రెస్‌కూ పెరిగిదంటే అతిశయోక్తి కాదు. ఇండియా కూటమిలో తృణమూల్, డీఎంకే, సిపిఐ,సిపిఎం, జనతాదళ్ (యు),ఎప్, ఆర్జేడీ లాంటి తదితర 26 పార్టీలు బిజెపిని ఓడించే క్రమంలో ఒక్కతాటిమీదికి వచ్చాయి. ఇదే అదనుగా దేశంలో ప్రధానికి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నది. కట్ చేస్తే భారత్ జోడో న్యాయయాత్ర చేపట్టాలన్న ప్రతిపాదన ఇండియా కూటమిలో కాంగ్రెస్ పెట్టలేదని నితీష్ తీకునాలు తీయడం వెనుక బిజెపి పాత్ర ఉన్నదనేది రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం. ●

# కుంభకోణాల యుడిఎఫ్, అవినీతి ఎల్డీఎఫ్

## కేరళలో ప్రధాని మోడీ ధ్వజం




**కోచి,జనవరి 17:** కేరళలో పాలన కొనసాగించిన కాంగ్రెస్ ఆధ్వర్యంలోని యుడిఎఫ్, ప్రస్తుత సిపిఎం ఆధ్వర్యంలోని ఎల్డీఎఫ్ ప్రభుత్వాలు కుంభకోణాలు అవినీతిలో కూరుకుపోయాయయని బిజెపి అభివృద్ధిపథంలోకి తీసుకెళ్లేందుకు కృషిచేస్తోందని, అందువల్లనే కేరళలో వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో ఖచ్చితంగా బిజెపిని గెలిపించగలరని ప్రధానిమోడీ విశ్వాసం వ్యక్తంచేసారు. కోచిలోశక్తికేంద్ర ఇన్‌ఛార్జిల సమ్మేళన్‌లో పాల్గొని వారినుద్దేశించి ప్రసంగించిన మోడీ బిజెపి అనుసరిస్తున్న పారదర్శక విధానాలవల్ల పార్టీ కచ్చితంగా విజయం సాధిస్తుందని అన్నారు. అంతేకాకుండా పార్టీ నిరంతరం నిరుపేదలు, మహిళలు, యువత, రైతుల సంక్షేమానికి ఎక్కువ ప్రాధాన్యతనిస్తోందన్నారు. గడచిన తొమ్మిదేళ్లలోనే 25 కోట్లమంది పేదరికంనుంచి విముక్తి పొందినట్లు సర్వేలే చెపుతున్నాయని మోడీ గుర్తుచేసారు. కాంగ్రెస్ కేవలం గరీబీ హటావో నినాదం మాత్రమే ఇచ్చిందని, అదే బిజెపి మాత్రం వికసిత్ భారత్ సంకల్పంతో ముందుకు పోతున్నదన్నారు. లోక్‌సభ ఎన్నికలతోనే దేశంలో కొత్త ప్రభుత్వం ఏర్పడేందుకు అవకాశం ఉంటుందని, పదేళ్లక్రితమే మనం ఓటర్లకు విజ్ఞప్తిచేసామని, ఉగ్రవాదుల దాడులు, ఉగ్రచర్యల కారణంగా మనదేశానికి విదేశీ పెట్టుబడులు కూడా రాకుండా వెనక్కివెళ్లాయన్నారు. ప్రజలు భద్రత కరువయి విదేశాలకే ఎక్కువ మొగ్గు చూపించారని గుర్తుచేసారు. ఎల్డీఎఫ్, యుడిఎఫ్ రెండిటికీ కుంభకోణాలు, అవినీతి చరిత్ర ఉందని మోడీ దుయ్యబట్టారు. ప్రజల ఆదాయవనరులను మెరుగుపరచడమే బిజెపి లక్ష్యమని, ఆయుష్మాన్‌భారత్‌యోజన కింద కోటిమందికిపైగా ఆరోగ్యప్రయోజనాలు చేకూరాయన్నారు. ఇప్పటివరకూ ప్రజలు జనఔషధి కేంద్రాల ఏర్పాటువల్ల ప్రజలు మందుల కొనుగోలులో 25 వేల కోట్లు ఆదాచేసుకోగలిగారని మోడీ చెప్పారు. కార్యకర్తలు చేసే క్షేత్రస్థాయి కృషినుంచే బిజెపి శక్తివంతం అవుతుందని బిజెపి కార్యకర్తలు నారిశక్తి సమ్మేళన్‌నుంచి కూడా మంచి సానుకూల స్పందన వస్తోందని కేవలం పటిష్టమైన పార్టీకి మాత్రమే ఇలాంటి భారీ సదస్సులు నిర్వహించే వీలు ఉంటుందని తనకు ఎంతో నమ్మకమని అన్నారు. శరవేగంగా అభివృద్ధి ట్రాక్‌లో నడిపించే ట్రాక్‌రికార్డు బిజెపికి ఉందన్నారు. పార్టీకార్యకర్తలు బూత్‌స్థాయినుంచి విజయం నమోదుచేయాలని సూచించారు. కేరళలో ఈసారి బిజెపికి మంచి అవకాశాలున్నాయని కార్యకర్తలకృషిని బట్టి తెలుస్తోందని మోడీ కేడర్‌కు ఉత్తేజం కల్పించారు. మన మొదటి తీర్మానం మనం మనబూత్‌స్థాయిలో గెలుస్తున్నాం అన్న తీర్మానం ఉండాలని, ఒక బూత్ స్థాయి పోలింగ్‌కేంద్రంలో బిజెపి విజయం సాధిస్తే కేరళలో మొత్తం బిజెపి గెలుస్తుందని చెప్పారు. ఇందుకోసం మరింత కఠినంగా పనిచేయాలని ప్రతి ఓటరుపట్ల ప్రత్యేకశ్రద్ధ చూపించాలని అన్నారు. వికసిత్ భారత్‌సంకల్ప యాత్రను ప్రతి ఒక్కరికీ చేరువచేయాలని, మోడీకీ గ్యారంటీని ఒక ప్రత్యేక కార్యాచరణగా కొనసాగించాలని ప్రధానిపేర్కొన్నారు. ప్రభుత్వ విధానాలవల్లనే భారతీయుల్లో మోడీ ప్రభుత్వం పట్ల మరింత విశ్వాసం పెరుగుతున్నదని ప్రధాని పేర్కొన్నారు. ప్రపంచదేశాలన్నీ ఇపుడు భారత్‌వైపే చూస్తున్నాయని, భారత్ ఒక విశ్వామిత్రగా కనిపిస్తోందని గల్ఫ్‌దేశాలతో మన సంబంధాలు గతం కంటే ఎంతో మెరుగుపడ్డాయన్నారు. ఈకారణంతోనే గల్ఫ్ ప్రాంతంలో భారతీయులపట్ల మరింత ఆదరణ పెరుగుతోందన్నారు. ఆయుష్మాన్‌భారత్ వల్ల ప్రజల వ్యయం లక్షకోట్లు ఆదా అయిందని, జనౌషధికేంద్రాలద్వారా అందిస్తున్న డిస్కౌంట్‌తో 25 వేల కోట్లుప్రజలు ఆదా చేసుకోగలిగారన్నారు.

శరవేగంగా అభివృద్ధిచేపడుతున్నదన్న ట్రాక్ రికార్డు ఒక్క బిజెపికే ఉందని మోడీ చెప్పారు. భవిష్యత్తుపై ఎంతో స్పష్టత ఉందని, నిరుపేదలు, మహిళలు, యువత, రైతులే బిజెపికి నాలుగు కేటగిరీలని వీరిలో సాధికారత వస్తే వికసిత్‌భారత్ సాకారం అవుతుందన్నారు. ఈనాలుగు కేటగిరీల ప్రజల సంక్షేమానికి బిజెపి ఎంతోప్రాధాన్యతనిస్తున్నదన్నారు. కేరళ గురువాయూర్ దేవుడి ఆశీస్సులు తీసుకునేందుకు ఈ మందిరానికి వస్తే ఆలయం బయట వేలాదిమందిప్రజల ఆశీస్సులు తనకు ఉన్నాయన్నారు.



# ఉపాధ్యక్ష అభ్యర్థి అతడేనా?

## ఒకే వేదికపై ట్రంప్, వివేక్

**వాషింగ్టన్, జనవరి 17:** అధ్యక్ష అభ్యర్థిత్వ రేసు నుంచి వైదొలిగిన భారతీయ అమెరికన్ వివేక్ రామస్వామి, అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో వేదిక పంచుకున్నారు. ఆ సందర్భంగా విపి (ఉపాధ్యక్షుడు) అంటూ కార్యకర్తలు ఉత్సాహంగా కేకలు వేశారు. అయోవాలో తొలి ప్రైమరీ పోరులో విజయం సాధించిన ట్రంప్ న్యూ హాంప్‌షైర్‌లో ప్రచారంలో పాల్గొన్నారు. ఆ ప్రచారం మొత్తం ఇద్దరు నేతలు ఒకరినొకరు ప్రశంసించుకున్నారు.

ఈ సందర్భంగా వివేక్ మాట్లాడుతూ 'అధ్యక్ష రేసులో ఈ వ్యక్తి కంటే మెరుగైన ఎంపిక ఇంకోటి లేదు. అందుకే తర్వాతి అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్‌నకు ఓటు వేయాలని మిమ్మల్ని కోరుతున్నాను' అంటూ ప్రసంగించారు. దీనిపై ఆయనకు ట్రంప్ కృతజ్ఞతలు తెలియచేశారు. 'ఆయన ఆమోదం లభించడం గర్వంగా ఉంది. ఆయన మాతో కలిసి పనిచేస్తారు. చాలాకాలం పాటు మాతో కలిసి ముందుకుసాగుతారు' అని వెల్లడించారు. అలాగే రామస్వామి ప్రచారం తీరును ప్రశంసించారు. ఈ సందర్భంగా 'ఉపాధ్యక్షుడు' అంటూ మద్దతుదారులు పలుమార్లు నినాదాలు చేస్తుంటే, వారిద్దరూ చిరునవ్వులు చిందించారు. ఆయన తన ఉపాధ్యక్ష సహచరుడిగా ఉంటారని ట్రంప్ సూచనప్రాయంగా వెల్లడించారు.

రిపబ్లికన్ పార్టీ తరపున అధ్యక్ష అభ్యర్థిత్వం కోసం పోటీపడిన వివేక్, తొలి ప్రైమరీ పోరులో పెద్దగా ప్రభావం చూపించలేకపోయారు. ఆ ఎన్నికల్లో ఆయనకు కేవలం 7.7శాతం ఓట్లు వచ్చాయి. 51 శాతం ఓటింగ్‌తో అయోవా చరిత్రలో ట్రంప్ ఎన్నడూ లేనంత మెజారిటీని దక్కించుకున్నారు. ఇతర అభ్యర్థులు ఆయన దరిదాపుల్లో కూడా లేరు.

# బాణాసంచా ఫ్యాక్టరీలో భారీ పేలుడు

## 18 మంది కార్మికులు మృతి

**బ్యాంకాక్, జనవరి 17:** సెంట్రల్ థాయ్‌లాండ్‌లోని సుపాన్ బూరిరి ప్రావిన్సులో ఓ బాణాసంచా తయారీ ఫ్యాక్టరీలో బుధవారం భారీ పేలుడు సంభవించింది. ఈ పేలుడు 18 మంది కార్మికులు మృతిచెందినట్లు రెస్క్యూ పనులు చేపడుతున్న సిబ్బంది తెలిపారు. ఈ పేలుడు దాటికి ఫ్యాక్టరీలో పనిచేస్తున్న వారిలో ఎవరూ ప్రాణాలతో మిగల్లేదని తెలుస్తోంది. ఈప్రమాదానికి కారణాలు తెలియాల్సి ఉంది. ఘటనాస్థలికి చేరుకున్న డిజాస్టర్ రెస్పాన్స్ టీమ్ సహాయక టీమ్ చర్యలు చేపడుతోంది.

# నాలుగువేల కోట్ల ప్రాజెక్టులు ప్రారంభించిన ప్రధానిమోడీ

**కొచ్చి, జనవరి 17:** కేరళలోని కొచ్చిలో సుమారు నాలుగువేల కోట్లు విలువైన అభివృద్ధిప్రాజెక్టులను ప్రధాని నరేంద్రమోడీ బుధవారం ప్రారంభించారు. ఈ మూడు మైలికవనరుల ప్రాజెక్టుల్లో కొచ్చిన్ షిప్‌యార్‌నడ లిమిటెడ్‌న్యూడ్రైడాక్, ఇంటర్నేషనల్ షిప్ రిపేర్ ఫెసిలిటీ, కోచ్చిలోని పుదువానయపీన్‌వద్ద ఐఒసి ఎల్పీజీ దిగుమతి టెర్మినల్‌ప్రాజెక్టులను ప్రారంభించారు. కొచ్చిలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలోప్రధాని మాట్లాడుతూ తనకు కేరళలో లభించిన సాదర స్వాగతానికి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. త్రిసూర్‌లోని గురువాయూరు ఆలయంలో ప్రత్యేకప్రార్థనలుచేసే అదృష్టం తనకు దక్కిందన్నారు. కొద్దిరోజులక్రితం మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభించిపుడు రామాయణానికి సంబంధించిన నాలుగు స్థలాలు కేరళలో ఉన్నట్లు ప్రస్తావించానని, అయోధ్యలో ప్రాణప్రతిష్టకు ముందు కేరళ వచ్చి శ్రీరామస్వామి ఆలయంలో ప్రార్థనలుచేసే అవకాశం నాకు దక్కిందన్నారు. కోచి వంటి కోస్తా నగరాలసామర్థ్యం పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం కృషిచేస్తోందని అన్నారు. షిప్‌బిల్డింగ్ హబ్‌గా కొచ్చి రూపుదిద్దుకోనుందన్నారు. పోర్టుల సామర్థ్యం పెంచడం మౌలిక వసతులను మరింత పటిష్టంచేయడం పోర్టుల అనుసంధాన్ని పెంచడానికి అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. భారత్ అంతర్జాతీయ వాణిజ్యానికి కేంద్రంగామారుతున్న తరుణంలో మన జలవనరులశక్తిని కూడాపెంచుతున్నామని, ఇందుకు కొచ్చి అభివృద్ధిని త్వరలోనే చూస్తామన్నారు. కొత్త మౌలికవసపతుల కల్పనద్వారా కొచ్చి నౌకాశ్రయం సామర్థ్యం మరింత పెరుగుతుందన్నారు. నౌకా నిర్మాణం మరమ్మతులు ఎల్పీజీ టెర్మినల్‌తో దేశంలోని అతిపెద్దడ్రైడాక్‌గా కొచ్చి నిలుస్తున్నదన్నారు. ఉదయం గురువాయూర్ శ్రీకృష్ణస్వామి ఆలయం సందర్శించి ప్రత్యేకప్రార్థనలుచేసారు. దేవస్థానం ఆఫీస్ బ్యారర్లు ప్రధానికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. నటుడు బిజెపినేత సురేష్‌గోపి కుమార్తె వివాహ వేడుకలోల కూడా మోడీ పాల్గొన్నారు.

# కేరళలో నటుడు సురేష్‌గోపి కుమార్తె వివాహానికి హాజరైన ప్రధాని



బుధవారం గురవాయూర్ ఆలయంలో సురేష్‌గోపీ వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదిస్తున్న ప్రధాని మోడీ

**తిరువనంతపురం, జనవరి 17:** మలయాళ నటుడు, బిజెపి నేత సురేశ్‌గోపి కుమార్తె వివాహానికి ప్రధాని మోడీ హాజరయ్యారు. కేరళ పర్యటనలో ఉన్న ఆయన కొచ్చిలో రోడ్ షో చేపట్టిన అనంతరం త్రిసూర్ వచ్చారు. గురువాయూర్ ఆలయంలో కొత్త జంటను ఆశీర్వదించి వారిద్దరికీ వరమాలలు అందించారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు మీడియాలో దర్శనమిచ్చాయి. సురేశ్ గోపి కుటుంబం, కొత్త జంటతో మాట్లాడిన మోడీ. వారితో ఫొటోలు తీసుకున్నారు. ఈ వేడుకలో మోహన్‌లాల్, మమ్ముట్టి తదితర మలయాళ నటులు సందడిచేశారు. వారితోనూ ప్రధాని ముచ్చటించారు. అలాగే మరో 30 జంటలను ఆశీర్వదించారు. వధువు భాగ్య సురేష్, సురేష్ గోపి పెద్ద కుమార్తె. ఇదిలా ఉండగా బుధవారం ప్రధాని గురువాయూర్ ఆలయంలో పూజలు చేశారు. ప్రతి భారతీయుడి సుఖ సంతోషాల కోసం పూజలు చేసినట్లు వెల్లడించారు.



కేరళ సూపర్‌స్టార్స్ మమ్ముట్టి, మోహన్‌లాల్‌తో ప్రధాని మోడీ

# జల్లికట్టులో తొక్కిసలాట

## - ఇద్దరు మృతి

**మదురై, జనవరి 17:** తమిళనాడులోని శివగంగ జిల్లాలో జరిగిన జల్లికట్టు కార్యక్రమంలో ఒక మైనర్‌తో సహా ఇద్దరుచనిపోయారు. మరో 40 మందికి తొక్కిసలాటలో తీవ్ర గాయాలయ్యాయి. మృతులు ఇద్దరూ జల్లికట్టులో పాల్గొన్నవారు కాదని తేలింది. జల్లికట్టు చూసేందుకు వచ్చిన వారేనని పోలీసులు తెలిపారు. తమిళనాడులో సాంప్రదాయంగా వస్తున్న వివాదాస్పద జల్లికట్టు ప్రతి ఏటా సంక్రాంతిరోజుల్లో నిర్వహిస్తారు. అనేక న్యాయ పోరాటాలు, అనేక రాజకీయ పోరాటాలు కూడా ఈ జల్లికట్టు నిషేధంపై కొనసాగినా ఇప్పటికీ రాష్ట్రంలో ప్రముఖంగా నిర్వహిస్తున్నారు. ఎద్దుకొమ్ములు పట్టుకుని ఆ వృషభరాజాన్ని లొంగదీసిన వ్యక్తిని విజేతగా నిర్ణయిస్తారు. మదురైకి సమీపంలోని సిరవాయల్‌వద్ద ఈ సంఘటన జరిగింది. అయితే ఎద్దుల పరుగులు తర్వాత వాటియజమానులు వాటిని తరలించుకుపోయారు. మొత్తం 186 ఎద్దులు ఈజల్లికట్టులో పాల్గొన్నాయి.

# అయోధ్యకు తొలి ఎయిరిండియా విమానం ప్రారంభం



**లక్నో, జనవరి 17:** అయోధ్య రామమందిర ప్రతిష్టాపన కార్యక్రమం దగ్గర పడుతున్న తరుణంలో అయోధ్య నుంచి కోల్‌కతా, బెంగుళూరును కలుపుతూ ప్రయాణించే తొలి ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ ఫ్లయిట్‌ను కేంద్ర పౌరవిమానయాన మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ బుధవారం జెండా ఊపీ ప్రారంభించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ,ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ నాయకత్వంలో ఉత్తరప్రదేశ్ అభివృద్ధి కొత్త పుంతలు తొక్కిందని ఈసందర్భంగా సింధియా ప్రశంసించారు. గతేఏడాది అందరు దీపావళి జరుపుకున్నారని, తమరాష్ట్రం అసెంబ్లీ ఎన్నికల తర్వాత దీపావళి జరుపుకున్నారని, ఇప్పుడు మరో దీపావళి జనవరి 22న వస్తోందని అన్నారు. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ఫ్లయిట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి యోగి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. కోల్‌కతా-అయోధ్యమధ్య తొలిఫ్లయిట్‌కు బోర్డింగ్ పాస్‌ను యోగి అందుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 22 అయోధ్యలో రామమందిర ప్రాణ ప్రతిష్ఠకార్యక్రమం జరగనుందని, యావద్దేశం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తుందని, నాలుగెళ్ల క్రితం ఎవరూ ఊహించలేదని అయతే, అది ఈ రోజు సాకారమైందని చెప్పారు. తొమ్మిదేళ్లలో కొత్త విమానాశ్రయాలతోపాటు నాలుగు అంతర్జాతీయ విమానాశ్రయాలు రాష్ట్రానికి వచ్చాయన్నారు. దీంతో ఉత్తరప్రదేశ్ కీలకంగా మారిందన్నారు.డిసెంబర్ 30న మహర్షి వాల్మీకి విమానాశ్రయం ప్రధాని ప్రారంభించారిన తర్వాత, అయోధ్య-కొల్‌కత్తాను కలుపుతూ విమానసర్వీసు ఈ రోజు నుంచి ప్రారంభమైందని చెప్పారు.

# అయోధ్య ప్రాణప్రతిష్ఠను నిషేధించాలంటూ హైకోర్టులో పిల్!

**ప్రయాగరాజ్(యుపి), జనవరి 17:** అయోధ్యలో ఈనెల 22వ తేదీ జరిగే ప్రాణప్రతిష్టపై నిషేధం విధించాలని కోరుతూ అలహాబాద్‌హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం(పిల్) దాఖలయింది. అయోధ్యలోని రామమందరింలో బాలరాముని విగ్రప్రతిష్టను నిలిపివేయాలని ఈ పిటిషనర్ డిమాండ్‌చేసారు. ఘజియాబాద్‌కు చెందిన భోలాదాస్ అనే వ్యక్తి ఈపిటిషన్ దాఖలుచేసారు. జగద్గురు శంకరాచార్య అభ్యంతరాలను పరిగణనలోనికి తీసుకుని ఈ పిటిషన్ దాఖలుచేసిన కక్షిదారుడు వెంటనే బ్యాన్‌చేయాలని కోరారు. ఈనెల 22వతేదీ అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రతిష్ట నిర్మాణంలో ఉన్న మందిరంలో ప్రతిష్టచేయనున్నారు. ప్రధానిమోడీ, యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్‌ల ఆధ్వర్యంలో ఈప్రాణప్రతిష్ట జరుగుతున్నది. వాస్తవానికి పుష్యమాసంలో ఎలాంటి శుభకార్యక్రమాలు, విగ్రహప్రతిష్ట వంటివిచేయరని, దేవాలయం ఇప్పటికీ అసంపూర్తిగానే నిర్మాణంలో ఉందని, అసంపూర్తి దేవాలయంలో ఎలాంటి విగ్రహాలను ప్రతిష్టచేయకూడదని పిటిషనర్ వాదించారు. ప్రాణప్రతిష్ట కార్యక్రమం సనాతన ధర్మానికి వ్యతిరేకంగా జరుగుతోందన్నారు. బిజెపి ఈకార్యక్రమాన్ని ఎన్నికల ప్రయోజనాలకోసం వచ్చే లోక్‌సభ ఎన్నికలకోసం మాత్రమే బిజెపి కార్యక్రమంగా నిర్వహిస్తోందని పిటిషనర్ స్పష్టంచేసారు. అలాగే జగద్గురువులయిన శంకరాచార్యలు వంటి వారే ఈ కార్యక్రమానికి హాజరుకాబోమని స్పష్టం చేసారంటే ఈ ఘడియలను పరిశీలించాలని కోరారు. అందువల్లనే ఇపువు విపక్షాలు హాజరుకాకపోయినా ఆశ్చర్యం లేదన్నారు. సనాతనధర్మ మార్గదర్శకులు శంకరాచార్యులే అభ్యంతరాలు చెపితే పట్టించుకోలేదని రాజస్థాన్ మాజీ సిఎం అశోక్ గెహ్లోత్ అన్నారు. శంకరాచార్య హాజరుకాకుంటే ఆకార్యక్రమానికి ప్రాధాన్యతే ఉండదని అన్నారు. పూరికి చెందిన శంకరాచార్య స్వామి నిశ్చలానంద్ సరస్వతి మహారాజ్ మాట్లాడుతూ మందిరంలో కీలకమైన విగ్రహప్రాణప్రతిష్ట సనాతన ధర్మానికి అనుగుణంగా లేదన్నారు. ప్రతిష్టలకు పోయే సమయం కాదని, సనాతన ధర్మాన్ని పాటించాలని అన్నారు.

మరోపక్క అయోధ్యలో ప్రాణప్రతిష్టకు సంబంధించిన వేదక్రతువులు మంగళవారంనుంచే ప్రారంభం అయ్యాయి. ట్రస్టు కార్యదర్శి చంపత్ రాయ్ మాట్లాడుతూ ఈనెల 23నుంచే రామ్ మందిరంలో ప్రజలందరికీ దర్శనం ప్రారంభిస్తామన్నారు. ప్రాణప్రతిష్టను మధ్యాహ్నం ఒంటిగంటకల్లా పూర్తిచేస్తారు. నేపాల్‌లోని జనక్‌పురి నుంచి వెయ్యి గంపల్లో బహుమతులు అందాయి. మిథిలా నగరంనుంచి కూడా అదేస్థాయిలో వచ్చాయి. ఇక 20,21 తేదీల్లో ఎలాంటి దర్శనాలుండవని చంపత్‌రాయ్‌చెప్పారు.

# ప్రాణ ప్రతిష్ఠకు ఇప్పుడు రాను..

## -శరద్ పవార్



**ముంబై, జనవరి 17:** అయోధ్య రామ మందిరంలో ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి ఎన్సీపీ అధినేత శరద్ పవార్ హాజరుకావడం లేదు. తనకు అందిన ఆహ్వానంపై రామ జన్మభూమి తీర్థ్ క్షేత్ర ట్రస్ట్‌కు బదులిస్తూ లేఖ రాశారు. తర్వాత దర్శనానికి వస్తానని పేర్కొన్నారు. 'జనవరి 22న ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం పూర్తయిన తర్వాత దర్శనానికి వస్తాను. అప్పుడు దర్శనం సులభంగా ఉంటుంది. అంతేకాకుండా అప్పటికి రామ మందిరం నిర్మాణ పనులు కూడా పూర్తవుతాయి' అని ట్రస్టుకు పవార్ వెల్లడించారు. ఇంతకుముందు కాంగ్రెస్ కూడా ఇదవిధంగా స్పందించింది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి హస్తం పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్ర నాయకురాలు సోనియా గాంధీ, సీనియర్ నేత అధీర్ రంజన్ చౌధరికి ఆహ్వానం అందిన విషయం విదితమే. ప్రారంభోత్సవానికి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్న వారు, దానిని బిజెపి, ఆర్‌ఎస్ఎస్‌కు చెందిన పొలిటికల్ ప్రాజెక్ట్ అని వ్యాఖ్యానించిన విషయం విదితమే. 2024 జనవరి 22న జరిగే ప్రారంభోత్సవం కోసం ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. రాముడి విగ్రహాన్ని ప్రధాన మంత్రి నరేంద్రమోడీ స్వయంగా గర్భగుడిలోకి తీసుకురానున్నార డు. కాశీకి చెందిన పండిట్ లక్ష్మీకాంత్ దీక్షిత్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరగనుంది.

# బంగళా ఖాళీ చేస్తారా? చేయించమంటారా?

## టిఎంసి నేత మొయిత్రాకు కేంద్రం నోటీసులు



**కోల్‌కతా, జనవరి 17:** తృణమూల్ కాంగ్రెస్ నాయకురాలు మహువా మొయిత్రాపై కేంద్రం సీరియస్ అయింది. ఆమె పార్లమెంట్ సభ్యత్వంపై వేటు పడడంతో ప్రభుత్వ బంగళాను ఖాళీ చేయాలంటూ పలుమార్లు నోటీసులు పంపినా ఎంపి పట్టించుకోకపోవడంతో మరో నోటీసు పంపింది. ప్రభుత్వం ఇచ్చిన బంగళాను మీ అంతట మీరు ఖాళీ చేస్తే మంచిది. లేదంటే బలవంతంగా ఖాళీ చేయించాల్సి ఉంటుందంటూ తాజా నోటీసుల్లో పేర్కొంది. వెంటనే ప్రభుత్వ బంగళాను ఖాళీ చేసి అప్పగించాలంటూ డైరెక్టరేట్ ఆఫ్ ఎస్టేట్స్ అధికారులు ఈ నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులపై మహువా ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఈ విషయంపై ఇప్పటికే హైకోర్టును ఆశ్రయించగా ప్రస్తుతానికి అదే బంగళాలో ఉండేందుకు అనుమతించాలంటూ అధికారులను రిక్వెస్ట్ చేసుకోవాలంటూ కోర్టు సూచించింది. తాజా నోటీసులపై మొయిత్రా మరోమారు హైకోర్టుకు వెళ్లింది. బెంగాల్‌కు చెందిన మహువా మొయిత్రా టిఎంసి టికెట్‌పై పార్లమెంట్‌కు ఎన్నికయ్యారు. అయితే పార్లమెంట్ సభ్యులకు ఇచ్చే లాగిన్ వివరాలను తన స్నేహితుడితో పంచుకుందని, లోక్‌సభలో పలుప్రశ్నలు అడిగేందుకుఆమె డబ్బులు తీసుకుందని ఆరోపణలు వచ్చాయి. ప్రాథమిక ఆధారాలు పరిశీలించిన పార్లమెంట్ ఈ విషయంపై విచారణకు ఓ కమిటీని నియ మించింది.

కమిటీ అందించిన రిపోర్టు ఆధారంగా మొయిత్రా కూడా ప్రస్తుతం ప్రభుత్వ బంగళాలోనే ఉంటున్నారు. అయితే ఆమె సభ్యత్వంపై వేటు పడటంతో వెంటనే ప్రభుత్వ బంగళాను ఖాళీ చేయాలని డైరెక్టరేట్ ఆఫ్ ఎస్టేట్స్ డిపార్ట్‌మెంట్ అధికారులు నోటీసులు జారీ చేశారు. పార్లమెంట్ సభ్యత్వంపై విధించిన సస్పెన్షన్ వేటుపై మొయిత్రా న్యాయ పోరాటం చేస్తున్నారు. ఈ క్రమంలో తాను అదే బంగళాలో ఉండేందుకు అనుమతించేలా ఆదేశించాలని తాజాగా మొయిత్రా ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు.

# ఇజ్రాయెల్‌లో ఉద్యోగాలకోసం రిక్రూట్‌మెంట్ డ్రైవ్

**జలంధర్,జనవరి 17:** ఇజ్రాయెల్‌లో ఉద్యోగాల రిక్రూట్‌మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. పలు రాష్ట్రాలకు చెందిన యువకులు పెద్ద సంఖ్యలో పోటెత్తారు. దేశంలో నిరుద్యోగ సమస్యపై వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బిజెపి పాలిత హర్యానాలో ఈ సంఘటన జరిగింది పాలస్తీనాకు చెందిన గాజాలోని హమాస్‌తో యుద్ధం నేపథ్యంలో ఇజ్రాయెల్‌లో కార్మికుల కొరత ఏర్పడింది. ఈ నేపథ్యంలో భారతీయులను కార్మికులుగా నియమించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం,ఇజ్రాయెల్ మధ్య ఒప్పందం జరిగింది.

కాగా, ఇజ్రాయెల్‌కు చెందిన అధికారులు హర్యానాలోని రోహతక్‌లో రిక్రూట్ మెంట్‌డ్రైవ్ నిర్వహిస్తున్నారు. నిర్మాణం, పెయిం టింగ్, వ్యవసాయం తదితర రంగాల్లో ఉద్యోగాల కోసం ఆరు రోజుల పాటు రిక్రూట్‌మెంట్ ప్రక్రియ కొనసాగనుంది. సుమారు పదివేలనుంచి 30వేల మంది కార్మికుల నియామకం జరగనున్నట్లు తెలు స్తుంది. ఇజ్రాయెల్‌లో పనికోసం ఎంపికైనవారికి రూ.1,34,000వరకు చెల్లించనున్నారు.

# ఫెడరల్ హౌసింగ్ స్కీం కొనసాగింపు!

## గుడ్‌న్యూస్ చెప్పిన కేంద్ర ప్రభుత్వం

**న్యూఢిల్లీ, జనవరి 17:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ మానసపుత్రిక పథకమైన ఫెడరల్ హౌసింగ్ స్కీంను కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఇందుకోసం వచ్చే నెలలో ప్రవేశపెట్టనున్న బడ్జెట్‌లో దీనిని పొడిగించడంతో పాటు లోకాస్ట్ హౌసింగ్ లోన్స్‌కు అందుబాటులో ఉన్న సబ్సిడీలను పెంచాలని భావిస్తోంది. సార్వత్రికలకు ముందు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి 1న మధ్యంత బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఇందులో తక్కువ ధర గృహాలకు కేటాయింపులను 15 శాతానికిని పైగా పెంచి ట్రిలియన్ రూపాయలకు పెంచనున్నట్లు దీనితో సంబంధం ఉన్న ముగ్గురు విశ్వసనీయ వ్యక్తుల ద్వారా తెలిసింది. 2023-24లో ఈ కేటాయింపులు 790 బిలియన్ రూపాయలుగా ఉండగా ఈ బడ్జెట్‌లో అవి ట్రిలియన్ రూపాయలకు చేరుకోనున్నాయి.

140కోట్లకు పైగా జనాబా ఉన్న భారత్‌లోని గ్రామీణ ప్రాంతాల్లో 2 కోట్ల గృహాలు, పట్టణ ప్రాంతాల్లో 15 లక్షల గృహాలకు పైగా తక్కువగా ఉన్నట్లు ప్రభుత్వం అంచనావేస్తోంది. 2030 నాటికి ఈ సంఖ్య రెండింతలు అవుతుందని అంచనా. ఈ యేడాది మే చివర్లో ఎన్నికలు ఎదుర్కోబోతున్న ప్రధాని మోడీ 2015లో అందరికి ఇళ్లు పథకాన్ని ప్రారంభించారు.



బుధవారం సిద్దిపేటలో మీడియాతో మాట్లాడుతున్న టిజెఎస్ అధ్యక్షుడు కోదండరాం

## ప్రాజెక్టులు కుంగడం కెసిఆర్ కుటుంబ అవినీతికి నిదర్శనం

### వేలకోట్ల రూపాయల ప్రజాధనం వృధా
### కెసిఆర్ కుటుంబం మూల్యం చెల్లించక తప్పదు
### టిజెఎస్ అధ్యక్షుడు ప్రొ॥ కోదండరాం

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** గత ప్రభుత్వం గొప్పలు చెబుతూ నిర్మించిన మేడిగడ్డ, అన్నారం ప్రాజెక్టులు వంద యేండ్లు ఉండాల్సినయి మూడున్నర యేండ్లకే ముచ్చటగా కుంగిపోవడం విడ్డూరంగా ఉందని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొ॥ కోదండరాం అన్నారు. బుధవారం ఆయన సిద్దిపేటలో విలేకరులతో మాట్లాడారు. మేడిగడ్డ, అన్నారం ప్రాజెక్టులు కుంగిపోవడం కెసిఆర్ కుటుంబ అవినీతికి నిదర్శనమని వేలాది కోట్ల రూపాయల ప్రజాధనం వృధా అయ్యిందన్నారు. కెసిఆర్ కుటుంబం మూల్యం చెల్లింక తప్పదన్నారు. సిద్దిపేట జిల్లాలో నిర్మించిన ప్రాజెక్టుల భూ నిర్వాసితుల సమస్యలు పరిష్కరించలేదన్నారు. మల్లన్నసాగర్ 50 టిఎంసిలకు నిర్మింపజేస్తే ఆ రోజుల్లో ఇంజనీర్లు, ఉద్యమకారులు, జాతీయ సంస్థకు చెందిన భూగర్భ శాస్త్రజ్ఞులు వ్యతిరేకించారని ఆప్రాంతంలో పగుళ్లు ఉన్నాయని చెప్పారని గుర్తు చేశారు. అయినప్పటికి కెసిఆర్ పట్టించుకోలేదన్నారు. భవిష్యత్‌లో ఏదైనా విపత్తు జరిగితే ప్రజలు భారీ మూల్యం చెల్లించాల్సి వస్తుందని అందుకు కారణం కెసిఆర్ కుటుంబమేనని తెలిపారు. ప్రాజెక్టుల పేరుతో చేసినటువంటి దోపిడీని క్షుణంగా పరిశీలించి చట్టబద్దమైన చర్యలు తీసుకోవాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులపై విచారణ జరిపించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. త్వరలోనే విచారణ ప్రారంభించే అవకాశం ఉందన్నారు. పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీకి మద్దతు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎంపి ఎన్నికల్లో టిజెఎస్‌కు సీట్ల అనే విషయంపై చర్చించలేదన్నారు. ఈ సందర్భంగా పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని విశ్రాంత ఉద్యోగులు వినతి పత్రం అందజేశారు. అంతకు ముందు కోదండరాంకు తెలంగాణ ఉద్యమ నాయకులు, పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకులు, తెలంగాణ జన సమితి నాయకులు ఏ.బాపురావు, సూపర్ ప్రవీణ్, స్వామి, కాంగ్రెస్ నాయకులు బొమ్మల యాదగిరి, ప్రవీణ్‌కుమార్, మల్లారెడ్డి, అశోక్‌కుమార్, మధుసూదన్‌రెడ్డి, సిపిఐ నాయకులు బన్సీలాల్, ఎస్సీ నాయకులు బైరి వెంకటేశం పాల్గొన్నారు.

## రాముడికి కాంగ్రెస్ వ్యతిరేకం కాదు
## రాజకీయాల్లోకి దేవుడిని లాగడమే వ్యతిరేకం

### ఓట్ల కోసం అయోధ్యలో గుడికట్టారు: వి.హనుమంతరావు

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** 'రాముడు అందరివాడు...దేవుడి మీదా అందరికీ భక్తి వుంటది.. ఎవరికి వీలైనప్పుడు వారు దర్శనంకు పోతారు... నువ్వు(మోడీ) పిలిచినప్పుడే రావాలా మాకు వీలైనప్పుడు పోతాం.. ఇవ్వాలో రేపో పోతాం' అంటూ మాజీ రాజ్యసభ సభ్యుడు పిసిసి మాజీ అధ్యక్షుడు వి.హనుమం తరావు అన్నారు. బుధవారం గాంధీభవన్‌లో విలేఖరులతో మాట్లాడుతూ బిజెపికి రాముడి మీద ప్రేమలేదు, హిందు ఓట్ల మీదనే ప్రేమ అని ఆయన ఆరోపించారు. రాముడికి కాంగ్రెస్ వ్యతిరేకమని బిజెపి అసత్య ప్రచారం చేస్తోందని విహెచ్ మండిపడ్డారు. రాముడికి, రామమందిరానికి కాంగ్రెస్ వ్యతిరేకం కాదు, రాజకీయాల్లోకి దేవుడిని లాగడం ఓట్లు సంపాదించుకోవాలని బిజెపి చూడటమే వ్యతిరేకిస్తున్నదని ఆయన ప్రకటించారు. దేశంలో పేదలు మరింత పేదలై వారి జీతాలు అతలాకతలం అవుతుంటే 25కోట్ల పేదలను ధనికులను చేశానని ప్రధాన మంత్రి నరేంద్రమోడి స్వోత్కర్షలు చెప్పుకోవడం నవ్వాలో ఏడ్వాలో తెలియని పరిస్థితి దాపురించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ చలవతో అంబానీ మించి ఆధాని ఆస్తిపరుడైనాడని విమర్శించారు.

**తమ్మినేనిని పరామర్శించిన విహెచ్:** సిపిఎం తెలంగాణ కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను వి.హనుమంతరావు పరామర్శించారు. వీరభద్రం ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. డాక్టర్లు నిన్నటికంటే మెరుగ్గా వుందని చెప్పారన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. బిపి కూడా తగ్గిందని త్వరలోనే కోలుకుంటావని వీరభద్రంకు స్వాంతనం కలిగించారు.

## హైకోర్టు తరలింపు ఏకపక్షం కాదు

### మెజారిటీ సభ్యుల అభిప్రాయం మేరకే నిర్ణయం
### మెట్రో కనెక్టివిటి కల్పించాలి: హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె నాగేశ్వరరావు

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** హైకోర్టును బుద్వేలకు తరలింపు అనేది ఏకపక్షంగా తీసుకున్న నిర్ణయంకాదని, సీనియర్ న్యాయవాదుల అభిప్రాయాలు, అన్నీ ఆలోచించే ప్రధాన న్యాయ మూర్తి నిర్ణయం తీసుకున్నారని హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పల్లె నాగేశ్వరరావు సమర్ధించారు. ప్రస్తుత పరిస్థితుల్లో రాజేంద్రనగర్‌లో 100 ఎకరాలను ఉన్నత న్యాయ స్థానానికి కేటాయించడం అనేది అసాధారణ విషయమన్నారు. గతంలో హైకోర్టుకు కేటాయించిన భూములను వేలం వేసి అమ్మివేశారని చెప్పారు. బుధవారం ఆయన వార్త ప్రతినిధితో మాట్లాడారు. విశాలమైన ప్రాంగణంలో కోర్టులు, నివాస సముదాయాలు, ఆడిటోరియంలు, ఆట స్థలాలు, న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు కేటాయించడంతో లా సిటీగా మారుతుందన్నారు. నగరంలోని ఉప్పల్, పటాన్‌చెరువు, కోఠీ, బొల్లారం (అల్వాల్), కూకట్‌పల్లి నుంచి మెట్రో సౌకర్యం కల్పిస్తే న్యాయవాదులు ఇతర కోర్టులకు కూడా మెట్రోలో సులభంగా వెళ్లే అవకాశం ఉందన్నారు. ఈ విషయమై ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తీసుకువెళతామని నాగేశ్వరరావు వెల్లడించారు.

ప్రస్తుతం బొల్లారం నుంచి హైకోర్టుకు రావడానికి బస్సులో కనీసం గంటన్నర అవుతుందని గుర్తు చేశారు. మెట్రో కనెక్టివిటి కల్పించి రాయితీపై పాసులు కల్పిస్తే ఇంకా మంచిదన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో తరలింపును వ్యతిరేకిస్తే భవిష్యత్తులో ఔటర్ రింగురోడ్డు లోపల 100 ఎకరాలు దొరకడం అసాధ్యమన్నారు.

## దేవాలయ ఉత్సవ కమిటీల నియామకాలు

### న్యాయస్థానం ఆదేశాల అమలుకు మంత్రి కొండా ఆదేశం
### ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయంతో ప్రారంభం

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని దేవాలయాల్లో ఉత్సవ కమిటీల నియామకానికి మార్గం సుగమమైంది. ఈ కమిటీల నియామకానికి సంబంధించి గతంలో న్యాయస్థానం జారీ చేసిన ఆదేశాల అమలుకు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పట్టుబట్టడంతో అధికారులు ఆగమేఘాల మీద ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 250కి పైగా ఆలయాల్లో ఏటా ఉత్సవాలు జరుగుతాయి. వీటి నిర్వహణకు ప్రభుత్వం స్థానికులతో కమిటీలను ఏర్పాటు చేస్తుంది. అయితే, గతంలో ఓ కమిటీ వ్యవహారం న్యాయస్థానానికి చేరడంతో మొత్తానికి బ్రేకులు పడ్డాయి. అప్పటి నుంచి ఆలయ అధికారులే ఉత్సవ పెద్దలుగా వ్యవహరిస్తున్నారు. ఆ తరువాత 2022లో గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను న్యాయస్థానం ఎత్తివేసినప్పటికీ అధికారులు ఆ అంశాన్ని పట్టించుకోలేదు. వరంగల్‌జిల్లా ఐనవోలులోని మల్లికార్జునస్వామి ఉత్సవాల నేపథ్యంలో కమిటీని నియమించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు మంత్రి కొండాను కోరారు. దీంతో స్పందించిన మంత్రి ఆలయ కమిటీల నియామకానికి ఉన్న ప్రతిబంధకాలపై నివేదిక ఇవ్వాల్సిందిగా అధికారులను ఆదేశించడంతో మధ్యంతర ఉత్తర్వుల తొలగింపు వ్యవహారం వెలుగు చూసింది. ముందుగా మల్లికార్జున స్వామి ఉత్సవాల దృష్ట్యా గత శుక్రవారం 15 మందితో కమిటీని నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఒక ఆలయానికి కమిటీని నియమించిన పక్షంలో మిగతా ఆలయాల నియామకాలకు మార్గం సుగమం అవుతుందని ప్రభుత్వం భావించింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దేవాలయాలకు కమిటీలు వేసేందుకు ప్రజాప్రతి నిధుల ద్వారా ఆయా సభ్యుల ప్రతిపాదనలను ప్రభుత్వం రప్పించుకుంటోంది. నియోజకవర్గాల వారీగా దేవాలయాలను గుర్తించి ఈనెలాఖరులోగా కమిటీల నియామకానికి అధికారులు సిద్ధమవుతున్నారు.

## హైదరాబాద్‌లో నేటి నుండి వింగ్స్ ఇండియా
### కొత్త తరం విమానాల ప్రదర్శన

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త :** హైదరాబాద్‌లో వింగ్స్ ఇండియా-2024 పేరిట విమానాల ప్రదర్శన జరగనుంది. ఈ ప్రదర్శన ఈ నెల 18 నుండి 21 తేదీ వరకూ బేగంపేట్ విమానాశ్రయంలో నిర్వహించబడుతుందని భారత ప్రభుత్వ పౌర విమానయాన మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటనలో వింగ్స్ ఇండియా ఈ వెంటన్‌ను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలిపింది. వివిధ తయారీదారులు, అనుబంధ విమానయాన సేవలు, అనుబంధ విభాగాలు, పరిశ్రమలు, పర్యాటక రంగాలకు చెందిన కొన్ని కొత్త తరం విమానాల ప్రదర్శనతో పాటు, వివిధ దేశాలు, ఇతరఉన్నతస్థాయి కంపెనీలతో ఈ ఏడాది ఈ ఈవెంటన్‌ను పెద్ద ఎత్తున నిర్వహి స్తున్నట్లు వెల్లడించింది. ఈ విమానాల ప్రదర్శన కార్యక్రమానికి చివరి రెండు రోజుల్లో దాదాపు లక్ష మందికి పైగాసందర్శకులువచ్చేఅవకాశముందని పేర్కొంది.

### పేరుకుపోయిన నిలువలు అమ్ముకునేందుకే
# పాలిస్టర్ పరిశ్రమ బంద్

**సిరిసిల్ల బ్యూరో, జనవరి 17, ప్రభాతవార్త:** మార్కెట్‌లో నెలకొన్న మాంద్యం కారణంగా పాలిస్టర్ వస్త్ర పరిశ్రమను బంద్ చేస్తున్నట్లు యజమానులు ప్రకటించారు. సిరిసిల్లలో గత మూడు రోజులుగా పాలిస్టర్ మరమగ్గాలు బంద్ చేశారు. దీంతో వస్త్ర పరిశ్రమపై ఆధారపడిన నేత కార్మికుల ఉపాదిపై దెబ్బపడుతుందని ఆందోళన వ్యక్తమవుతున్న క్రమంలో పాలిస్టర్ యజమానులు తాము కేవలం పేరుకుపోయిన నిలువలు అమ్ముకునేందుకే బంద్ చేస్తున్నామని త్వరలో పరిశ్రమ యథావిధిగా పని చేస్తుందని తెలుపడం ప్రాధాన్యతను సంతరించుకుంది. వేలాది నేత కార్మిక కుటుంబాలు వస్త్ర పరిశ్రమనే నమ్ముకుని జీవనం కొనసాగిస్తున్నాయి. ప్రభుత్వం మారడంతో వస్త్రపరిశ్రమపై కూడా రాజకీయం మొదలు కావడం చర్చనీయంశంగా మారింది. మొదట పాలిస్టర్ యజమానులు మాంద్యం కారణంగా మార్కెట్‌లో ఉత్పత్తి చేసిన గుడ్డకు డిమాండ్ లేదని గోదాముల్లో నిలువలు పేరుకుపోయాయని చెప్పి మరమగ్గాలను బంద్ చేస్తున్నట్లు యజమానులు ప్రకటించారు. అలాగే బతుకమ్మ చీరల బకాయిలు కూడా 200 కోట్లకు పైగా ప్రభుత్వం నుంచి రావాల్సిఉండడంతో యజమానులు ఆందోళన చెందుతున్నారు. అలాగే కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు కేవలం కొంతమంది పెద్ద వ్యాపారుల చేతిలోనే బతుకమ్మచీరల ఆర్డర్ నడుస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఈసారి ప్రభుత్వ ఆర్డర్‌లు ఈ యజమానులకు ఇచ్చే అవకాశం లేకపోవడంతోనే పరిశ్రమను బంద్ చేయించారనే ఆరోపణలు వస్తున్నాయి. పరిశ్రమ బంద్ చేసిన మూడు రోజుల తరువాత విమర్శలు రావడంతో తిరిగి యజమానులు త్వరలో పరిశ్రమ నడుస్తుందని ప్రకటించారు. పాలిస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు మండల సత్యం బుధవారం మాట్లాడుతూ పేరుకుపోయిన నిలువలను అమ్ముకునేందుకు పరిశ్రమను బంద్ చేసినట్లు తెలిపారు. ఇందులో ఎలాంటి రాజకీయాలు లేవని తెలిపారు. దేశంలోనే పాలిస్టర్ పరిశ్రమలో మాంద్యం నెలకొందన్నారు. కేవలం ఉత్పత్తులు పేరుకుపోయిన సందర్భంలో అమ్ముకోవడం కోసం బంద్ చేసినట్లు తెలిపారు. బంద్‌తో కొంత రేటు పెరిగిందన్నారు. పేరుకు పోయిన నిలువలు అమ్ముకుని తిరిగిప్రారంభిస్తామని ప్రభుత్వ ఆర్డర్‌లు కూడా ఇవ్వడానికి సిద్దంగా ఉన్నారని ఆయన తెలిపారు. రెండు, మూడు రోజుల్లో పరిశ్రమ ప్రారంభమవుతుందని తెలిపారు.


మరమగ్గాలు

## నేటి నుండి 2024-25 బడ్జెట్‌పై శాఖాల వారీ చర్చలు

### 18న మంత్రులు నాగేశ్వరావు, శ్రీనివాసరెడ్డితో సమీక్షలు

**హైదరాబాద్, జనవరి 17ప్రభాతవార్త:** వచ్చే 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తెలంగాణ వార్షిక అంచనా బడ్జెట్ రూపకల్పనకు ఇప్పటికే కసరత్తు ప్రారంభమైంది. ఇందులో భాగంగా ఏమేరకు నిధుల అవసరం ఉంటుందనే దానిపై వివిధ ప్రభుత్వ శాఖల నుండి ఈ నెల 11వ తేదీ నాటికి ఆర్థిక శాఖకు ప్రతిపాదనలు అందాయి. ఈ నేపథ్యంలో వీటిపై ఈ నెల 18వ తేదీ నుండి 27వ తేదీ వరకూ ఆర్థిక శాఖ అధికారులు సంబంధిత శాఖలో సమీక్షలు నిర్వహించనున్నారు. ఈ సమీక్షల్లో ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కూడా పాల్గొంటారు. రోజుకు ఇద్దరుమంత్రులకు సంబంధించిన శాఖలతో సమావేశం జరగనుంది. 18న తమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డికి సంబంధించి శాఖలు, 19న దనసరి అనసూయ, దామోదర రాజానర్సింహా, 20న కోమటిరెడ్డి వెంకటరెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నిర్వహిస్తున్న శాఖల ప్రతిపాదనలపై సమీక్షలు జరగనున్నాయి. అలాగే 22వ తేదీన నలమద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కొండాసురేఖకు చెందిన శాఖలు, 23న జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్ శాఖలకు సంబంధించి సమీక్ష నిర్వహిస్తారు. ఇక ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి వద్ద ఉన్నశాఖకు సంబంధించిన సమావేశాలు 24, 25, 27 తేదీల్లో రోజుకు నాలుగు శాఖలకు చొప్పున ప్రతిపాదనలపై చర్చించనున్నారు.

## సాగర్ డ్యామ్ నిర్వహణ భద్రత పగ్గాలు కెఆర్ఎంబికి ఇవ్వండి

### సిఆర్‌పిఎఫ్ పర్యవేక్షణకు ఏపి, తెలంగాణ సమ్మతి: కేంద్ర జల్‌శక్తిశాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** ఎన్ఎస్‌పి నిర్వహణ భద్రతా పగ్గాలు కృష్ణానది యాజమాన్య బోర్డుకు అప్పగించాలని కేంద్రజల్‌శక్తి కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ ఆదేశించారు. నాగార్జున సాగర్ నీటి పంపకాలపై ఇటీవల జరిగిన వివాదంతో బుధవారం కేంద్రజల్‌శక్తి కార్యదర్శి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర అధికారులతో వర్చువల్ సమీక్షా సమావేశం జరిపారు. అయితే తెలంగాణ అధికారులు మాత్రం నాగార్జున సాగర్ భద్రతను సిఆర్‌పిఎఫ్ పర్యవేక్షన కొనసాగించడానికి సమ్మతి తెలిపింది. నాగార్జునసాగర్ డ్యామ్ రోజువారి నిర్వహణ, విద్యుత్ ప్రాజెక్టులు, అవుట్‌లెట్స్, సాంకేతిక పరిమితులపై నిర్ణయం తీసుకోవడానికి కెఆర్ఎంబికి అప్పగించాలని దేబశ్రీ ముఖర్జీ తెలిపారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్వహణ బాధ్యతలు ఇప్పటి వరకు తెలంగాణకు వుండేవి దీనిని వదులు కోవడానికి ఇక్కడి పాలకులు సంసిద్దంగా లేకపోవడంతో ఏ నిర్ణయం తీసుకోకుండా అసందిగ్దంగా సమావేశం ముగిసింది. నవంబర్30 తేదిన శాసనసభ ఎన్నికల నిర్వహణలో తెలంగాణ పోలీసులు వుండగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమ పరిధిలోని 13 గేట్లను తామే ఆపరేట్ చేసుకుంటామని నాగర్జునసాగర్‌పైకి ఏపి పోలీసులనుపంపి స్వాధీనం చేసుకొంది. దీనితో ఇరు రాష్ట్రాల మధ వివాదం చెలరేగింది. తమ పరిధిలో ఉన్న ప్రాజెక్టును మాకు నిర్వహణకు అప్పగించాలని ఈ సమావేశంలో కేంద్రజల్‌శక్తి దేబశ్రీముఖర్జీన తెలంగాణ అధికారులుకోరారు. ఏపి పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం ఎన్ఎస్‌పి నిర్వహణ అజమాయిషీ తెలంగాణదీ మాత్రమే అని ఆర్టికల్ 3 విభజన చట్టంను వుల్లంఘించడం తగదని జల్‌శక్తి అధికారులకు తెలంగాణ అధికారులు వివరించారు. కేంద్రంసూచించినట్లు 28నవంబర్ 2023 కు ముందువున్న పరిస్థితి కొనసాగించాలని చూడాలని వారు కోరుతున్నారు. డ్యామ్ పూర్తిగా అప్పగిస్తే గేట్ల నిర్వహణ మరమ్మతులు చూసుకుంటామని తెలంగాణ విన్నవించింది. ఏపి వైపు నిర్వహణ చేయలేకపోతున్నామని వారు వివరించారు.

## మీ ముంగిటికే వాతావరణ సమాచారం

### హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారి డాక్టర్ నాగరత్న

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** రైతులు, ప్రజల ముంగిటకే వాతావరణ సమాచారాన్ని భారత వాతావరణ శాఖ అందించడం ప్రారంభించింది. ఏడాది పాటు జరిగే భారత వాతావరణ విభాగం 150వ వార్షికోత్సవాలు ఈ నెల 15వ తేదీ నుండి ప్రారంభమైన నేపథ్యంలో అప్పటి నుంది ఊరూరుకూ వాతావరణ సమాచారాన్ని అందిస్తుంది. దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లోని వారందరికీ వాతావరణ సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించేలా హర్ హర్ మౌసం, హర్ ఘర్ మౌసం పేరుతో ప్రత్యేకించి యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. తాజాగా హైదరాబాద్ వాతావరణ కేంద్రంలో ఈయాప్‌ను విడుదల చేసినట్లు కేంద్రం అధికారి డాక్టర్ నాగరత్న వెల్లడించారు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్‌తో పాటు, 11 భాషల్లో ఈ సమా చారం అందనుందని చెప్పారు. వాతావరణంలో వచ్చే మార్పులు, భూకంపాలు, తుపానులు, భారీ వర్షాలు, వరదలు, తుఫాన్లకు సంబంధించిన సమాచారం ముందుగానే తెలిసే వీలుండటంతో ప్రజలు ముఖ్యంగా రైతులు అప్రమత్తం అయ్యేందుకు దోహదపడుతుందన్నారు. అదేవిధంగా వాతావరణ సూచనలను మండలాల స్థాయి నుండి గ్రామాలకు తీసుకెళ్లడం సాధ్యమైందని తెలిపారు. పంచాయితీ స్థాయి వాతావరణ సేవల ద్వారా దేశంలోని ప్రతీ గ్రామంలో కనీసం ఐదుగురు రైతులతో అనుసంధానం కావాలనే లక్ష్యంతో ఈ సౌకర్యాన్ని తీసుకొస్తున్నామని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారి డాక్టర్ నాగరత్న వెల్లడించారు.

## మహిళా రైతులకు పిఎం కిసాన్ సాయం రూ.12 వేలకు పెంపు!

### మిగిలిన వారికి రూ.8 వేలు చేసే ఆలోచనలో కేంద్రం

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** దేశంలోని మహిళా రైతులకు సంబంధించి కేంద్రప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోబోతోంది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకాన్ని ఇప్పటికే దేశ వ్యాప్తంగా కేంద్రం అమలు చేస్తోంది. ఈ పథకం కింద అర్హులైన రైతులకు ఏడాదికి వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం 6 వేల రూపాయల రూపాయలను మూడు విడతలుగా వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేస్తోంది. అయితే త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం ద్వారా రైతులకు అందించే ఆర్థిక సాయాన్ని ప్రత్యేకంగా మహిళా రైతులకు రెట్టింపు చేసే ఆలోచన చేస్తున్నట్లు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికార వర్గాల ద్వారా తెలియవచ్చింది. ఈ లెక్కన అర్హులైన మహిళా రైతులకు ఏడాదికి 12 వేల రూపాయలకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజనపథకం ఆర్థిక సహాయాన్ని పెంచాలని దాదాపు ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో దీనికి సంబంధించి ఫిబ్రవరి 1వ తేదీన కేంద్రంప్రవేశపెట్టనున్న 2024-25 మధ్యంతర బడ్జెట్‌లో ప్రకటించే అవకాశాలు ఉన్నట్లు వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇందుకు గాను ప్రభుత్వానికి అదనంగా 12వేల కోట్ల రూపాయలు ఖర్చు పెరగనుందని బడ్జెట్ అంచనాల్లో పేర్కొన్నట్లు సమాచారం. ఇదే సమయంలో పిఎం కిసాన్ కింద ప్రస్తుతం అందిస్తున్న 6వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మిగిలిన రైతులకు మరో2 వేల రూపాయలు పెంచి రూ.8వేలు చేసే అవకాశాలు ఉన్నట్లు తెలియవచ్చింది. దీన్నికూడా వచ్చే కొత్త బడ్జెట్‌లో వెల్లడించేవీలుందని కేంద్రఆర్థిక మంత్రిత్వశాఖ సీనియర్ కార్యదర్శి ఒకరు వెల్లడించారు.

## తెలంగాణ వర్సిటీల్లో వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లు

### స్థలం కోసం రాష్ట్రానికి కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ లేఖ

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** తెలంగాణలోని వివిధ విశ్వవిద్యాలయాల్లో వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ ఉమెన్ హాస్టళ్ల ప్రారంభంతో యూనివర్సిటీ క్యాంపస్‌ల్లో వర్కింగ్ ఉమెన్‌లకు మెస్‌సౌకర్యంతో పాటు, వసతి కూడా లభించనుంది. ఈ మేరకు దీనికి సంబంధించి కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకించి విశ్వవిద్యాలయ అధిపతులకు బుధవారంలేఖ రాసింది. యూనివర్సిటీల్లో వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లను ఏర్పాటు చేసేందుకు అవసరమైన స్థలాన్ని కేటాయించాలని ఆ లేఖలో సూచించింది.

పది రోజుల్లో స్థలాన్ని లేక భవనాల సమచారాన్ని సమర్పించాలని పేర్కొంది. హాస్టళ్ల నిర్వహణ బాధ్యతలను కేంద్రం చూసుకుంటుందని స్పష్టం చేసింది. శ్రామిక శక్తితో పాటు, సైన్స్, టెక్నాలజీ ఇంజనీరింగ్, మ్యాథ్స్ (ఎస్‌టిఇఎమ్) విద్యలో ప్రవేశించేందుకు పెరుగుతున్న మహిళల అవసరాలను తీర్చే లక్ష్యంతో విశ్వవిద్యాలయాల్లో వర్కింగ్ ఉమెన్ హాస్టళ్లను స్థాపించేందుకు మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రత్యేక చొరవతో ముందుకు వచ్చినట్లు ఒక ప్రకటలో వెల్లడించింది.

దేశ వ్యాప్తంగా యూనివర్సిటీల్లో 43శాతంమంది మహిళలు గ్రాడ్యు యేట్లుగా ఉన్నారు. అలాగే మహిళా శ్రామిక భాగ స్వామ్యం 23.3 శాతం నుండి 37 శాతానికి పెరిగింది. ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల నుండి మహిళలు, బాలికలు టైర్-1మరియు మెట్రో నగరాలకు మెరుగైన విద్య, ఉపాధి అవకాశాల లభ్యత కోసం వస్తుండటంతో, అటువంటి వారికి సురక్షితమైన, తక్కువ ధరల్లో వసతి అవసరం ఉందని మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ గుర్తించింది.

## నేటి నుండి మొలాసిస్ ఎగుమతులపై 50 శాతం పన్ను

### నోటిఫికేషన్ విడుదల చేసిన ఆర్థిక మంత్రిత్వ శాఖ

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** దేశంలో చెరుకు పంట దిగుబడి తగ్గుతుందనే అంచనాలతో కేంద్రం ముందస్తు చర్యలు చేపట్టింది. ఇదే సమయంలో ఇథనాల్ ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు మొలాసిస్ ఎగుమతులపై 50 శాతం పన్ను విధిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇది వెంటనే 18వ తేదీ నుండి అమల్లోకి వస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ మేరకు నోటిఫికేషన్‌ను కూడా విడుదల చేసింది. పెట్రోల్‌లో ఇథనాల్ కలిపేందుకు కేంద్రం నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకునేందుకు మొలాసిస్‌పై 50 శాతం ఎగుమతి సుంకాన్ని విధించినట్లు వెల్లడించింది. ఈ ఏడాది పెట్రోల్‌లో 15 శాతం ఇథనాల్ కలపాలని కేంద్రం ఇప్పటికే లక్ష్యంగా పెట్టుకుంది. తద్వారా చమురు దిగుమతుల బిల్లు తగ్గుతుందని చెబుతోంది. కాగా గత ఏడాది చెరుకు ఉత్పత్తి 37.3 మిలియన్ టన్నులు జరిగింది. అయితే వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రస్తుత సీజన్‌లో 32.2 నుండి 33 మిలియన్ టన్నులు మాత్రమే చెరుకు దిగుబడి అవుతుందని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అంచనా వేస్తోంది. మరోపక్క ముడి, శుద్ధి చేసిన వంట నూనెలపై దిగుమతి సుంకం తగ్గింపు 2025 మార్చి 31 వరకూ వర్తిస్తుందని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ మరో నోటిఫికేషన్‌లో పేర్కొంది. దేశంలో వంట నూనెల ధరలను అదుపులో ఉంచేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది.

## గవర్నర్ ట్విటర్ ఖాతా హ్యాక్
### పోలీసులకు ఫిర్యాదు

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్లు రెచ్చిపోసాగారు. ఇప్పటికే అనేక మంది సెలబ్రటీల సోషల్ మీడియా ఖాతాలను హ్యాక్ చేసి అడ్డగోలు పోస్టులతో గందరగోళం సృష్టిస్తున్న సైబర్ నేరగాళ్లు తాజాగా గవర్నర్ తమిళిసై ట్విటర్ ఖాతా ఎక్స్‌ను హ్యాక్ చేశారు. గవర్నర్ ట్విటర్ ఎక్స్ ఖాతాను హ్యాక్ చేయడంతో పాటు పాస్ వర్డ్‌ను కూడా మార్చివేశారు. ఈ విషయాన్ని గుర్తించిన గవర్నర్ వెంటనే రాజ్ భవన్ అధికారులకు సమాచారం అందించగా వారు సైబర్ నేరగాళ్లకు ఫిర్యాదు చేశారు. గవర్నర్ ట్విటర్ ఖాతా ఎక్స్‌ను హ్యాక్ చేయడంతో పాటు ఆమె ఖాతాతో సంబంధం లేని పోస్టింగులు వుంచిన ట్లు తేలింది. దీనిపై సైబర్ నేరగాళ్ల విచారణ చేయసాగారు.

## బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత సోషల్ మీడియా అకౌంట్లు హ్యాక్

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత సోషల్ మీడియా అకౌంట్లు హాక్ అయ్యాయి. ఈ విషయాన్ని కవిత సామాజిక మాధ్యమాల వేదికగా బుధవారం వివరించడంతో పాటు దీనిపై డిజిపి రవి గుప్తాతో పాటు సైబర్ పోలీసులకు ఎక్స్ వేదికగా ఫిర్యాదు చేశారు. తన ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ ఖాతాలు హ్యాక్ అయ్యాయని ఆమె తన ఫిర్యాదులో తెలిపారు. మంగళవారంరాత్రి నుంచి బుధవారం ఉదయం 11గంటల వరకు వరుసగా కొందరు హ్యాకింగ్‌కు యత్నించారని ఆమె వివరించారు. ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో సంబంధంలేని ఒవీడియోను చూసిన తరువాత కవిత అప్రమత్తమై ఎక్స్‌వేదికగా డిజిపితో పాటు సైబర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తన సోషల్ మీడియాఖాతాలు పునరుద్దరించే ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఆమె తెలిపారు.

## 20న పాస్‌పోర్టు అదాలత్
### సికింద్రాబాద్ ఆర్‌పివో స్నేహజ వెల్లడి

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** ఈనెల 20న పాస్‌పోర్టు అదాలత్ నిర్వహించనున్నట్లు సికింద్రాబాద్ ఆర్‌పివో స్నేహజ ఓ ప్రకటనలో తెలిపారు. సికింద్రాబాద్ ప్రాంతీయ కార్యాలయం అవరణలో అదాలత్ జరగనున్నట్లు చెప్పారు. వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుదారులు నేరుగా సంప్రదించవచ్చునన్నారు. శనివారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నాం 12గంటలవరకు ఈకార్యక్రమంలో ఉంటుందని దరఖాస్తుదారులు ఒరిజినల్ పత్రాలతో హాజరుకావాలని సూచించారు.

## హైకోర్టులో కంప్యూటర్ ఆపరేటర్ పోస్టులకు 22, 23 తేదీలలో సర్టిఫికెట్ వెరిఫికేషన్

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** హైకోర్టులో భర్తీ చేయనున్న కంప్యూటర్ ఆపరేటర్ పోస్టులకు ఈ నెల 22 , 23 తేదీలలో సర్టిఫికే షన్ వెరిఫికేషన్ ఉంటుంది. ఈ మేరకు సంబంధిత అభ్యర్థులకు హైకోర్టు నుంచి కాల్ లెటర్లు పంపారు. హైకోర్టు ప్రాంగణంలో సి బ్లాక్ లోని రెండో అంతస్తులో ఉన్న రిక్రూట్‌మెంట్ సెల్ కార్యాలయంలో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు వెరిఫికేషన్ ఉంటుందని, తమ ఒరిజినల్ ధృవపత్రాలతో హాజరు కావాలని హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ కోరారు. తమ అసలైన ధృవపత్రాలను సమర్పించని వారిని ఓరల్ ఇంటర్వ్యూలకు పిలవడం జంగదని కూడా రిజిస్ట్రార్ పేర్కొన్నారు. ఇంకా అదనపు సమాచారం కోసం హైకోర్టు హెల్ప్‌డెస్క్ 040-23688394, రిక్రూట్‌మెంట్ సెల్ 040-23688 320 నంబర్లను సంప్రదించవచ్చని సూచించారు. ఉన్నత న్యాయస్థానం వెబ్‌సైట్‌ను కూడా సంప్రదించాలని కోరారు.

## ఎమ్మెల్సీ ఇవ్వకపోయినా పార్టీకి విధేయుడినే: అద్దంకి దయాకర్

**హైదరాబాద్, జనవరి17, ప్రభాతవార్త:** ఎమ్మెల్సీ టికెట్ ఆశించిన మాట వాస్తవమే, ఎమ్మెల్సీ టికెట్ రాకపోయినా పార్టీకి విధేయుడిగా వుంటూ రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేసేందుకు సామాన్య కార్యకర్తగా ఉంటానని కాంగ్రెస్ పార్టీ నాయకుడు అద్దంకి దయాకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర పార్టీ నాయకత్వం నా పట్ల ఎంతో సానుకూలంగా వున్నారని నా పనితీరుకు అనుగుణంగా అవకాశం కల్పిస్తారని ఆయన తెలిపారు. ఎమ్మెల్సీ కంటే మంచి పదవి రావొచ్చని భావిస్తున్నాను అని ఆయన అన్నారు. నాపట్ల మీడియాలో వస్తున్న వార్తలు అభిమానులు నమ్మొద్దని ఆయన తెలిపారు.

# పామేడులో హోరెత్తిన తుపాకుల మోత

**మూడు బేస్ క్యాంపులపై మావోయిస్టుల ముప్పేట దాడి**

**రాకెట్ లాంచర్లతో బాంబుల వర్షం**

**దీటుగా ఎదుర్కొన్న భద్రతా బలగాలు**

**9 మంది సీఆర్పీఎఫ్ జవాన్లకు గాయాలు**

**ఎవరిని అనుమతించవద్దని పోలీసు అధికారుల ఆదేశాలు**







పామేడు ప్రధాన రహదారిపై చెట్టు నరికి సరిహద్దును దిగ్బంధం చేసిన దృశ్యం, పేలని రాకెట్ లాంచర్ బాంబులు

**చర్ల, ప్రభాతవార్త:** తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన పామేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని ధర్మారంలోని చింతవాగు పక్కన నూతనంగా నిర్మిస్తున్న బేస్ క్యాంపుకు వ్యతిరేకంగా మావోయిస్టులు మంగళవారం రాత్రి రాకెట్ లాంచర్‌లతో విరుచుకుపడ్డారు. చింతవాగు సమీపంలో ఉన్న బేస్ క్యాంపుపై పామేడు పోలీసు స్టేషన్‌పై (మూడు క్యాంపులపై) మావోయిస్టులు ఏకకాలంలో ముప్పేట దాడికి దిగారు. సాయంత్రం 7 గంటలకు కాల్పులకు తెగబడ్డ మావోయిస్టులు తెల్లవారు జామున ఐదు గంటల వరకు కాల్పులు జరిపారు. ఈ కాల్పులతో అటవీ ప్రాంతం దద్దరిల్లింది. ఎటు నుండి బాంబు వస్తున్నాయో తెలియక పామేడుతో పాటు ధర్మారం పరిసర ప్రాంత గ్రామాల ప్రజలు రాత్రంతా బిక్కు బిక్కుమంటూ కాలం గడిపారు. మావోయిస్టులు బేస్ క్యాంపులే లక్ష్యంగా చేసుకుని దాడికి దిగారు. మొదట పామేడు రహదారిపై చెట్టు నరికి రహదారికి ఆటంకం కలిగించారు. మూడు బేస్ క్యాంపులే లక్ష్యంగా చేసుకుని నాలుగు వైపులా చుట్టుముట్టి కాల్పులకు దిగారు. మావోల ముప్పేట దాడికి అప్రమత్తం అయిన భద్రతా బలగాలు విధిగా వారిపై కాల్పులు జరిపారు. రాత్రి సమయం కావడంతో మావోయిస్టులు మాటు వేసిన ప్రాంతాలను తెలుసుకునేందుకు పారా లైట్‌లను ఉపయోగించి వారిని లక్ష్యంగా చేసుకుని కాల్పులు జరిపారు. ఛత్తీస్‌ఘడ్‌లోని పామేడు పోలీసు స్టేషన్ పరిధిలో రెండు బేస్ క్యాంపులు, పామేడు పోలీసు స్టేషన్‌ను లక్ష్యంగా చేసుకుని కాల్పులకు తెగబడ్డారు. ధర్మారంలోని చింతవాగు ఒడ్డున నూతనంగా నిర్మిస్తున్న బేస్ క్యాంపు వలన ఆ ప్రాంతంలో మావోయిస్టుల ఉనికికే ప్రమాదం ఉందని ముందే గ్రహించిన మావోయిస్టులు పథకం ప్రకారం దాడి చేశారు. పామేడు సమీపంలోని గాంపాడు గ్రామం మీదుగా వచ్చి కాల్పులకు పూనుకున్నారని సమాచారం. ముసుగున్నేడు గ్రామం మీదుగా వచ్చి దిరి విధంగా కాల్పులు జరిపారు. ఈ ఘటనలో పలువురు సీఆర్పీఎఫ్ పోలీసులు, గ్రామస్తులు తెలిపారు. బేస్ క్యాంపులపై దాడికి మావోయిస్టులు శక్తివంతమైన రాకెట్ లాంచర్లను ఉపయోగించినట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. ధర్మారం బేస్ క్యాంపు నిర్మాణ పనులకు వచ్చిన కూలీలు చింతవాగు ఒడ్డున గల మామిడి చెట్ల కింద గూడు ఏర్పాటు చేసుకుని పనులు చేస్తున్నారు. సాయంత్రం పనులు ముగించుకుని సేద తీరుదామని అనుకున్న తరుణంలో ఒక్కసారిగా కాల్పుల మోత మొదలైంది. మావోయిస్టులు వేసిన లాకెట్ లాంచర్ పేలకపోవడంతో ప్రాణాలు మిగిలాయని ప్రత్యక్ష సాక్షులు మీడియాకు తెలిపారు. ఆ సమయంలో 40 మంది వరకు ఉన్నామని తెలిపారు. ఈ క్రమంలో పారా లైట్లు, ఏకే 47 వంటి శక్తివంతమైన ఆయుధాలతో ఎదురుదాడికి దిగారు. మావోల లక్ష్యంగా చేసుకుని తుపాకీ గుళ్ళ వర్షం కురిపించారు. గుళ్ళు (రౌండ్లు అయిపోయిన కొద్దీ క్యాంపు నుండి బుల్లెట్ ప్రూఫ్ బాంబ్ ప్రూఫ్ వాహనంలో మూడు దఫాలుగా తుపాకీ గుళ్ళను రప్పించి కాల్పులు జరిపారు. రాత్రి ఏడుగంటల నుండి బుధవారం తెల్లవారి జామున ఐదు గంటల వరకు కాల్పులు జరిగాయి. మావోయిస్టులు జరిపిన దాడిలో సుమారు తొమ్మిది మంది గాయపడినట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అయితే ఎదురు కాల్పులు జరిగిన విషయాన్ని తెలుసుకున్న వద్ద మీడియా బృందం వివరాలు సేకరించేందుకు ఘటనా ప్రాంతానికి వెళ్లగా మీడియాకు బేస్ క్యాంపు పోలీసులు అనుమతి నిరాకరించారు. ఉదయం నుండి సాయంత్రం వరకు అటుగా వెళ్ళే ప్రయాణికులు సైతం అనుమతి నిరాకరించారు.

## ఇరాన్ దాడులతో పాక్ ఇరాన్ రాయబారుల రీకాల్

**ఇస్లామాబాద్, జనవరి 17:** ఇరాన్ వైమానిక దాడులు జరపడంతో పాకిస్థాన్‌ప్రతిగా ఇరాన్ రాయబారిపై వేటువేసింది. అలాగే ఇరాన్‌లోని తమ దేశ రాయభారిని కూడా వెనక్కు వచ్చేయాలని ఆదేశజంచింది. జైష్ అల్‌అదిల్ ఉగ్రగ్రూప్ టార్గెట్‌గా దాడులుచేసామని, పాక్‌పై కాదని ఇరాన్ స్పష్టంచేస్తున్నా పాక్ మాత్రం తమపైనే టార్గెట్‌పెట్టిందని ఆరోపిస్తోంది. ఇరాన్‌చెపుతున్న ఉగ్రసంస్థ గతంలో భద్రతా బలగాలపైనా దాడులకు దిగింది. పాకిస్థాన్ లోనిబెలూచిస్తాన్‌ప్రావిన్స్‌పై ఇరాన్ వైమానికదాడులు చేయడం పాకిస్థాన్‌కు ఆందోళన కలిగిస్తోంది. పాకిస్థాన్‌లోని ఇరాన్ రాయబారి, అలాగే ఇరాన్‌లోని పాక్ రాయబారులను రెండుదేశాలు వెనక్కి వచ్చేయాలని ఆదేశాలు జారీచేసాయి. ప్రస్తుతం పాక్‌లో ఉన్న ఇరాన్ రాయబారి ప్రస్తుతం ఇరాన్‌పర్యటనలో ఉన్నారు. మళ్లీ తిరిగి వెళ్లకపోవచ్చని ముంతాజ్ జహ్రా బెలోఛ చెప్పారు. పాక్ ఇరాన్‌లమధ్య ఉన్న వెయ్యికిలోమీటర్ల సరిహద్దుభద్రతలోభాగంగా జైష్ అల్ అదిల్ ఉగ్రగ్రూప్ లక్ష్యంగానే చేసామని ఇరాన్ చెపుతోంది. సరిహద్దుల్లో ఈఉగ్రసంస్థ తమ భద్రతా బలగాలను టార్గెట్‌చేస్తోందని ఇరాన్ అరోపిస్తోంది. అందువల్లనే గట్టి నిఘా మధ్య బెలూచిస్తాన్‌లోని పంజ్‌గర్ ప్రాంతంలో అప్రకటిత హింసను ప్రేరేపిస్తోందని పాక్ చెపుతుంటే ఉగ్రవాదం ఏరూపంలో ఎక్కడ ఉన్నా అంతంచేస్తామని ఇరాన్‌చెపుతోంది. తమ గడ్డపై దాడులుచేయడంపట్ల పాకిస్థాన్ కూడా తమకు స్పందించే హక్కు ఉంటుందని హెచ్చరించింది. పాక్, ఇరాన్‌లు ఇటీవలికాలంలో ఒకరిపై ఒకరు విమర్శలతో ధ్వజమెత్తుతున్నారు. ఒకరి ప్రాదేశిక ప్రాంతంనుంచి మరొకరిపై దాడులుచేసేందుకు మిలిటెంట్లను ఉసిగొలుపుకుంటున్నాయి. అయితే క్షిపణి దాడులు మాత్రం అత్యంత అరుదుగా జరుగుతున్నాయి. దావోస్‌లో ఇరుదేశాల టాప్ నేతలు కలుసుకుని చర్చలుజరుపుతుంటే పంజ్‌ఘర్‌లో దాడులు జరగడం ఆలోచనలను రేకెత్తిస్తోంది. జైష్ అల్ అదిల్‌గ్రూపు 2012లో ప్రారంబించారు. సున్నీ మిలిటెంట్‌గ్రూప్‌గా పేరుంది. ఆగ్నేయిరాన్‌ప్రాంతంలోన ఇసిస్టన్ బలూచిస్తాన్ కేంద్రంగా కార్యకలాపాలు కొనసాగిస్తోంది. ఏళ్లతరబడి జైష్ అల్‌అదిల్ లెక్కలేనన్ని దాడులుచేసింది. ఇరాన్ సెక్యూరిటీ దళాలపై ఎక్కువ చేసింది. గతనెలలో చేసిన దాడులవల్లనే 11 మంది పోలీస్ సిబ్బంది చనిపోయారు. 2019లోనే ఈగ్రూప్ దాడులకు తెగబడుతుండటంతో ఇరాన్ పాకిస్థాన్‌ను హెచ్చరించింది. పాక్ చర్యలు తీసుకోకపోతే ఇరాన్ తీసుకుంటుందనికూడా స్పష్టంచేసింది.

## దేశంలో కరోనా తాజా కేసులు-269

**మరో ముగ్గురు మృతి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి17:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 269 కేసులు నమోదయ్యాయి. కరోనా కారణంగా ముగ్గురు మరణించారు. దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,50,22,488 కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,85,998మంది కోలుకోగా 2804మంది దేశంలోని వివిద ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,33,420కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18 శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,74,491కి చేరగా, 80,25,335మంది వరకు కోలుకున్నారు. 1,48,577 మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 69,17,286కి చేరింది. అందులో 68,44,933 మంది కోలుకున్నారు. 72,091మంది మరణించారు.

## చైనాలో రెండో యేడాది తగ్గిన జనాభా

**బీజింగ్, జనవరి 17:** చైనా జనాభాలో వరుసగా రెండో యేడాదీ క్షీణత నమోదైంది. 2022తో పోలిస్తే గత యేడాది ఆ దేశ జనాభా 20.8 లక్షలు తగ్గినట్లు జాతీయ గణాంకాల బ్యూరో బుధవారం వెల్లడించింది. జననాల రేటు తగ్గడం, కొవిడ్-19 ఆంక్షలు ఎత్తివేసిన తర్వాత మరణాలు పెరగడమే క్షీణతకు కారణమని పేర్కొంది. వార్షిక ప్రాతిపదికన 2023లో మరణాలు రెండు రెట్లు పెరిగాయి. యేడాది ఆరంభంలో కరోనా కేసులు పెరగడమే దీనికి కారణమని గణాంకాల బ్యూరో వివరించింది. ప్రస్తుతం దేశ జనాభా 140.96 కోట్లుగా ఉన్నట్లు తెలిపింది. కొన్నేళ్లుగా చైనాలో జననాల రేటు గణనీయంగా పడిపోయిన విషయం విదితమే. ఇది ప్రస్తుతం ఆ దేశానికి పెను సవాలు విసురుతోంది. వృద్ధులు పెరగడం, శ్రామిక జనాభా తగ్గుతుండడంతో దేశ ఆర్థిక వృద్ధి నెమ్మదిస్తోందనే ఆందోళన వ్యక్తమవుతోంది. జననాల సంఖ్య వరుసగా ఏడో యేడాదీ కుంగింది. 2023లో 90 లక్షల జననాలు నమోదయ్యాయి. 2016తో పోలిస్తే ఇది సగం మాత్రమే.

# మందిరానికి చేరిన బాలరాముని విగ్రహం

**అయోధ్యలో సాగిన భారీ ఊరేగింపు**



**అయోధ్య, జనవరి 17:** అయోధ్యలో ఎప్పుడెప్పుడా అన్న అద్భుతం సాక్షాత్కరించింది. పురవీధుల్లోప్రాణప్రతిష్ఠ చేయనున్న బాలరాముడి విగ్రహాన్ని ఊరేగింపుగా అయోధ్యకు తీసుకు వచ్చారు. 150 నుంచి 200 కిలోల బరువుండే 53 అంగుళాల పొడవున్న బాల శ్రీరాముడి విగ్రహం ఉన్న రథాన్ని భక్తులు మోస్తూ నగరంలో ఊరేగింపు నిర్వహించారు. జైశ్రీరాం నినాదాలతో అయోధ్యనగరం మొత్తం మారుమోగిపోయింది. ఐదేళ్ల బాలుని రూపంలో బాలరాముడి విగ్రహాన్ని తయారు చేసారు. బాలరాముడిని దర్శించేందుకు భక్తులు పోటెత్తారు. దేవుడి దర్శనంతో భక్తజనులంతా పులకించిపోయారు. కర్ణాటకకు చెందినయోగిరాజ్ అనే శిల్పి రూపొందించిన ఈ విగ్రహాన్నే చివరకు ఖరారుచేసారు. ఏకశిలా విగ్రహం రూపొందించిన యోగి రాజ్ కుటుంబం ఇదేకళతో తరాలుగా కొనసాగుతోంది. యోగిరాజ్ రూపొందించిన శ్రీరామ విగ్రహంతోపాటు ఇప్పటికే అక్కడ ఉన్న పాత విగ్రహాన్ని కూడా అయోధ్య రామమందిరంలోనే భద్రపరుస్తారు. కాగా రామమందిరంలో రామయ్య విగ్రహమూర్తిప్రతిష్టాపనోతనసవానికి సన్నాహకంగా రెండోరోజయిన బుధవారంప్రత్యేక పూజలు జరిగాయి. జల్‌కలష్ యాత్ర అయోధ్యకు చేరింది. సుమారు 500 మందికిపైగా మహిళాభక్తులు యాత్రగా శ్రీరామజన్మభూమికి చేరారు. సరయూ ఘాట్‌నుంచి ప్రారంభం అయిన జల్‌కలష్‌యాత్రలో కలశాన్ని తలపై మోస్తూ శ్రీరాముడిని స్తుతిస్తూ మహిళలు ఊరేగింపుగా రామమందిరానికి వచ్చారు. గిరిష్‌పట్టి త్రిపాఠి సతీమణి రామలక్ష్మి త్రిపాఠి ఆధ్వర్యంలో ఈప్రదర్శన నిర్వహించారు. సరయూనది నుంచి తీసుకొచ్చిన నీటితో గర్భగుడిని శుద్ధిచేస్తారు. దీనితోపాటే దేశవిదేశాలనదులనుంచి తెచ్చిన నీటితోశుద్ధిచేసే కార్యక్రమం కూడా ఉంది. రామమందిరప్రారంభోత్సవ పూజావిధానంప్రకారం బుధవారం బాలరాముడి విగ్రహాన్ని ఆలయ ప్రాంగణంలోకి తరలించారు. అనిల్‌మిశ్రా నేతృత్వంలో ముందురోజునుంచే ఆచార సాంప్రదాయ పూజాకార్యక్రమాలు జరిగాయి.

# గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**అధికారులు సమన్వయంతో పనిచేయాలి**

**ప్రభుత్వ భవనాలను విద్యుద్దీపాలతో అలంకరించాలి**

**సిఎస్ శాంతికుమారి ఆదేశం**



**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** ఈ నెల 26 న పబ్లిక్ గార్డెన్ స్‌లో నిర్వహించనున్న గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై బుధవారం సచివాలయంలో సిఎస్ ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎస్ శాంతికుమారి మాట్లాడుతూ, వేడుకలను పురస్కరించుకుని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. వేడుకల సందర్భంగా ఎలాంటి లోటుపాట్లు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలుగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. అన్ని సౌకర్యాలతో అంబులెన్స్‌ను అందుబాటులో ఉంచాలని, అవసరాలను దృష్టిలో ఉంచుకుని తగిన పరిమాణంలో ఓఆర్ఎస్ పాకెట్లను అందుబాటులో ఉంచాలని సంబంధిత శాఖాధికారులకు సూచించారు. పారిశుద్యతకు పెద్దపీట వేయాలని, ఆహ్వానితులందరికీ తాగునీటిని అందుబాటులో ఉంచాలని పురపాలక శాఖాధికారులను కోరారు. రాజ్‌భవన్ , శాసనసభ, శాసనమండలి, డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ సచివాలయం, హైకోర్టు ఇతర ప్రభుత్వ శాఖల కార్యాలయాలను విద్యుద్దీపాలతో అలంకరించాలని ఆర్ అండ్‌బి అధికారులను సిఎస్ ఆదేశించారు. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరిగేలా అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖాధికారులకు సూచించారు. ఇతర శాఖల అధికారులు కూడా ఏర్పాట్ల విషయంలో అజాగ్రత్తగా ఉండరాదని నిర్దేశించారు. ఈ సమావేశంలో డిజిపి రవిగుప్తా, సిఎం పొలిటికల్ కార్యదర్శి రఘునందన్ రావు, హోంశాఖ ముఖ్య కార్యదర్శి జితేందర్, అగ్నిమాపక సర్వీసుల డిజి నాగిరెడ్డి, గవర్నర్ కార్యదర్శి సురేంద్రమోహన్, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ పోలీస్ ,రక్షణ ఇతర శాఖల ఉన్నతాధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

# దిక్కులేని సిఎం ఎస్‌డిఎఫ్ నిధులు

**కెసిఆర్ హామీల అమలుపై నజర్**

**వీటి అంచనా వ్యయం రూ.3,800 కోట్లు**

**ఇప్పటికే ఉత్తర్వులు ఇచ్చిన ఆర్థిక శాఖ**

**పనుల తీరుతెన్నులపై సమగ్ర పరిశీలన**

**పనుల రద్దుకు రేవంతరెడ్డి సర్కార్ నిర్ణయం**

**హైదరాబాద్, జనవరి 17, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి ప్రత్యేక అభివృద్ధి నిధి (ఎస్‌డిఎఫ్)కి సంబంధించి గత సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలకు దిక్కుమొక్కు లేకుండా పోయాయి. వివిధ సందర్భాలతో పాటు, ఇటీవల జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్ పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థల అభివృద్ధికి ఇచ్చిన హామీల భవితవ్యం అటకెక్కింది. వివిధ సందర్భాలలో ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలకు దాదాపు 3,800 కోట్ల రూపాయల మేర వ్యయం అవుతాయని ఆర్థిక శాఖ అంచనా వేసింది. అంతేగాకుండా ఎన్నికల ముందు ఈ సొమ్ముకు ఆర్థిక శాఖ అధికారులు ఉత్తర్వులు కూడా జారీ చేయడం విశేషం. ఆ శాఖ అధికారవర్గాల వివరాల ప్రకారం ఎన్నికలకు నెల రోజుల ముందు మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాల్టీలు, పంచాయితీల సర్వతోముఖాభివృద్ధికి భారీగా నిధులు విడుదల చేస్తామని హామీ ఇవ్వడమే కాకుండా వాటికి సంబంధించిన నిధుల విడుదలకు వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని ఆర్థిక శాఖకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో యుద్ధ ప్రాతిపదికన ఆర్థిక శాఖ అధికారులు ఉత్తర్వులు అప్పటికప్పుడు విడుదల చేశారు. అయితే ఆ హామీలకు అనుగుణంగా పనులు మాత్రం జరగ లేదని తెలియ వచ్చింది. గత సంవత్సరం జనవరి 12వ తేదీన మహబూబాబాద్‌లో ప్రసంగించిన సందర్భంలో ఆ పట్టణానికి 50 కోట్ల రూపాయలు, తొర్రూరు, మరిపెడ, డోర్నకల్ పట్టణ సంస్థలకు 25 కోట్ల రూపాయలు, అదనంగా గ్రామానికి 10లక్ష రూపాయలు చొప్పున ముఖ్యమంత్రి ప్రత్యేక అభివృద్ధి నిధి నుండి విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. అదే విధంగా కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాల్టీల్లో ఒక్కొక్కదానికి 40 కోట్ల రూపాయలు, ఎల్లాడు, మణుగూరు మున్సిపాల్టీలకు 25 కోట్ల రూపాయల చొప్పున అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఇలా ఎన్నికల ముందుకు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వాగ్దానాల ఖర్చు సుమారు 3,800 కోట్ల రూపాయలు అవుతుందని ఆర్థిక శాఖ అంచనా వేసింది. అంతేకాకుండా ఈ మొత్తాన్ని సంబంధిత పనులకు మంజూరు చేస్తున్నట్లు ఉత్తర్వులు కూడా ఇచ్చింది. కాగా ఈ హామీల్లో గ్రౌండ్ అయిన పనులు సుమారు 200 కోట్ల రూపాయలుగా అంచనా వేయబడ్డాయి. ఈ నిధులు ముఖ్యమంత్రి ప్రత్యేక అభివృద్ధి నిధి నుండి విడుదల చేయబడ్డాయి. హామీల అమలుకు గాను 2022-23 ఆర్థిక సంవత్సరంలో 2,000 కోట్ల రూపాయలు అంచనా వేయగా, 2023-24 సంవత్సరంలో 10,348 కోట్ల రూపాయలకు దాదాపు ఐదు రెట్లు పెరిగింది. కాగా కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నిర్వహించిన శాఖల వారీ సమీక్ష సందర్భంగా ఆర్థిక శాఖపై జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి ప్రత్యేక అభివృద్ధి నిధికి సంబంధించిన పనులు, మంజూరు ఉత్తర్వుల విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో గత సీఎం ఎస్‌డీఎఫ్ కింద ఇచ్చిన హామీలకు సంబంధించిన సమాచారం. అంతేకాకుండా ఇప్పటికే ప్రారంభించిన పనుల తీరు తెన్నులను పరిశీలించి సమగ్ర నివేదికను రూపొందించాలన్నారు. ఇదే సమయంలో ఇంకా ప్రారంభించని పనులను రద్దు చేయాలని సూచించారు. అలాగే కాంట్రాక్టర్లకు పెండింగ్‌లో ఉన్న మొత్తాలను విడుదల చేసే ముందుకు పూర్తి చేసిన పనుల నాణ్యతను తనిఖీ చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించినట్లు వెల్లడవుతోంది. ఈ నేపథ్యంలో గత ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన వాగ్దానాలు, వాటి పనులు, ప్రగతి, పెండింగ్‌లో ఉన్నవి, ప్రారంభించని పనులు, మంజూరు అయిన పనులకు నిధులతోపాటు, సమాచారాన్నిసేకరించేపనిలో అధికారులు నిమగ్నమైనుట తెలిసింది.

# రైతుల ఆకాంక్షలను అమలు చేయండి

**వ్యవసాయ కమిషనర్‌ను కలిసిన బిజెపి కిసాన్ మోర్చా బృందం**

**హైదరాబాద్, జనవరి 17 ప్రభాతవార్త:** కొత్తగా ఏర్పడిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం రైతుల ఆకాంక్షలను అమలు చేయాలని వ్యవసాయ కమిషనర్‌ను బిజెపి కిసాన్ మోర్చా బృందం కోరింది. బుధవారం కమిషనర్‌ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ జన్మదినం డిసెంబరు 9 కానుకగా రూ.2లక్షల రూపాయల వ్యవసాయ రుణాన్ని మాఫీ చేస్తామని నాటి ప్రతిపక్ష నేత, నేటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిలుబెట్టుకోవాలన్నారు. రైతుల ఖాతాల్లో వెంటనే డబ్బులను జమచేయాలన్నారు. అదేవిధంగా యంత్రిక పరికరాలకు సబ్సిడీ ఇవ్వాలన్నారు. కమిషనర్‌ను కలిసిన వారిలో కిసాన్‌మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూధన్‌రెడ్డి, పాయ్యగౌడ్, జగన్‌మోహన్, తిరుపతిరెడ్డి, నర్సింహారెడ్డి, నిరంజన్ ఆలేందర్‌లు పాల్గొన్నారు.

# ఏడుగురు బాలకార్మికులకు విముక్తి

**ఘట్‌కేసర్, జనవరి 17, ప్రభాతవార్త:** ఆపరేషన్ ముస్కాన్ టీమ్, ఘట్‌కేసర్ పోలీసులు సంయుక్తంగ నిర్వహించిన స్పెషల్ ఆపరేషన్‌లో ఘట్‌కేసర్‌లోని వివిధ షాపులలో పనిచేస్తున్న ఏడుగురు బాలకార్మికులను బుధవారం పట్టుకోవటం జరిగింది. వారిని పనిలో పెట్టుకున్నటువంటి షాపు యజమానులపై కేసులు నమోదు చేయటం జరిగిందన్నారు. ఏడు మంది బాలకార్మికులకు షెల్టర్ హోమ్ నందు చైల్డ్ లైన్, సిడబ్ల్యుసి ఆధ్వర్యంలో చేర్పించటం జరిగిందని ఘట్‌కేసర్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు.

# జనసేన అధినేత పవన్‌ను కలిసిన వైఎస్ షర్మిల



**హైదరాబాద్, జనవరి 17,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల బుధవారం జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమె కుమారుడు వైఎస్ రాజారెడ్డి వివాహానికి హాజరుకావాలని కోరతూ ఆహ్వానపత్రికను పవన్‌కు అందించారు. ఈ సందర్భంగా కాబోయే నూతన జంట వివరాలను పవన్ అడిగి తెలుసుకున్నారు. ఏపి పిసిసి చీఫ్‌గా నియమితులైన షర్మిలకు ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందనలు తెలిపారు.

**జనసేనలోకి కొణతాల?:** రానున్న ఎన్నికల నేపథ్యంలో ఏపి రాజకీయాలు వేగంగా మారుతున్నాయి. మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ బుధవారం హైదరాబాద్‌లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో భేటి అయ్యారు. త్వరలోనే కొణతాల రామకృష్ణ జనసేనలో తర్వలోనే చేరబోతున్నారని ప్రచారం జరుగుతోంది. వచ్చే సార్వత్రిక ఎన్నికలలో అనకాపల్లి స్థానం నుంచి బరిలో దిగాలని కొణతాల భావిస్తున్నారు. తనకు ఎంపి టికెట్ ఇవ్వాలని కొణతాల కోరుతున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. మంచి రోజు చూసుకొని కొణతాల జనసేనలో చేరే అవకాశం వుంది. ఉత్తరాంధ్ర రాజకీయ పరిస్థితులపై కొణతాల పవన్‌కు వివరించారు. గవర సామాజిక వర్గంకు చెందిన కొణతాల కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా పని చేశారు. 1989లో తొలిసారి అనకాపల్లి ఎంపిగా విజయం సాధించారు. 2009లో ఓటమి పాలైనా రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆయన హవా నడిచింది. 2014లో అనకాపల్లి ఎంపిగా వైసిపి తరుపున పోటీచేసి ఓడిపోయారు. ఈ మధ్య కాలంలో రాజకీయాలకు దూరంగా వున్నా రైతుల సమస్యలపై పోరాడుతున్నారు.

## సూపర్ ఓవర్లలో అఫ్ఘాన్ భారత్ అమీ తుమీ

# రెండో సూపర్ ఓవర్‌లో టీమిండియా విక్టరీ

**బెంగళూరు:** అంతర్జాతీయ క్రికెట్‌చరిత్రలో అద్భుతం. ఇంతవరకూ కనీవినీ ఎరుగని విధంగా ఒక టీ 20 మ్యాచ్‌ఫలితం డబుల్ సూపర్‌ఓవర్‌ద్వారా తేలింది. భారతఖ్ ఆఫ్ఘనిస్తాన్ మధ్య బెంగళూరు వేదికగా జరిగిన ఆఖరి టి20 అభిమానులకు అసలైన టి20 వినోదం అందించింది. ఆద్యంతం ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో ఇరుజట్ల స్కోర్లు ఏకంగా రెండుసార్లు సమం అయ్యాయి. మొత్తం స్కోరు 212 పరుగులు కాగా సూపర్‌ఓవర్‌లో 16 పరుగులు వచానచయి. మ్యాచ్‌లో ఇక విజేతను డబుల్ సూపర్ ఓవర్‌ద్వారా నిర్ణయించారు. అత్యంత ఉత్కంఠ మధ్య ముగిసిన మ్యాచ్‌లో భారత్ విజేతగా నిలిచింది. భారత్ నిర్దేశించిన 213 పరుగుల ఛేదనలో ఆఫ్ఘన్ 20 ఓవర్లలో ఆరు వికెట్లు నష్టానికి 212 పరుగులేచేసింది. సూపర్‌ఓవర్‌లో మొదట బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘన్ 16 పరుగులుచేయగా భారత్‌సైతం అవే పరుగులుచేయడంతో సూపర్‌ఓవర్‌కూడా డ్రా అయింది. దీనితోమరో సూపర్‌ఓవర్‌నిర్వహించారు. రెండో సూపర్ ఓవర్‌లో భారత్ 11 పరుగులుచేయగా ఆఫ్ఘన్ మూడు బంతుల్లో రెండు వికెట్లు కోల్పోవడంతో టీమిండియా విజేతగా నిలిచింది. అంతకుముందు భారత్ ణిర్దేశించిన 213 పరుగులఛేదనలో ఆఫ్ఘన్ బ్యాటర్లలో రెహ్మనుల్లా గుర్బాజ్ 32 బంతుల్లో 50 పరుగులుచేసాడు. ఇబ్రహీం జనరదాన్ 41 బంతుల్లో 50, గుల్బదిన్ 23 బంతుల్లో 53 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. మహ్మద్ నబీ 16బంతుల్లో 34పరుగులుచేసాడు. భారత బౌలర్లలో వాషింగ్టన్ సుందర్ 18/3తో రాణించాడు. సూపర్ ఓవర్‌లో ఆఫ్ఘన్ తరపున గుల్బదిన్, గుర్బాజ్‌లు బానయటింగ్‌కురాగా తొలి బంతికి గుల్బదిన్ రెండోపరుగుకోసం యత్నించి రనౌట్ అయ్యాడు. రెండో బంతికి ఒకే ఒక్కపరుగు వచినచంది. మూడో బాల్‌ఫోర్‌కాగా నాలుగో బంతికి సింగిల్‌మాత్రమే వచినచంది. ఐదో బంతిని నబీ సిక్సర్‌గా మలిచాడు. ఆరోబంతికి మూడు పరుగులొచ్చాయి. దీనితో ఆజట్టు 16 పరుగులుచేసింది. భారత జట్టు తరపున జైస్వాల్ రోహిత్ బ్యాటింగ్‌కు వచ్చారు. రోహిత్ రెండు సిక్సర్లు బాదినా టీమిండియా స్కోరు 16వద్దనే ఆగింది. రెండో సూపర్ ఓవర్‌లో తొలి బంతికి రోహిత్, తొలి బంతికి సిక్సర్, రెండో బంతిని ఫోర్‌గామలిచాడు. మూడో బంతికి సింగిల్‌రాగా తర్వాత రెండు బంతుల్లో రెండు వికెట్లను కోల్పోయింది. ఆఫ్ఘనిస్థాన్ విజయలక్ష్యం 12 పరుగు లు కాగా రోహిత్; స్పిన్నర్ బిష్ణోయ్‌చేతికి బంతినిచ్చాడు. బిష్ణోయ్ తొలి బంతిలో నబీని, మూడో బంతికి గుర్బాజ్ ను ఔట్‌చేయడంతో భారత్ సంచలన విజయం సాధించింది.

# అదనపు వనరుల సమీకరణపై దృష్టి సారించండి

**పెండింగ్ బకాయిలను సమకూర్చుకునే కార్యాచరణ రూపొందించాలి**

**సచివాలయంలో వివిధ శాఖల అధికారులతో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క సమీక్ష**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి17:** అదనపు వనరుల సమీకరణపై దృష్టి సారించాలని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క వివిధ శాఖల అధికారులకు సూచించారు. బుధవారం రాత్రి రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రధాన ప్రత్యేక కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి పరిశ్రమలు, గనులు, భూగర్భ వనరులు, హౌజింగ్ కార్పొరేషన్, హౌజింగ్ బోర్డు, హెచ్‌ఎండిఏ, టిఎస్ఐఐసి శాఖలో ఉన్నత అధికారులతో అదనపు వనరుల సమీకరణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల వారీగా ప్రభుత్వానికి రావలసిన పెండింగ్ బకాయిలపై చర్చించారు. పరిశ్రమలు, టిఎస్ఐఐసి, హెచ్‌ఎండిఏ శాఖల పరిధిలో ఇప్పటి వరకు జరిగిన భూ అమ్మకాలు, భూ అమ్మకాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి సమకూరిన ఆదాయం, ఇంకా రావాల్సిన బకాయి నిధులు, బకాయిల నిధుల సమీకరణ కోసం ఆయా శాఖలు రూపొందించే అవసరమైన కార్యాచరణ అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మాట్లాడుతూ పెండింగ్ బకాయిలు సమకూర్చుకునేందుకు కార్యాచరణ రూపొందించుకుని నిధులను రాబట్టాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వానికి రావాల్సిన ప్రతి పైసా ఎట్టి పరిస్థితుల్లో వదలొద్దని సమీకరించే బాధ్యత ఆయా శాఖల అధికారులు తీసుకోవాలని సూచించారు. ఇండస్ట్రియల్ పార్కులను వినియోగంలోకి తీసుకురావడానికి అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తూప్రాన్ ఇండస్ట్రియల్ పార్కు ప్రభుత్వం 325 ఎకరాలు కేటాయించగా ఇప్పటి వరకు 139 ఎకరాలు అప్పగించారని మిగతా భూమిని భూసేకరణ చేయాల్సి ఉందన్నారు. పరిశ్రమల శాఖ పరిధిలో ఉన్న జాయింట్ వెంచర్స్ నుంచి ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయ వనరుల గురించి ఆరా తీశారు. దానికి సంబంధించి సమగ్ర నివేదికను అందించాలని అధికారులు ఆదేశించారు. హౌజింగ్ బోర్డు ఆధ్వర్యంలో చేపట్టిన 12 జాయింట్ వెంచర్స్ ప్రాజెక్టులో ఆరు ప్రాజెక్టులు పూర్తయ్యాయని అధికారులు వివరించారు. ఈ ప్రాజెక్టు నుంచి ప్రభుత్వానికి రూ.955 కోట్లు రావాల్సి ఉండగా, రూ.430 కోట్లు మాత్రమే వచ్చాయని తెలిపారు. మిగతా రూ.525 కోట్ల బకాయిలు రాబట్టేందుకు రూపొందించుకున్న కార్యాచరణ ప్రణాళిక గురించి హౌజింగ్ బోర్డు అధికారులు మంత్రికి వివరించారు. మిగిలిన భూములను గుర్తించి వాటిని కాపాడాలని ఆదేశించారు. రాయల్టీ ద్వారా రావాల్సిన ఆదాయంలో ఉన్న పెండింగ్ గురించి మైనింగ్ అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఆదాయంపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆ శాఖ అధికారులు ఆదేశించారు. ఇసుక కొరత లేకుండా చూడాలని చెప్పారు. ఈ సమావేశంలో గనులు, భూగర్భ వనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మహేష్ దత్ ఎక్కా, ఫైనాన్స్ జాయింట్ సెక్రటరీ హరిత, పరిశ్రమల శాఖ డైరెక్టర్ రెహమాన్, హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ విజయేంద్ర బోయ, ఎండీ మధుసూదన్‌రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# కోలుకుంటున్న కెసిఆర్... చేతికర్ర సాయంతో నడక

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి17:** శస్త్ర చికిత్స అనంతరం కెసిఆర్ కోలుకుంటున్నారు. చేతికర్ర సాయంతో నడవడం మొదలు పెట్టారు. ప్రస్తుతం ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో ఉన్న ఆయన వైద్యుల పర్యవేక్షణలో కర్ర సాయంతో నడుస్తున్నారు. కెసిఆర్ నడుస్తున్న వీడియోను రాజ్యసభ సభ్యుడు సంతోష్‌కుమార్ ఎక్స్(ట్విట్టర్)లో పోస్ట్ చేశారు. ధృఢ సంకల్పంతో ప్రతి అడుగుతో కెసిఆర్ బలాన్ని తిరిగి పొందుతున్నారని పేర్కొన్నారు. త్వరలోనే సాఫీగా నడిచి అందరి ముందుకు వస్తారని సంతోష్ తెలిపారు. ప్రస్తుతం ఈ వీడియో వైరల్‌గా మారింది. కెసిఆర్ వీడియోను చూసి ఆయన అభిమానులు ది ఫైటర్, గెట్ వెల్ సూన్ సార్ అంటూ కామెంట్స్ పెడుతున్నారు. ఆయన గత సంవత్సరం కాలికి దెబ్బ తగలడంతో యశోద ఆసుపత్రిలో ఎడమతుంటి మార్పిడి శస్త్రచికిత్స చేసుకున్నారు. ఈ ఆపరేషన్ విజయవంతం అయింది. దీంతో ఆయనను కొన్ని రోజులు వైద్యుల పర్యవేక్షణలో ఉండేలా చర్యలు తీసుకున్నారు. బుధవారంనాడు వైద్యులు తోడు ఉండగా కెసిఆర్ నడవడం మొదలు పెటారు.

# 'హను-మాన్' మూవీ కనులపండువగా ఉంది: బాలకృష్ణ

హను-మాన్ చిత్రం కనులపండువగా ఉందని, అన్నివర్గాల ప్రేక్షకుల నుంచి ఆకట్టుకునేలా చిత్రాన్ని అద్భుతంగా తీశారని నటసింహ నందమూరి బాలకృష్ణ ప్రశంసించారు.. యంగ్ హీరో తేజ సజ్జ హీరోగా, క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్‌వర సినిమాటిక్ యూనివర్స్ నుంచి వచ్చిన ఫస్ట్ ఇండియన్ ఒరిజినల్ సూపర్‌హీరో మూవీ హను-మాన్.. జనవరి 12న ప్రపంచ వ్యాప్తంగా విడుదలైన



ఈచిత్రం అన్నివర్గాల ప్రేక్షకులను ఆకట్టుకుని ఎపిక్ బ్లాక్‌బస్టర్ సక్సెస్ అందుకుంది.. తాజాగా హను-మాన్ చిత్రాని నందమూరి బాలకృష్ణ వీక్షించారు.. అనంతరం యూనిట్‌ను అభినందించారు. బాలయ్య మాట్లాడుతూ, హను-మాన్‌లో అద్భుతమైన కంటెంట్ ఉందన్నారు.. ఇపుడున్న టెక్నిక్‌ను బ్రహ్మాండగా వాడుకుని దర్శకుడు చాలా అద్భుతంగా చిత్రాన్ని తీర్చిదిద్దారని అన్నారు. కనులపం దువగా ఉందన్నారు. శ్రీరాముడు, ఆంజనేయస్వామి వారి ఆశీస్సులతో ప్రేక్షకులకు అద్భుతమైన చిత్రాన్ని అందించారని అనానరు. సినిమా మేకింగ్‌లో చాలా ప్యాషన్ కన్పించిందన్నారు. చిత్ర నిర్మాతను కూడ కెప్టెన్ ఆఫ్ ది షిప్ అని అనాలని అనానరు.. సినిమా తీయటానికి రెండున్నరేళ్లు పట్టిందంటే, మూమూలు విషయం కాదన్నారు. ఇలా చేయాలంటే చాలా ప్యాషన్ కావాలన్నారు. అన్ని క్రాఫ్ట్స్ అద్భుతమైన పనితీరు కనపరిచాయని, డైరెక్షన్, ఫొటోగ్రఫీ, వీఎఫ్ఎక్స్, మ్యూజిక్, నటీనటులు , ఇలా అందరూ ఎక్స్‌ట్రార్డినరీ పెర్ఫార్మ్ చేశారన్నారు.. అన్నివర్గాల ప్రేక్షకులను ఆకుట్టుకునేలా చేశారన్నారు. హను-మాన్ టీంకు అభినందనలుచెబుతూ, హను-మాన్ సెకండ్ పార్ట్ కోసం ఎదురుచూస్తున్నానని అన్నారు.ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్‌పై నిర్మాత కె.నిరంజన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈచిత్రం అన్నివర్గాల ప్రేక్షకులతో పాటు విమర్శకుల ప్రశంసలు అందుకుని, బాక్సాఫీసు వద్ద రికార్డు బ్రేకింగ్ కలెక్షన్స్‌తో ప్రపంచ వ్యాప్తగా సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది.

# 'ఆపరేషన్ వాలెంటైన్'

వరుణ్‌తేజ్, సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడోన్స్, రినైసన్స్ పిక్చర్స్ 'ఆపరేషన్ వాలెంటైన్'.. మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ ఎయిర్‌ఫోర్స్ యాక్షన్ అడ్వెంచర్ ఆపరేషన్ వాలెంటైన్.. ఫస్ట్‌సింగిల్ వందేమాతరం అమృత్‌సర్‌లోని ఐకానిక్ వాఘా సరిహద్దులో లాంచ్ చేసిన తొలి పాటగా చరిత్ర కెక్కింది... ఈ వీడియో అద్భుతమైన విజయాన్ని సాధించిన తర్వాత, ఈ పాటను రిపబ్లిక్ డే వారంలో వరుణ్‌తేజ్, మానుషి చిల్లార్‌తో సహా మొత్తం టీం సమక్షంలో లాంచ్ చేశారు.



టైటిల్ సూచించినట్టుగా వందేమాతరం దేశ స్ఫూర్తిని చాటే దేశభక్తి గీతం..వైమానిక దళ సైన్యం పెద్ద యుద్ధానికి సన్నద్ధమవుతున్నటుట చూపే ఈపాట తమ దేశ రక్షణకు పోరాడే ధైర్యవంతులందరికీ నివాళి.. ఈపాట గొప్పతనాన్ని ఉత్తేజాన్ని కల్గిస్తూ, గర్వంగా నిలబడేలా స్ఫూర్తిని కల్గిస్తోంది... ఈచిత్రంతో హిందీలో అరంగేట్రం చేస్తున్న వరుణ్‌తేజ్ ఈ పాటలో యూనిఫాంలో ఫిట్‌గా, అద్భుతంగా కన్పించారు. తెలుగులో అరంగేట్రం చేస్తున్న మానుషి చిల్లార్ యుద్ధంలో ఉన్న తన బాయ్‌ఫ్రెండ్ గురించి ఆందోళన చెందే రాడార్ ఆఫీసర్‌గా కన్పించిది.. రామజోగయ్యశాస్త్రి సాహిత్యం శక్తివంతమైన పదాలతో గొప్ప ఉత్తేజం, ఉత్సాహం నింపిది. మిక్కీ జె.మేయర్ సంగీతం అందించారు. ఈపాటను తెలుగులో అనురాగ్ కులకర్ణి, హిందీలో సుఖ్వీందర్ సింగ్ ఆలపించారు.. అద్భుతమై కంపోజిషన్, దేశభక్తి ఫంక్తులు, మంత్రముగ్ధులను చేసే వోకల్స్, కట్టిపడేసే విజువల్స్‌తో వందేమాతరం పాట బ్లాక్‌బస్టర్ నెంబర్ అవుతుంది. ఆపరేషన్ వాలెంటైన్ చిత్రాన్ని సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, రినైసన్స్ పిక్చర్స్ సందీప్ ముద్దా నిర్మించారు.. నందకుమార్ అబ్బినేని, గాడ్‌బ్లెస ఎంటర్‌టైన్‌మెంట్ సహనిర్మాతలు.. శక్తిప్రతాప్‌సింగ్ హుడా దర్శకతవం వహించారు. ఈచిత్రం తెలుగు, హిందీలో ఫిబ్రవరి 16న విడుదల కానుంది.

# 'శతమానం భవతి' నెక్స్ట్ ఫేజ్

వచ్చే ఏడాది సంక్రాంతికి 'శతమానం భవతి నెక్స్ట్ ఫేజ్ చిత్రాన్ని స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు విడుదల చేయనున్నారు. స్టార్ హీరోలతో భారీ చిత్రాలను నిర్మిస్తూనే డిఫరెంట్ కంటెంట్ ఓరియెంటెడ్ చిత్రాతో మినిమం బడ్జెట్‌తో రూపొందిస్తూ ఘన విజయాలను సాధిస్తున్న నిర్మాత దిల్‌రాజు .. ఈయన శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై 2017లో రూపొందిన చిత్రం శతమానం భవతి.. సతీష్ వేగేశ్న ఈసినిమాను తెరకెక్కించారు.. శతమానం భవతి చిత్రంలో





శర్వానంద్, అనుపమ పరమేశ్వరన్ హీరోహీరోయిన్లుగా నటించారు.. ప్రకాష్‌రాజ, జయసుధ ఇతర పాత్రల్లో నటించారు.. 2017లో భారీ చిత్రాల మధ్య గట్టిపోటీతో విడుదలైన ఈచిత్రం తిరుగులేని విజయాన్ని సొంతం చేసుకుంది..అందరి దృష్టిని ఆకర్షించింది.. కుటుంబ కథా చిత్రాలకు కేరాఫ్‌గా నిలిచిన శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌కు శతమానం భవతి చిత్రం ప్రత్యేక గుర్తింపు తీసుకురావటమే కాకుండా ప్రతిష్టాత్మక జాతీయ అవార్డును దక్కించు కుంది.తెలుగు ఇండస్ట్రీ గొప్పతనాన్ని చాటింది.. ఈక్రమంలో 2024 సంక్రాంతికి నిర్మాత దిల్‌రాజు శతమానం భవతి కు సీక్వెల్‌గా శతమానం భవంతి నెక్స్ట్ ఫేజ్‌ను రూపొందిస్తున్నట్టు ప్రకటించారు.. బ్యానర్ వాల్యూకు తగ్గట్టు గ్రాండ్ స్కేల్‌లో ఈ సీక్వెన్స్‌ను రూపొందించను న్నారు.. త్వరలో మరిన్ని వివరాలను తెలియజేస్తామన్నారు.. అన్ని కార్యక్రమాలను పూర్తిచేసి శతమానం భవతి నెక్స్ట్ ఫేజ్ చిత్రాన్ని 2024 సంక్రాంతికి విడుదల చేయబోతున్నట్టు దిల్ రాజు తెలిపారు.

# తెలుగులో శివకార్తికేయన్ 'అయలాన్'

శివకార్తికేయన్ హీరోగా నటించిన ఫాంటసీ సైన్స్‌ఫిక్షన్ ఫిల్మ్ అయలాన్..రకుల్‌ప్రీత్‌సింగ్ హీరోయిన్. ఆర్.రవికుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రాన్ని కెజెఆర్ స్టూడియోస్ పతాకంపై కోటపాడి జె.రాజేష్ నిర్మిచంగా, ఆస్కార్ గ్రహీత సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ సంగీతం అందించారు. ఈనెల 12న సంక్రాంతి కానుకగా తమిళనాడులో విడుదలైంది.. అయలాన్ అంటే



ఏలియన్..ఏలియన్ ఓ ప్రధాన పాత్రలో దక్షిణాది భాషల్లో సినిమా రావటం ఇదే తొలిసారి.. రిపబ్లిక్ డే సందర్భంగా ఈనెల 26న తెలుగులో విడుదల చేయనున్నట్టు తెలుగు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్న గంగ ఎంటరటైన్‌మెంట్ సంస్థ తెలియజేసింది.. తెలుగులోనూసూపర్ డూపర్ హిట్ అందుకున్న వరుణ్ డాక్టర్ సినిమా తర్వాత శివకార్తికేయన్ , కేజెఆర్ తమిళనాడులో అయలాన్ సినిమా బ్లాక్ బస్టర్ టాక్‌ను సొంతం చేసుకుంది. కేవలం 4 రోజుల్లో రూ.50కోట్లు కలెక్ట్‌చేసింది.. ఈవారంలో వంద కోట్ల మార్క్‌కు చేరువకానుంది.. శివకార్తికేయన్ నటనతో పాటుకామెడీ, సినిమా కాన్సెప్ట్ తమిళప్రేక్షకులన ఆకట్టుకున్నాయి. సైన్స్‌ఫిక్షన్‌యూనివర్స్ కాన్సెప్ట్ కావటంతో తెలుగు ప్రేక్షకులకు నచ్చే అంశాలు కూడ సినిమాలో పుష్కలంగా ఉన్నాయి.. కార్యక్రమంలో కోటపాడి జె.రాజేష్ మాట్లాడుతూ, హాలీవుడ్ స్థాయి ఏమాత్రం తీసిపోని సినిమా భారతీయ ప్రేక్షకులకు అందించాలని క్వాలిటీ విషయంలో మా టీం ఎక్కడా కాంప్రమైజ్ కాలేదన్నారు.



# వెండి'తెర' దైవం

## నేడు ఎన్టీఆర్ వర్ధంతి

**పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు .. నటుడిగా, ప్రజానాయకుడిగా కోట్లాది మంది ప్రజల హృదయాల్లో శాశ్వత స్థానాన్ని సంపాదించుకున్నారు. తన నటన, రాజకీయ సామర్ధ్యంలో తెలుగోడి గొప్పతనాన్ని ప్రపంచ వ్యాప్తంగా వ్యాపింపజేసిన మహనీయుడు...**

ఎన్టీరామారావు కృష్ణాజిల్లా నిమ్మకూరు గ్రామంలో ఆయన జన్మించారు.. బాల్యంలోనే సంస్కృత శ్లోకాలు, పద్యాలు, పెద్ద బాలశిక్ష అవపోసన పట్టి సాంప్రదాయక అలవాట్లను నేర్చుకున్నారు. విజయవాడ, గుంటూరులో విద్యాభ్యాసం చేశారు. చదువుకునే రోజుల్లోనే నాటకాలు వేస్తూ నటనలో ప్రాథమిక శిక్షణపొందారు.. అప్పటి దర్శక,నిర్మాతలు పుల్లయ్య, గూడవల్లి రామబ్రహ్మం దృష్టిని ఆకర్షించిన ఎన్టీఆర్ 'మనదేశం' సినిమా ద్వారా సినీరంగ ప్రవేశం చేశారు.. అప్పటి నుంచి రాముడు, కృష్ణుడు మొదలైన పౌరాణిక జానపద, సాంఘిక చిత్రాల్లో పలు పాత్రల్లో నటించి జీవించి 320 సినిమా ల్లో నటించి తెలుగు సినిమాకు వన్నె తగ్గని కీర్తిని సంపా దించి పెట్టారాయన. నటుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా తెలుగు చిత్ర పరిశ్రమలో తిరుగులేని కథానాయకుడిగా నిలిచిపోయారు. ఇదిలా ఉండగా 1982లో తెలుగు వారి కోరిక మీదట సినీరంగ నుంచి రాజకీయ రంగప్రవేశం చేసి పార్టీని స్థాపించారు. 9నెలలకే సిఎంగా ఎన్ని కై చరిత్ర సృష్టించారు. నటుడిగా, రాజకీయనాయకుడిగా ఎత్తుపల్లాను చవిచూసిన ఎన్టీఆర్ 1996 జనవరి 18న కన్నుమూశారు.

**మరపు రావు...**

'సీతారామ కళ్యాణం' సినిమాలో దశకంధరుడు పౌలస్త్యుడు 'కానరాన కైలాస నివాసా' పాట ఆఖరున రుద్రవీణా గానంతో నాద శరీరుడు శంకర భగవానుడిని ఆనంద పరచటం, గుడిగంటలు (1964)లో కథానాయకుడు శ్రీనివాసరావు తన అంతరాత్మతో సంభాషించిన సన్నివేశం సహా పలు సన్నివేశాలు. 'లవకుశ' (1963)లో శ్రీరామ చంద్ర ప్రభువు సీతాదేవిని త్యజించాలనే నిర్ణయాని తీసుకోవలసి వచ్చినప్పటి, ఆ నిర్ణయాన్ని తీసుకున్న తర్వాత వచ్చినటు వంటి సన్ని వేశాలు. ' కథానాయకుడు' (1969)లో హీరో సారధి పాల్గొనగా 'ఇంతే నయా.. తెలుసు కోవయా.. ఈలోకం ఇతేనయా.. నీతి లేదు. నిజాయతీ లేదు.. ధనమే జగమయ్యా..' అనే పల్లవితో సాగి క్లబ్ డేన్సు... 'భలేతమ్ముడు) (1969) సినిమాలో ' బంగారు గువ్వను నేను రంగేళి రవ్వవు నీవు..' అంటూ సాగే కవ్వాలి తన నర్తనం.. 'చిట్టిచెల్లెలు' (1970)లో అనేక సన్నివేశాలు. దాన వీర శూరకర్ణ సినిమాలో 'ఏమంటివి.. ఏమంటివి..అనే సంభాషణ ధనుర్బాణాలు, మయసభా భవనమున తనను పాంచాలి పరిహసించిందని కౌరవాగ్రజుడు 'పాంచాలీ పంచ భర్తృక.. పగులబడి నవ్వుటయా..' అని మిగుల వేదన పడిన సన్నివేశ రాజము.. సర్దార్ పాపారాయుడు (1980) లో చట్టానికి లొంగిపొమ్మంటూ పాపారాయుడుతో అతడి కుమారుడు , పోలీసాఫీసర్ రామ్‌మోహన్ వాదులాడినప్పటి సన్నివేశం.. అగ్గిరవ్వ (1981)లో పోలీసు ఇన్‌స్పెక్టర్ రాము వాళ్ల డాడీ కి యాక్సిడెంట్ అయ్యి హాస్పిటల్‌లో చేరిన వేళ రాము రియాక్షన్, జబ్బుల జాలయ్యగా మారువేషం వేసు కుని రాము నాగరాజపురానికి డ్యూటీపై వెళ్లిన్పటి ఎపి పోడ్.. కొండవీటి సింహం (1981)లో మిస్టర్ రంజిత్ కుమా ర్, ఎ బ్యాడ్ న్యూస్ ఫర్‌యు..నీ భార్య చనిపోయిం దట.. అనే కబురును రంజిత్‌కుమార్‌కు అతడి ఉన్న తాధికారి చెప్పినపుడు కెనై..కెనై... కెనై గో సర్..' అంటూ రంజిత్ కుమార్ సెల్యూట్ చేశాక అడుగు తడబడిన అప్పటి ప్రతిస్పందన.. బొబ్బిలిపులి (1982)లో అనేక సన్నివేశాలు, మరీ ముఖ్యంగా ఆఖరలో పోలీసులు బొబ్బిలిపులి ఉరఫ్ మేజర్ చక్రధర్‌ను అరెస్టు చేసిన అనంతరం న్యాయ స్థానంలో వచ్చే విచారణ దృశ్యం... మేజర్ చంద్రకాంత్ (1993)లో పుణ్యభూమి నాదేశం నమో.నమామి.. ధన్యభూమి నా దేశం సదా స్మరామి.. పాటలో ఉరికొయ్య ఉగ్గు పాలు తాగాడూ... అనే పంక్తిలో వీరపాండ్య కట్టబొమ్మనగా ఉరిత్రాడును ముద్దాడి మెడలో తనంతట తాను వేసుకున్నప్పటి దృశ్యం.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్‌టి రామారావు యొక్క మరచిపోలేని అటువంటి నట వైభవాలు ఎన్నో ఎన్నెన్నో మనం మది పదిల పరచుకోలేదూ అంటాను..



**సీనియర్ ఎన్టీఆర్ గురించి మరిన్ని విశేషాలు**

పాతాళ భైరవి (1951)లో విడుదలైంది.. ఈసినిమాతో ఎన్టీఆర్ రాత్రికి రాత్రి వర్ధిష్ణు తారగా మారారు. కొద్దికాలానికే సొంత అభిరుచితోపాటు పలు సందేశాత్మక సినిమాలను తీసి నష్టపోయారు.. ఈ క్రమంలోనే ప్రభుత్వం అవార్డులను ఇచ్చిన సత్కరించింది.. ఆనక తన దారిని ఆయన మార్చుకుని వ్యాపారాత్మమైన చలన చిత్రాలను ఆందించి, ఘన విజయాలను అందుకునానరు. పదుల సంక్యలో సినిమా మీద సినిమాలను చేస్తూ ఇటు డబ్బును, అటు ప్రేక్షక లోకం యొక్క అభిమానాన్ని కూడ సంపాదించుకున్నారు. పాండురంగ మహత్యం (అను భక్త పుండరీకుని కథ), (1957లో వచ్చింది)... భీష , (1962), సినిమాలతో విమర్శకుల నోళ్ల వెంటంట వేనోళ్ల ప్రశంసలను నోచుకున్నారు. సీతారామ కళ్యాణ: (1961), శ్రీక్రిష్ణపాండవీయం (1966), దానవీర శూర కర్ణ (1977), శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి చరిత్ర చలన చిత్రాలు ఆయన కీర్తికిరీటంలో మణిపూసలు.. వాటిని ఆయన స్వీయ దర్శకత్వంలో గుదిగుచ్చారు. ఎన్టీ రామారావు వృత్తి జీవనంలో మిట్టతోపాటు పల్లాలను అనుభవంలోకి తెచ్చుకున్నారు. అయినప్పటికీ సినిమాల్లో వేయటం మాని వేరే వ్యాపకాన్ని వెతుక్కోలేదాయన.. అలాగే పదుల సంఖ్యలోకుటుంబాలకు బ్రతుకుతెరువును చూపెట్టారు. మూడు వందల రెండు సినిమాల్లో ఎన్టీఆర్ వేస్తే, వాటిలో రెండు వందల డెబ్బై అయిదు సినిమాలు విజయం సాధించాయి. అంటే జనం ఆయన్నిఎంతగా మెచ్చారో, ఆయన తనవైపు నుంచి చిత్ర పరిశ్రమకు ఎంతగా తోడ్పడ్డారో గ్రహించవచ్చు. అరవై సంవత్సరాల వయస్సులో ఇండస్ట్రీ హిట్‌లను, బ్లాక్‌బస్టర్‌లను ఇచ్చిన ఖ్యాతిని సాధించుకున్నారు. ఎన్‌టి రామారావు సీనియర్ జ్ఞాపకార్థం ఎన్‌టిఆర్ జిల్లా పేరిట ఒక కొత్త జిల్లాను 2022 ఏప్రిల్ 4వ తేదీన ఏర్పాటు చేస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నోటిపై చేసింది.. ఈజిల్లా కేంద్రంగా విజయవాడను స్థిరపరచటం జరిగింది.



—— దిలీప్

## పరిశ్రమలో 'పెద్దాయన' ఎవరైనా ఉండేవారు అంటే

# అది ఒక్క ఎన్టీఆరే..!

రాజకీయ రంగంలో ప్రవేశించి తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిదే నెలల కాలంలో అవిభాజ్య ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రి కాగలిగిన ఖ్యాతిని ఎన్‌టిరామారావుకు కట్టబెట్టింది ప్రజల ప్రేమా, ఇంకా నమ్మకమే అని చెప్పాలి.. జనాల ఆశాలను ఆంధ్రప్రదేశ్‌కు ఒకటి కాదు రెండు కాదు మూడు సారులు ముఖ్యమంత్రిగా సేవలను అందించిన ఎన్టీ ఆర్ సీనియర్ చాలా వరకు నెరవేర్చారు. పాలన సంస్కరణలను అనేకంగా తెచ్చారు. తెలుగువాళ్లు ఆప్యాయంగా 'అన్నగారు' అని పిలచుకున ఎన్‌టిరామారావు పేదల సంక్షేమానికి, వెనుకబడిన తరగతులకు చెందిన వారికి పెద్దపీటను వేయటానికి ప్రాముఖ్యాన్ని ఇచ్చారు.. సమాజం దేవాలయం, పేదలు నా దేవుళ్లు.. వారికి కూడు-గూడు-గుడ్డలను సమకూర్చటమే నా కార్యాచరణ ప్రణాళిక అని పదే పదే చెప్పటమే కాకుండా ఆ మాటలను చేతల్లో కూడ చూపెట్టారాయన. క్రమశిక్షణ,అంకిత భావం, నమ్మిన దాన్ని చివరికంటా ఆచరించటం ఎన్‌టిరామారావు గుణగణాలు.. ఆ మహానుభావుడు 1996 సంవత్సరలో అస్తమించారు. ఎన్‌టిరామారావు కంచు విగ్రహాన్ని భారతదేశం పార్లమెంట్ (పాతభవనం) ఎంట్రన్స్‌గేటు వద్ద ఏర్పాటు చేయగా, 2017 మే 8వ తేదీ నాడు అప్పటి లోక్‌సభ స్పీకర్ మీరా కుమార్ ఆ విగ్రహాన్ని ఆవిష్కరించారు. నాటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ ఈ విగ్రహావిష్కణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 'ఫియర్' ప్రారంభం

హీరోయిన్ వేదిక లీడ్‌రోల్‌లో నటిస్తున్న 'ఫియర్'.. మూవీ తాజాగా హైదరాబాద్‌లో గ్రాండ్‌గా లాంచ్ అయ్యిది. ఈసినిమాను దత్తాత్రేయ మీడియా బ్యానర్‌పై ప్రొడ్యూసర్ ఏఆర్ అభి నిర్మిస్తున్నారు.. సుజాతరెడ్డి కోప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు.. సస్పెన్స్‌థ్రిల్లర్ కథతో దర్శకురాలు హరిత గోగినేని ఫియర్‌మూవీని రూపొందిస్తున్నారు. అరవింద్ కృష్ణ ఓ స్పెషల్ రోల్‌లోకన్పించ నున్నారు. ఈసినిమా ప్రారంభోత్సవ పూజా కార్యక్రమలో నటుడు మురళీమోహన్ పాల్గొని స్క్రిప్టును అందించారు.. డైరెక్టర్ కరుణాకరన్ క్లాన్ ఇచ్చారు.. ఈకార్యక్రమలో డైరెక్టర్ తేజ కాకుమాను, హీరో సోహైల్ తదితరులుఅతిథులుగా పాల్గొన్నారు..హీరోయిన్ వేదిక మాట్లాడుతూ, ఫియర్ మూవీ షూటింగ్ కోసం ఎగ్జయిటింగ్‌గా ఎదురుచూస్తున్నానని అన్నారు.. ఈసినిమాలో సస్పెన్స్, థ్రిల్లర్‌ఎలిమెంట్స్ ఉంటాయన్నారు. నా క్యారెక్టర్ మల్టీ డైమన్షన్‌తో



ఉంటుందన్నారు.. నేను తెలుగులో కాంచన, రూలర్ సినిమాల్లో నటించానని అన్నారు.. ఓ వెబ్‌సిరీస్ చేశానుకానీ, సస్పెన్స్ థ్రిల్లర్ కథలో నటించలేదన్నారు.. డైరెక్టర్ హరిత గోగినేని ఎడ్జ్ ఆఫ్ సీట్ థ్రిల్లర్ స్క్రిప్టు రెడీ చేశారని అన్నారు.. ఈ కథ నాకు చెప్పినపుడు బాగా ఇంప్రెస్ అయ్యానని, స్టోరీ, క్యారెక్టర్ డిజైన్‌లో హరిత చాలా క్లారిటీగా ఉన్నారని తెలిపారు. కొత్త డైరెక్టర్ అని నాకు అన్పించలేదన్నారు. దత్తాత్రేయ మీడియా సంస్థలో పనిచేయటం హ్యాపీగా ఉందన్నారు. అవార్డు విన్నింగ్ ఆర్టిస్టులు, మంచి టెక్నీషియన్స్‌తో ఫియర్ మూవీ చేస్తున్నామని అన్నారు. తప్పకుండా అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నానని తెలిపారు. దర్శకుడు హరిత గోగినేని మాట్లాడుతూ, డైరెక్షన్ చేయటం అనేది నా డ్రీమ్ కాదని, డెస్టినీ అనుకుంటున్నానని అన్నారు. దత్తాత్రేయ మీడియా నా ఫ్యామిలీ బ్యానర్ లాంటిదన్నారు. ఇవాళ మా ఫియర్ సినిమా పూజాకార్యక్రమాలతో ప్రారంభం కావటం ఆనందంగా ఉందన్నారు. ప్రేక్షకులు ఎలాంటి సినిమా నచ్చుతుంది అనేది ఆలోచిస్తూ ఏడాదిపాటు ఈసినిమాకు స్క్రిప్టును రెడీ చేశానని తెలిపారు. ఈస్క్రిప్టుకు వేదికలాంటి హీరోయిన్ దొరకటం సంతోషంగా ఉందన్నారు. మంచి టీం దొరికిందన్నారు. నిర్మాత ఏఆర్ అభి మాట్లాడుతూ, హరిత నా వైఫ్ అని,, మా సంస్థలో లక్కీ లక్ష్మణ్ సినిమాకు వర్క్‌చేసిందన్నారు. ఆమూవీకి చాలా క్రాఫ్ట్స్ సూపర్ విజన్ చేసేదన్నారు. ప్రతిపనిలో డెడికేటెడ్‌గా ఉంటుందని తెలిపారు. స్క్రిప్టును చాలా బాగా రాసుకుందని అన్నారు. ఆ స్క్రిప్టును యాక్సెప్ట్ చేసి హరితకు సపోర్ట్ చేస్తున్న వేదికగారిఇ థాంక్స్ అన్నారు. ఆమె ఛాలెంజింగ్ క్యారెక్టర్‌లో కన్పించబోతోందన్నారు. అలాగే అరవింద్‌కృష్ణ స్పెషల్ రోల్‌చేస్తున్నాడని అన్నారు. కార్యక్రమంలో హీరో అరవింద్ కృష్ణ, సినిమాటోగ్రాఫర్ ఐ ఆండ్రూ తదితరులు మాట్లాడారు.

# కెప్టెన్‌మిల్లర్.. ట్రైలర్ రిలీజ్

సూపర్‌స్టార్ ధనుష్ మోస్ట్ అవైటెడ్ పాన్‌ఇండియా ఫిల్మ్ కెప్టెన్‌మిల్లర్.. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహించారు.. ఈచిత్రం జనవరి 26న తెలుగు రాష్ట్రాల్లో ఏషియన్ మల్టీప్లెక్స్ ప్రై.లి. , సురేష్ ప్రొడక్షన్స్ ద్వారా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధంగా ఉంది.. సంక్రాంతికి జనవరి 12న థియేటర్లలోకి వచ్చిన ఈసినిమా బ్లాక్‌బస్టర్ రిపోర్ట్స్ అందుకుంది..కాగా ఇపుడు తెలుగు ట్రైలర్ విడుదలైంది... కింగ్ నాగార్జున, విక్టరీ వెంకటేష్ తమ సోషల్‌మీడియా హ్యాండిల్స్‌లో థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ధనుష్‌ను టైటిల్ రోల్‌లో కెప్టెన్ మిల్లర్‌గా పరిచయంచేస్తూ బ్రిటీషు పాలనలో భారతదేశంలోని స్వాతంత్ర్యానికి ముందు కాలంలోకి మనల్ని తీసుకెళ్తుంది ట్రైలర్.. ధనుష్ తన గ్రామాన్ని దోచుకోవటానికి ప్రయత్నించే వలసవాదులను ఎదుర్కొంటూ స్థానిక తిరుగుబాటు నాయకుడిగా కన్పించారు. అతన్ని బ్రిటీషువారు డెకాయిట్ అని, స్థానికులు దేశద్రోహి అని పిలుస్తారు. ధనుష యాక్షన్స్ ఇతరుల ప్రవర్తనపై ఆధారపడి ఉందని ట్రైలర్ ద్వారా స్పష్టమైంది..ధనుష్ డిఫరెంట్ అవతార్స్‌లోకన్పించారు.



అద్భుతమైన నటనను కనబర్చి సినిమాను తన భుజాలపై నడిపారు. ప్రియాంక మోహన్ హీరోయిన్‌గా నటించింది.. సందీప్ కిషన, డాక్టర్ శివరాజ్‌కుమార్ కూడ ట్రైలర్‌లో ఆకట్టుకున్నారు. అరుణ్ మాథేశ్వరన్ కథను ఆసక్తికరంగా మలిచారు.. ధనుష్‌ను మునుపెన్నడూ లేని విధంగా ఇంటెన్స్, యాక్షన్ అవతార్‌లో చూపించారు.. సిద్ధార్థ నువి కెమెరా పనితనం అద్భుతంగా ఉంది.. జివి ప్రకాష్‌కుమార్ తన అద్భుతమైన స్కోర్‌తో విజువల్స్‌ను ఎలివేట్ చేశారు. ఈభారీ బడ్జెట్ ఎంటర్‌టైనర్‌ను టిజి త్యాగరాజన్ సత్యజ్యోతి ఫిల్మ్స్, సెంథిల్ త్యాగరాజన్, అరుజన్ త్యాగరాజన్ నిర్మించారు. ప్రొడక్షన్ వాల్యూస్ హై స్టాండర్డ్స్‌లో ఉన్నాయి. ఈచిత్రాన్ని జి.శరవణన్, సాయిసిద్ధార్థ్‌లు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. మొత్తానికి ఈట్రైలర్ సినిమాపై అంచనాలను భారీగా పెంచేసింది.

# పాక్ ఎన్నికల బరిలో తొలి హిందూ మహిళ..



మహిళలు ఎన్నో రంగాల్లో తమ ప్రతిభ చాటుతున్నా కొన్ని దేశాల్లో మాత్రం ఇంకా వెనుకబాటుతనం కనిపిస్తూనే ఉంది. ప్రత్యేకించి రాజకీయాల్లో మహిళల ప్రాతినిధ్యం అనేక దేశాల్లో ఇప్పటికీ ప్రశ్నార్థకంగానే ఉంది. ఇలాంటి ప్రాంతాల్లో దాయాది దేశం పాకిస్థాన్ ముందు వరుసలో ఉంటుంది. దీనిని చెరిపేందుకు అక్కడి ఎలక్షన్ కమిషన్ జనరల్ స్థానాల్లో ఐదు శాతం సీట్లు మహిళలకు కేటాయించేలా నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే ఖైబర్ పఖ్తుంఖ్వాలోని బునేర్ జిల్లా నుంచి హిందూ మహిళైన డాక్టర్ సవీరా పర్కాశ్ నామినేషన్ దాఖలు చేసింది. ఈ క్రమంలో పాకిస్థాన్ ఎన్నికల బరిలో నిలిచిన తొలి హిందూ మహిళగా వార్తల్లో నిలిచింది.

**తండ్రి అడుగుజాడల్లో...** సవీరా పర్కాశ్ తండ్రి ఓమ్ పర్కాశ్ ఇటీవలే డాక్టర్‌గా రిటైరయ్యారు. ఆయన గత 35 ఏళ్లుగా పాకిస్థాన్ పిపుల్స్ పార్టీ (పిపిపి)లో సభ్యుడిగా వ్యవహరిస్తున్నారు. ఈ పార్టీకి బిలావల్ భుట్టో జర్దారీ నేతృత్వం వహిస్తున్నారు. సవీరా గతేడాది అబోటాబాద్ ఇంటర్నేషనల్ మెడికల్ కాలేజీలో వైద్యవిద్యను పూర్తి చేసింది. అయినా తండ్రి అడుగు జాడల్లో నడిచి తన జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేయాలనుకుంది. ఈ క్రమంలోనే బునేర్‌లో పిపిపి మహిళా విభాగానికి జనరల్ సెక్రటరీగా వ్యవహరిస్తోంది. తాజాగా పికె-25 జనరల్ సీటుకు ఆమె నామినేషన్ దాఖలు చేసింది. ఈ క్రమంలో జిల్లాలోనే నామినేషన్ వేసిన మొదటి మహిళగా.. దేశంలోనే మొదటి హిందూ మహిళగా ఘనత సాధించింది.

**మహిళల హక్కులపై ....** నామినేషన్ వేయడమే కాదు. ప్రజలకు తానేం చేయాలనుకుంటోందో కూడా సవీరాకు స్పష్టమైన అవగాహన ఉంది. ఈ సందర్భంగా డాక్టర్‌గా ప్రాక్టీస్ చేసే సమయంలో ఎంతోమంది పేదవారి సమస్యలను దగ్గర్నుంచి గమనించాను. ఎన్నికైన తర్వాత పేదవారి అవసారాలు తీర్చడానికి ప్రయత్నిస్తాను. ఎన్నో సంవత్సరాల నుంచి మహిళలపై వివక్ష కొనసాగుతూనే ఉంది. వారికి సంబంధించిన హక్కులపై అవగాహన కల్పిస్తాను. అలాగే వారు పని చేయడానికి జీవించడానికి అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడానికి ప్రయత్నిస్తానని చెప్పుకొచ్చింది.

**సామాజిక మాధ్యమాల్లో...** ఈ క్రమంలో-బునేర్ ప్రాంతంలోని పలువురు సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు సవీరాకు తమ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నారు 'పితృస్వామ్య వ్యవస్థ ఫలితంగా ఎన్నో ఏళ్లుగా సమాజంలో పలు మూసధోరణులునెలకొన్నాయి. వాటిని బద్దలుకొట్టడానికి సవీరా ముందుకొస్తోంది. బునేర్ ప్రాంతం పాకిస్థాన్‌లో విలీనమై 55 ఏళ్లు దాటింది. ఇన్ని సంవత్సరాల్లో ఈ ప్రాంతం నుంచి ఒక మహిళ ముందుకొచ్చి ఎన్నికల్లో పోటీ చేయడం ఆనందంగా ఉంది' అంటూ తమ మద్దతు ప్రకటిస్తున్నారు.

**ఈసారే అధికం ..** పాకిస్థాన్ ఎలక్షన్ కమిషన్ విడుదల చేసిన గణాంకాల ప్రకారం రానున్న సార్వత్రిక ఎన్నికల కోసం మొత్తం 28,626 మంది నామినేషన్ దాఖలు చేశారు. ఇందులో 11 శాతానికి పైగా అంటే 3139 మంది మహిళలు ఉన్నారు. 2013, 2018 ఎన్నికలతో పోల్చితే ఈ సంఖ్య



అధికం. 2013లో 1171 మంది మహిళలు నామినేషన్ పత్రాలు దాఖలు చేయగా.. 2018 ఆ సంఖ్య 1687కి పెరిగింది. ❑



శీతకాలంలో చర్మసంరక్షణపై ప్రత్యేకంగా దృష్టిపెట్టాల్సిందే ! ఈ కాలంలో సహజంగా చర్మం

# చలిలో చర్మసంరక్షణ

మెరవాలంటే ఇవి పాటించేయండి..

- చలిగాలులకి మృతకణాలు పేరుకుపోయి, చర్మం పొడిబారడమే కాదు కళావిహీనంగానూ కనిపిస్తుంది. అందుకే ఇంట్లోనే వారానికోసారైనా స్క్రబ్ చేసుకోవలి. తర్వాత కిచెన్‌లో దొరకే వాటితో ఫేస్‌మాస్క్ వేసుకుంటే ముఖం మృదువుగా, తేటగా కనిపిస్తుంది.
- వాతావరణం చల్లగా ఉందనో.. దాహంగా లేదనో నీటిని తాగడానికి బద్ధకిస్తుంటాం. కానీ తరచూ కొద్దికొద్దిగా నీటిని తాగుతూ ఉండాలి. ఇలా చేయడం వల్ల శరీరంలోని మలినాలు బయటకి పోయి చర్మం కాంతిమంతంగా, తేమగా కనిపిస్తుంది.
- చలికి ఉదయాన్నే నిద్ర లేవాలనిపించదు. కానీ కాస్త ఓపిక చేసైఉకుని వేకువజామున మేల్కోవడానికి ప్రయత్నించండి. కనీసం ఇంట్లో అయినా నడవడం, నిలబడి జాగింగ్ వంటివి పావుగంటైనా చేస్తే శరీరం దృఢంగా మారడంతో పాటు ముఖం తాజాగా కనిపిస్తుంది.
- ఉదయం, సాయంత్రం ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి. తర్వాత మాయిశ్చరైజర్‌తో పాటు ఎండలోకి వెళితే సన్‌స్క్రీన్ లోషన్ తప్పనిసరి. వీటితో పాటు వేళకు నిద్రపోవడం, అదీ కనీసం ఏడుగంటలకు తక్కువ కాకుండా చూసుకుంటే సరి. ముఖంపై పూతలు అవసరం లేకుండానే మెరిసిపోవచ్చు. ❑

# ప్రయాణంలో వాంతులా?

కొందరు ప్రయాణాలు చేయడం అంటేనే హడలెత్తిపోతుంటారు. దీనికి కారణం మోషన్ సిక్‌నెస్, బస్సు, కారు, రైలు ఇలా దేనిలో ప్రయాణిస్తున్నా వాంతులు, వికారం, తల తిప్పటం వంటి సమస్యలు ఇబ్బంది పెడుతుంటాయి. దీన్నుంచి బయట పడాలంటే ఈ చిట్కాలు చూసేయండి.


**అల్లంతో :** ఇది వికారం, వాంతులు వంటి లక్షణాలు నుంచి ఉపశమనం కలిగిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ప్రయాణాలు చేసేటప్పుడు అల్లం క్యాండీలను తీసుకొని నోట్లో వేసుకుని చప్పరిస్తూ ఉండండి. సమస్య తగ్గుతుంది.

ఇందులో ఉండే ఆమ్లాలు జీర్ణక్రియను మెరుగు పరుస్తాయి. ప్రయాణం చేసేటప్పుడు పుదీనా ఆకుల వాసన చూడడం లేదా టీ తాగటం వంటివి చేయండి. ఇవి అజీర్తి, ఉబ్బరం వంటి సమస్యలకు చెక్ పెట్టి వికారాన్ని తగ్గిస్తాయి.

**యాలకులు :** వీటిలో అజీర్తి, ఉబ్బరం, వికారం వంటివాటి



నుంచి ఉపశమనం ఇచ్చే లక్షణాలు ఉంటాయి. వీటిని వాసన చూడటం, నమలడం వల్ల ఉపశమనం కలుగుతుంది. అలానే త్రిఫలాలు అంటే ఉసిరి, తానికాయ, కరక్కాయలను చూర్ణంగా చేసి తీసుకున్నా లేదా చప్పరించినా చాలు. ఈ లక్షణాలు తగ్గుతాయి. అలానే ప్రయాణానికి ముందు కడుపు నిండా తినొద్దు. వేపుళ్లు, మసాలా, నూనె, పుల్లటి పదార్థాల జోలికి అసలు వెళ్లొద్దు. వీటి ద్వారా ఇంకాస్త వికారం పుడుతుంది. దాంతోపాటు ఒంట్లో నీటి శాతం తగ్గకుండా చూసుకోవటమూ తప్పనిసరి. ❑









# చిన్నారులకు క్లిప్పుల జడలు

చిన్నారి జట్టు.. బేబీ కట్ అయితే ఒక టిక్‌టాక్ పెట్టేస్తాం. అదే వెంట్రుకలు కాస్త పొడుగ్గా ఉంటే హెడ్ బ్యాండుల్లాంటివి వాడుతుంటాం. అప్పుడప్పుడు చిన్న జడలు కట్టి రబ్బరు బ్యాండ్లూ వేస్తుంటాం. కానీ ఎప్పుడూ అవేనా.. అలాంటి క్లిప్పులూ, బ్యాండ్లతోనే చక్కని హెయిర్ స్టైల్‌ని తెప్పిస్తే అందరిలో పాపాయి ప్రత్యేకంగా కనిపించదూ! మరయితే ఎప్పుడు వాడేవి పక్కన పెట్టి కొత్తగా వస్తున్న ఈ హెయిర్ యాక్సెసరీల్ని ఒక్కసారి ప్రయత్నించి చూడండి.. అమ్మాయి ముస్తాబంతా వేసుకునే డ్రెస్సూ, హెయిర్ స్టైల్ మీదే ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. అందుకే పెద్దవాళ్ల విషయంలోనే కాదు, బుజ్జాయిల్నీ ముద్దుగా రెడీ చేయాలన్నా ముందుగా ఫోకస్ పెట్టేది మంచి దుస్తులూ, చక్కని జుట్టు అలంకరణపైనే. నిజమే కానీ డ్రెస్సుల్లో అయితే బోలెడన్ని వెరైటీలు దొరుకుతాయి. హెయిర్ విషయంలోనే అంతగా ఆప్షన్లు కనిపించవుగా అనుకుంటారు చాలామంది. ఇదిగో ఇప్పుడా మాటను కొట్టేస్తూ ఎన్నో రకాల హెయిర్ యాక్సెసరీలూ వచ్చాయి. పెద్దల కోసం అందుబాటులో ఉండే హెయిర్ పిన్నులూ, క్లిప్పులూ, బ్యాండ్లూ..ఇంతకు ముందు పిల్లల కోసం రకరకాల బొమ్మలూ, చూడచక్కని రంగుల్లో తయారై వస్తే.. ఈ మధ్య ఇంకొంచెం కొత్తదనాన్ని వెంటేసుకుని ఒక క్లిప్పుతోనే జుట్టు లుక్కుని మార్చేలా దొరుకుతున్నాయి.













# అటుకుల కేసరి..



**కావలసినవి :** అటుకులు, చక్కెర- కప్పు చొప్పున, నెయ్యి- అర కప్పు, యాలకుల పొడి-అర చెంచా, జీడిపప్పు, కిస్మిస్-అర కప్పు, కుంకుమ పువ్వు.

**తయారీ :** ముందుగా కడాయిలో నెయ్యి వేసి అటుకులు వేయించాలి. వేడి తగ్గాక కొంచెం బరకగా పొడి చేసుకోవాలి. ఇందులో నెయ్యి, కొద్దిగా నీళ్లు పోసి ఉండలు రాకుండా ఉడికించాలి. పంచదార వేస్తూ కలియ బెట్టాలి. దగ్గరగా అయ్యాక.. నేతిలో వేయించిన జీడిపప్పు, కిస్మిస్, కుంకుమ పువ్వు వేసి కలపాలి. అంతే కేసరి రెడీ. ❑

# మతి మరుపునకు పలు కారణాలు!

**ప్రశ్న:** మా అమ్మాయి రాత్రంతా కష్టపడి చదివినదంతా ఉదయానికి మరచిపోతున్నాది. ఆమె పదవ తరగతి చదువుతోంది. ఇక రెండు నెలల్లో పరీక్షలు రాయాల్సి ఉంది. పదవతరగతికి వచ్చిన మొదటి రోజుల్లో బాగానే ఉండేది. రాను రాను మతిమరుపు సమస్య పెరిగి పోతున్నది. గత రెండు నెలల నుంచి విపరీతమైన తలనొప్పి వస్తోంది. డాక్టరు పరీక్షలు చేసి మైగ్రెయిన్ తలనొప్పిగాతేల్చి చెప్పారు. మానసిక ఒత్తిడి తగ్గించుకోమని సలహాఇచ్చారు. నొప్పి వచ్చినపుడు వేసుకోవడానికి మాత్రలు ఇచ్చారు. పబ్లిక్ పరీక్షలు కావడంతో కొంత ఎక్కువ సేపు చదవక తప్పదు. ఒత్తిడి అనుకుంటే మంచి మార్కులు రావు.కాబట్టి తట్టుకుని లక్ష్యాన్ని సాధించమని ధైర్యం చెపుతున్నాము. అయినా ఆమెలో ఆత్మవిశ్వాసం కలగడం లేదు. గతనెల రోజుల నుంచి అన్నం తినడం కూడ తగ్గించి వేసింది కనీసం ఒక కిలో బరువు తగ్గి ఉంటుంది. గతకొంత కాలంగా ఎక్కువసేపు స్నానం చేస్తున్నది. రోజు అర్థగంటవరకు బాత్‌రూంలోనే ఉంటున్నది. ఒక్కోసారి ఇంకా ఎక్కువ సమయం గడిపేస్తున్నది. రెండు నెలల నుంచి రుతుక్రమం ఆలస్యం అవుతున్నది. ఆమె బాధ చూసి మార్కులు తగ్గినా ఫరవాలేదని చెప్పాము. అయితే ఆమె అందుకు సమ్మతించడం లేదు. ఎలాగైనా ర్యాంకు సాధించాలంటుంది. ఒక్కోసారి తనలో తాను కుమిలిపోయి కన్నీళ్ళు పెట్టుకుంటున్నది. కొద్ది రోజుల క్రితం ర్యాంకు సాధించకపోతే ఆత్మహత్య చేసుకుంటానని తన స్నేహితురాలితో చెప్పిందట. ఈ పరిస్థితులలో ఆమెలో ఆత్మవిశ్వాసం పెంచడం ఎలాగో అర్థం కావడం లేదు. అలాగే అంత బాగా చదివినా మరచిపోవడానికి కారణం అర్థం కావడం లేదు. ఈ పరిస్థితులలో మా అమ్మాయిని ర్యాంకు సాధించేలా చదివించడానికి తగిన సూచనలు చెప్పండి. ఒత్తిడి నుంచి బయట పడటానికి తగిన సలహాలు, మార్గాలు సూచించండి.

- ప్రసన్నలక్ష్మి, కాకినాడ

**జవాబు :** అమ్మా మీ అమ్మాయి భయం, ఆందోళన, ఒత్తిడి, నిద్ర లేమితో బాధపడుతున్నదని భావించక తప్పదు. సహజంగా అర్థం చేసుకుని చదివిన అంశాలు గుర్తుంటాయి. చదివిన పాఠశాల సారాంశం లేదా భావన ఎక్కువ కాలం గుర్తుంటుంది. అయితే వాక్యాలు, పదాలు మక్కికి మక్కి అలాగే గుర్తుండవు. రోజులు గడిచే కొద్ది చెరిగిపోతాయి. ఉదాహరణకు మనం ఒక సినిమా చూస్తే అందులోని సారాంశం దీర్ఘకాలం గుర్తుంటుంది. అందులోని హీరో, హీరోయిన్ కూడ గుర్తు ఉంటుంది. అయితే నిర్మాత, పాటల రచయిత సహనటులు, ఇతర అంశాలు కొద్ది రోజుల్లో మరచి పోతాము అయితే సినిమాల మీద ఎక్కువ ఆసక్తి ఉన్న వారికి అన్ని విషయాలు ఎక్కువ రోజులు గుర్తుంటాయి. అంటే ఇక్కడ ప్రాధాన్యత, ఆసక్తిని బట్టి జ్ఞాపక శక్తి ఆధారపడి ఉంటుంది. మనలో ప్రతి వారికి అప్పుడప్పుడు తాళాలు, సెల్‌ఫోన్, ఇతర వస్తువులు మరచి పోవడం అనుభం అయిన అంశం దీనికి కారణం మనసు మరొక ముఖ్యమైన అంశం గూర్చి ఆలోచించడం లేదా మరొక విషయంలో నిమగ్నం కావడం వల్ల తాత్కాళికంగా మరచి పోతుంటాము. అయితే కొద్ది రిలాక్స్ కాగానే గుర్తుకు వస్తాయి. రాత్రంతా వేలుకుని పని చేయడం వల్ల మరసటి రోజు సామర్థ్యం క్షీణించడం, చిన్న చిన్న విషయాలు మరచి పోవడం అనుభంలోని అంశమే. అర్థంకాని అంశాలు కూడ మరచి పోతుంటాము. అందుకే అర్థం కాని చదువు వ్యర్థం అంటుంటారు. ఆకలి, దప్పిక, నీరసం, నిరుత్సాహం ఉన్నప్పుడు కూడ కొన్ని చిన్న, చిన్న అంశాలు మరిచి పోతుం టారు. మానసిక ఒత్తిడి, డిప్రెషన్ వల్ల కూడ కొన్ని విషయాలు సమయానికి గుర్తుకు రావు. విద్యార్థులకు మూల సూత్రాల పై పట్టులేక పోయినా చదివిన విషయాలు గుర్తు ఉండవు. అతి తక్కువ మందిలో హార్మోన్ల సమస్యలు, మానసిక రుగ్మతలు జ్ఞాపక శక్తిని క్షీణింప జేస్తుంటాయి. తలకు గాయాలు తగిలిన వారిలో చాలా అరుదుగా జ్ఞాపక శక్తి క్షీణిస్తుంది. అంటే మతి మరుపుకు పలు కారణాలు ఉంటాయి.



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు



వాటిని తెలుసుకుంటే పరిష్కార మార్గాలు సులభంగా స్ఫురిస్తాయి. నిద్రలేమి వల్ల చదివింది మరచిపోతున్నామని తెలిస్తే సరిపడినంత నిద్రపోతే చాలు. చదివింది అర్థం కానప్పుడు కొంత శ్రద్ధ తీసుకుని మూల సూత్రాలు నేర్పిస్తే సరిపోతుంది. అలాగే ఇతర కారణాలు పరిశీలిస్తే పరిష్కారం తెలుసుకోవచ్చు. ఇక మీ అమ్మాయి విషయానికి వస్తే భయం, ఆందోళన, ఒత్తిడి ప్రధాన కారణంగా భావించాలి. అతిగా ఊహించుకోవడం, నిద్రలేమి ఇందుకు ప్రధాన కారణంగా చూడాలి. కాబట్టి ముందు ఆమె దృక్పథం మార్చడానికి ప్రయత్నించండి. ర్యాంకులే జీవితంకాదు, ప్రతివారికి ర్యాంకులు రావు అన్న వాస్తవాలను అర్థమయ్యేలా చెప్పండి. పదునులేని కత్తితో చక చకా కోయలేము, మూల సూత్రాల పట్ల అవగాహన లేకపోతే చదివింది అర్థంకాదు, మెదడుకు ఎక్కదు అన్న విషయం గుర్తించేలా చేయండి. ఆమె బరువు తగడం, రుతుక్రమంలో తేడాలు రావడం, స్నానం ఎక్కువ సేపు చేయడం మానసిక సమస్యగా గుర్తించి కౌన్సెలింగ్ చేయించండి. ఆమెలో ఒక మోస్తరు డిప్రెషన్ కూడా ఉన్నట్టు ఉంది. ఇది కూడ కౌన్సెలింగ్ ద్వారా తగ్గి పోతుంది. రోజు తగినంత సేపు నిద్రపోయేలా జాగ్రత్త పడండి. అర్థంకాని అంశాలను ఓర్పుగా నేర్పండి. సమతుల ఆహారం, వ్యాయామం, ధ్యానం వల్ల మెదడు చురుగ్గాపని చేస్తుందని గుర్తించండి. ❑

వ్యధ

# ప్రసాద ప్రాప్తి !

ఆధ్యాత్మికం

**సాయిబాబా వర్థంతి** కార్యక్రమాలు కాశీలో జరుపుదామని ఉపాసనీ బాబాకు ఆలోచన వచ్చింది. 1920 ఏప్రిల్ నెలలో హనుమ జయంతికి ఆ కార్యక్రమాలు ముగిసాయి. 11 రోజులపాటు ఘనంగా జతగిన ఆ కార్యక్రమాలు ముగిసాయి.ఏప్రిల్ 3, 1920న హనుమజయంతితో ముగిసినవి. 12వ రోజున సంతర్పణ కార్యక్రమం ఉన్నది. దానికి రావ్ సాహెబ్ సాఠే, బాపూ సాహెబ్ జోగ్, యశ్వంతరావ్ జోరవేకే, మెహర్ బాబా, దుర్గాబాయి మొదలైన వారు విచ్చేసారు. ఉపాసనీ మహారాజు అందుకుగాను కాశీలో ఒక హనుమాన్ మందిరం వద్ద ఏర్పాట్లు చేయించారు. శతచండీ యాగాన్ని నిర్వహించారు. నలభైమంది బ్రాహ్మణులతో భగవద్గీత, రామగీత, సప్తశతి, ఆధ్యాత్మ రామాయణము, విష్ణు సహస్ర నామము పారాయణ చేయించారు ఉపాసనీ. సాయిబాబాకు ఇతర గురువులకు ఉత్తర క్రియలు జరిపారు ఆయన. పరిసమాప్తి కార్యక్రమంగా అన్న దానము ఏర్పాటు చేశారు. కొన్ని వేలమందికి సంతర్పణ ఏర్పాట్లు ఘనంగా చేశారు. సాయి బాబా పెద్ద చిత్రపటం అందరి దృష్టిని ఆకర్షించిందని వేరుగా చెప్పనక్కర లేదు. సాయిబాబాకు ఇతర గురువులకు ఉత్తర క్రియలు జరిపారు ఆయన. పరిసమాప్తి కార్యక్రమంగా అన్న దానము ఏర్పాటు చేశారు. సాయిబాబా ఫోటోను చూచిన కొందరు ఛాందసులు సాయిబాబా మహమ్మదీయుడు. మహమ్మదీయుని పేర జరిగే అన్న సంతర్పణలో మేము భుజించము అన్నారు. వారిని చూచి మిగిలిన వారు వంత పాడారు. ఇది ఉపాసనీకి పరీక్షవంటిది అయింది. ఉపాసనీ తాను కూడ ఒక బ్రాహ్మణుడేనని, సద్గురుమూర్తి సాయి బాబా సకల మతాలకు అతీతుడని వారికి ఎంత గానో నచ్చ చెప్పాడు. కానీ, ఆ బ్రాహ్మణులందరు ఒకే మాట మీద ఉన్నారు. ఉపాసనీ దక్షిణగా రూ.5/- బదులు రూ.15/- ఇస్తానన్నాడు. వారు కొంత మెత్తబడ్డారు. సాయి ఫొటోను కిందకి దింపితే చాలు అన్నారు. ఫొటోనే గదా కాసేపు పక్కన పెడదాం అనే ఆలోచనే రాలేదు ఉపాసనీకి. పరబ్రహ్మ స్థాయి లోని సాయిని నేలబారుగా దిగజార్చ లేదు. మీరు భోజనం చేయక పోయినా ఫరవాలేదు, అని గంగ బడ్డున జరిగే అన్న దానానికి రమ్మని కాశీలో చాటింపు చేయించాడు. ఆ చాటింపు విని సుమారు 15వేల మంది వచ్చి భోజనం చేశారు. కాశీ పండితులు బేరానికి వచ్చారు. వారికి ఉపాసనీ లొంగలేదు. ప్రసాదం ఎవరికి ప్రాప్తమో ఎవరికి ఎరుక?



- యం.పి.సాయినాథ్



# కోహ్లీ గోల్డెన్ డకౌట్!

**బెంగళూరు:** ఆఫ్ఘనిస్తాన్‌తో మూడో టి20లో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్‌కోహ్లీ పూర్తిగా నిరాశపరిచాడు. తొలిబంతికే ఔట్ అయి పెవిలియన్ చేరాడు. కాగా టి20 ప్రపంచకప్ 2024కు ముందు టీమిండియా చివరిగా ఆడుతున్న ఈసిరీస్‌తోనే కోహ్లీ అంతర్జాతీయ టి20లత్లో పునరాగమనంచేసాడు. తొలిమ్యాచ్‌కు దూరం అయిన కోహ్లీ ఇండోర్‌లోజరిగిన రెండో మ్యాచ్‌తో రీఎంట్రీ ఇచ్చాడు. మొత్తంగా 16 బంతుల్లో 29 పరుగులతో రాణించాడు. బెంగళూరులో జరిగే మూడో టి20లో మాత్రం పూర్తిగా విఫలం అయ్యాడు. ఓపెనర్ యశస్విజైస్వాల్ నాలుగు పరుగులకే ఔట్ అయ్యాడు. ఆ స్థానంలో క్రీజులోకి వచ్చిన కోహ్లీ గోల్డెన్ డకౌట్‌గా వెనుదిరిగాడు. ఆఫ్ఘన్ పేసర్ ఫరీద్ అహనమద్ బౌలింగ్‌లో ఇన్నింగ్స్ మూడో ఓవర్ నాలుగో బంతికి పుల్‌షాట్ ఆడేందుకు ప్రయత్నించిన కోహ్లీ విఫలం అయ్యాడు. ఈక్రమంలో మిడాఫ్‌లో ఫీల్డింగ్‌చేస్తున్న ఇబ్రహీం జద్రాన్‌కు క్యాచ్ ఇచ్చి పరుగులు లేకుండానే డకౌట్ అయ్యాడు. తద్వారా అంతర్జాతీయ టి20 కెరీర్‌లో తొలిసారిగా కోహ్లీ గోల్డెన్‌డకౌట్ నమోదుచేసాడు. అదికూడా ఐపిఎల్‌లో తన సొంతమైదానం అయిన చిన్నస్వామి స్టేడియంలో ఈచెత్తరికార్డుమూటగట్టుకున్నాడు.

## ధోనీపై మాజీ బిజినెస్ పార్టనర్స్ పరువునష్టం దావా



**న్యూఢిల్లీ:** టీమిండియామాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీపై ఆయన మాజీ వ్యాపార భాగస్వాములు పరువునష్టం కేసు దాఖలుచేసారు. ఢిల్లీ హైకోర్టు గురువారం విచారణచేపట్టనున్నది. మాజీ వ్యాపార భాగస్వాములు తనను రూ.15 కోట్ల మేర మోసం చేసారంటూ ధోనీ ఇటీవల కోర్టును ఆశ్రయించారు. ఈకేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆర్కా స్పోర్ట్స్ డైరెక్టర్లు మిహిర్ దివాకర్, సౌమ్య దాస్‌లు ఇపుడు దోనీపై పరువునష్టం దావావేసారు. తమపై తప్పుడు ఆరోపణలుచేసి తమ పరువుకు భంగం కలిగించారని, ఆయన నష్టపరిహారంచెల్లించాలని వారు ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలుచేసారు. తమపై అవాస్తవాలనుప్రచారంచేయకుండా సామాజిక మాధ్యమాలు మీడియా సంస్థలను కట్టడిచేయాలనికోరారు. వీరి అభ్యర్థనపై హైకోర్టు శుక్రవారం విచారణ జరపనున్నది. ప్రపంచ వ్యాప్తంగా క్రికెట్ అకాడమీలు ఏర్పాటుచేసేందుకు ఆర్కా స్పోర్ట్స్ మేనేజ్‌మెంట్ సంస్థ 2017లో ధోనీతో ఒప్పందంచేసుకుంది. ఫ్రాంచైజీ ఫీజులు లాభాల్లో వాటానుక్రికెటర్‌కు చెల్లించాల్సి ఉంటుంది. ఈ ఒప్పందంలోని షరతులను పాటించలేదని, ధోనీ వైదొలిగారు. తనకు రావాల్సిన చెల్లింపులపై ఆయన కోర్టును ఆశ్రయించారు. కంపెనీకి చెందిన మిహిర్‌దివాకర్, ఆయనభార్య సౌమ్యదాస్‌పై ఆయన క్రిమినల్‌కేసు దాఖలుచేసారు. ఈ ఆరోపణలన్నీ అవాస్తవమని దివాకర్‌కొట్టిపారేసారు. కోర్టులో ఉండగానే దోనీ న్యాయవాది ప్రెస్‌మీట్‌పెట్టడాన్ని అభ్యంతరం వ్యక్తంచేసారు. తమ ప్రతిష్ట దెబ్బతీసారంటూ తాజాగా దావావేసారు.



బుధవారం న్యూఢిల్లీలో షూటర్ ఇషా సింగ్‌కు అర్జున అవార్డును అందజేస్తున్న కేంద్ర క్రీడల మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్

ఆట



# భారత్ టాప్ ర్యాంకర్‌గా ప్రజ్ఞానంద

**న్యూఢిల్లీ:** చెస్ యువ సంచలనం గ్రాండ్‌మాస్టర్ ప్రజ్ఞానంద చరిత్ర సృష్టించాడు. తన కెరీర్‌లోనే తొలిసారి చెస్ దిగ్గజం విశ్వనాథన్ ఆనంద్‌ను దాటి భారత టాప్ ర్యాంకర్‌గా అవతరించాడు. బుధవారం జరిగిన టాటా స్టీల్ మాస్టర్స్ టోర్నమెంట్ నాలుగోరౌండ్‌లో ప్రపంచ ఛాంపియన్ డింగ్ లిరెన్(చైనా)ను ఓడించడంతో ఈ రికార్డుసాధించాడు. ప్రస్తుతం ఫిడే ర్యాంకింగ్స్ప్రకారం ప్రజ్ఞానంద 2748.3 పాయింట్లతో11వ స్థానంలో ఉన్నాడు. విశ్వనాథన్ ఆనంద్ 2748 పాయింట్లతో 12వ స్థానంలోకొనసాగుతున్నాడు.

దీనితో భారత్ తరపున టాప్ ప్లేయర్‌గా ఈ యువ గ్రాండ్ మాస్టర్ అగ్రస్థానంలోకి ఎగబాకాడు. అంతే కాదు విశ్వనాథన్ ఆనంద్ తర్వాత క్లాసికల్‌చెస్ విభాగంలో ప్రపంచ ఛాంపియన్‌ను ఓడించిన రెండో భారతీయుడిగా నిలిచాడు.

భారత నంబర్ వన్ ప్లేయర్‌గా ప్రజ్ఞానంద అవతరించడంపై ఆదానిగ్రూప్‌ఛైర్మన్ గౌతమ్ ఆదాని ప్రశంసలు కురిపించారు. అద్భుతమైన క్షణాలు,ప్రపంచ ఛాంపియన్‌ను ఓడించి ఈ ఘనత అందుకున్నావు.

నిన్నుచూసి ఈ దేశం గర్వపడుతోందని అభినందించారు. ప్రజ్ఞానందకు ఆర్థికంగా అండగా ఉంటామని ఇటీవల ఆదాని గ్రూప్ ప్రకటించింది. గత ఏడాదిజరిగిన చెస్ ప్రపంచకప్‌లో ప్రజ్ఞానంద కొద్దిలో టైటిల్ కోల్పోయాడు. అయినా ఫైనల్‌లో దిగ్గజ ఆటగాడు కార్ల్‌సన్‌కు గట్టిపోటీనిచ్చి అందరినీ ఆకట్టుకున్నాడు.

# ప్రేమించి పెళ్లాడిన శివమ్‌దూబే!



**ముంబయి:** టీమిండియా స్టార్‌ఆల్‌రౌండర్ శివమ్‌దూబే టాక్ ఆఫ్‌ది ఇండియా క్రికెట్ అయ్యాడు. ఆఫ్ఘనిస్తాన్‌లో మూడు టి20ల సిరీస్‌లో తొలి రెండుమ్యాచ్‌ల్లో అర్థశతకాలతో సత్తాచూపించాడు. బౌలింగ్‌లోనూ మెరుగైన ప్రదర్శనచేసి భారత విజయాల్లో కీలకపాత్రపోషించాడు. స్టార్ ఆల్‌రౌండర్ హార్థిక్‌పాండ్యా ప్లేస్ భర్తీచేస్తున్నాడు. కాలుకదపకుండా స్పిన్నర్లను చీల్చి చెండాడతాడు. సిక్స్‌లు బాదేస్తాడు. అందుకేటీమిండియా మేనేజ్‌మెంట్ ఆతడిని ఎంపికచేసింది. ఇక ఆతని వ్యక్తిగత జీవితం ఇపుడు చర్చకు వస్తోంది. ఆతని ప్రేమ కథ ఇపుడు ఫ్యాన్స్‌ను ఆకట్టుకుంటోంది. తన ప్రియురాలు అంజుమ్‌ఖాన్‌తో సుదీర్ఘకాలం ప్రేమాయణం నడిపిన శివమ్‌దూబే 2021లో పెళ్లిచేసుకున్నాడు. ఇరుకుటుంబాలు అభ్యంతరాలు తెలిపినా వారిని ఒప్పించి పెళ్లిచేసుకున్నాడు. యుపికి చెందిన అంజుమ్‌ఖాన్ ఆలిఘర్ ముస్లిం వర్సిటీలో డిగ్రీపూరినతచేసింది. మోడల్ అయిన ఆమె అనేక హిందీ సీరియల్స్‌తోపాటు పలు ముస్లిం ఆల్బమ్స్‌లో నటించింది. ఇక దూబే అంజుమ్‌ఖాన్‌లకు 2022లో ఒక బాబు పుట్టాడు. సోషల్ మీడియాలో చురుకుగా ఉండే ఈ జంట ఎప్పటికప్పుడు తమ ఫోటోలు షేర్‌చేసానతరు. ఐపిఎల్‌లో సిఎస్కేకు ఆడుతున్న శివమ్‌దూబే ధోనీ సారథ్యంలో రాటుదేలిపోయాడు.

# స్టీవ్‌స్మిత్‌కు షాకిచ్చిన యువ ప్లేయర్!



**అడిలైడ్:** ఆస్ట్రేలియాలో ఇపుడు టెస్టు సందడి కొనసాగుతోంది. పాకిస్థాన్‌తో టెస్టుసిరీస్‌ను 3-0తో క్లీన్‌స్వీప్‌చేసిన ఆసీస్ ఇపుడు వెస్టిండీస్‌తో రెండు టెస్టుల సిరీస్ ఆడుతోంది. మొదటి టెస్టులో తొలిరోజు ఆటముగిసేసరికి ఆసీస్ 59 పరుగులకు రెండు వికెట్లు నష్టపోయింది.క్రీజులో ఖవాజా30 పరుగులతోను కామెరూన్‌గ్రీన్ ఆరుపరుగులతో ఉన్నారు.సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియాకు ఆరంభంలోనే తొలి వికెట్ నష్టపోయింది. ఓపెనర్‌గా వచ్చిన స్టీవ్‌స్మిత్ 12 పరుగులకే ఔట్ అయ్యాడు. ఈ మ్యాచ్‌తో అరంగేట్రంచేసిన షామర్ తన తొలిబంతికే స్మిత్‌ను ఔట్‌చేసి షాక్ ఇచ్చాడు. తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన లబుషేన్ 10ని కూడా షామర్ పెవిలియన్‌కు పంపించాడు. స్మిత్ తన టెస్టు కెరీర్‌లో తొలిస్థానంనుంచి తొమ్మిది స్థానాలవరకూ బ్యాటింగ్‌కు రావడం గమనార్హం. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌చేసిన వెస్టిండీస్ 188 పరుగులకే ఆలౌట్ అయింది. ఆదిలోనే ఓపెనర్లు చంద్రపాల్ ఆరు, బ్రాత్‌వైట్ 13ను కమ్మిన్స్ ఔట్‌చేసాడు. తర్వాత వచ్చిన అథనాజ్ 13కూడా ఎక్కువ సేపు క్రీజులో నిలవకపోవడంతో విండీస్ 52 పరుగులకే వికెట్లుకోల్పోయింది. ఈదశలో బ్యాటింగ్‌కు వచ్చిన హోడ్జ్ 12తో కలిసి మెకంజీ 50 పరుగులతో ఇన్నింగ్స్ చక్కదిద్దాలనిచూసాడు. నాలుగో వికెట్‌కు 46 పరుగులుజోడించారు. ఈక్రమంలోనే మకంజీ అర్థసెంచరీ చేసాడు. హేజిల్‌వుడ్ చెలరేగడంతో వెస్టిండీస్ బ్యాటర్లు వరుసగా క్యూకట్టారు. 133 పరుగులకే తొమ్మిది వికెట్లు కోల్పోయింది. చివరి వికెట్‌కు 17 పరుగులుచేసిన రోచ్‌తో కలిసి షామర్‌జోసెఫ్ 36 పరుగులుచేసి 55 పరుగుల భాగస్వామ్యం తెచ్చాడు. వెస్టిండీస్ ఇన్నింగ్స్‌లో ఇదే మంచి భాగస్వామ్యం. ఆసీస్ బౌలర్లలో కమిన్స్, హేజిల్‌వుడ్ చెరోనాలుగు వికెట్లు స్టార్క్, నాథన్ లయన్ తలో వికెట్‌తీసారు.

# కివీస్‌తో మ్యాచ్‌లో పాక్ బ్యాటర్‌కు అవమానం



**ఆక్లాండ్:** న్యూజిలాండ్ పాకిస్థాన్ మధ్య డునెడిన్‌వేదికగా జరిగిన మూడో టి20 మ్యాచ్‌లో పాక్ బ్యాటర్‌ఫకర్‌ఝమాన్ ఔట్ కాగానే ఆజంఖాన్‌క్రీజులోకి వచ్చాడు. ఈక్రమంలో స్టేడియంలో పాటలను డీజే ప్లేచేయడాన్ని తీవ్రంగా అవమానించినట్లు ఫీలయ్యాడు. డబ్లుడబ్ల్యుఈ రెజ్లర్లు వచ్చేటపుడు ప్లేచేసే ది బిగ్‌షో థీమ్‌సాంగ్‌ను ప్లేచేసాడు. దీనితో పాక్ ఫ్యాన్స్ డీజెతోపాటు కివీస్ జట్టు తీరుపైనా తీవ్ర అసహనం వ్యక్తంచేసారు. ఒక క్రికెటర్‌ను ఇలా అవమానించడం తగదని ధ్వజమెత్తారు.న్యూజిలాండ్ పాకిస్థాన్‌మధ్య డునెడిన్ వేదికగా జరిగిన మూడో టి20 మ్యాచ్‌లోభాగంగా ఫకర్‌జమాన్ ఔట్ కాగానే ఆజంఖాన్‌క్రీజులోకి వచ్చాడు. ఈ క్రమంలో స్టేడియంలో పాటలను ప్లేచేస్తున్న డీజే దిబిగ్‌షో థీమ్‌సాంగ్‌ప్లేచేసాడు. దీనిపై పాకిస్థాన్ ఫ్యాన్స్ ఎక్స్ వేదికగా మండిపడుతున్నారు.

# వాణిజ్యం

# కుప్పకూలిన స్టాక్ సూచీలు

## సెన్సెక్స్, నిఫ్టీల్లో అమ్మకాల ఒత్తిడి

**ముంబయి, జనవరి 17:** దేశీయ స్టాక్ సూచీలు భారీ నష్టాల్లో ముగిసాయి. సెన్సెక్స్, నిఫ్టీలపై అమ్మకాల ఒత్తిడి మరింత పెరిగింది. పశ్చిమాసియాలో వాతావరణం, వడ్డీరేట్ల కోత అంశంలో ఆశలు ఆవిరి కావడం వంటివి ప్రభావితం చేసాయి. దేశీయ సూచీల్లోప్రధాన కంపెనీ హెచ్‌డిఎఫ్‌సి షేర్లు భారీ ఎత్తున నష్టపోయాయి. వరుసలాభాలతో సూచీలు గరిష్టాలకు వెళ్లినతర్వాత మదుపరులు లాభాల స్వీకరణకు దిగడం కూడా మరో కారణంగా కనిపిస్తోంది. దీనితో సెన్సెక్స్ 1600 పాయింట్లు కుపైగా నష్టపోగా, నిఫ్టీ మళ్లీ 21,500 స్థాయికి చేరింది. 16 నెలల తర్వాత సెన్సెక్స్‌కు ఇదే అత్యధికనష్టం. 2022 జూన్13న సెన్సెక్స్ 1456 పాయింట్లు నష్టపోయింది. క్రితం ముగింపు 73,128 పాయింట్లతో పోలిస్తే ఈ ఉదయం సెన్సెక్స్ 71,998.93 పాయింట్ల వద్ద భారీ నష్టాలతోప్రారంభం అయింది. రోజంతా అదే ఒరవడి కొనసాగింది. ఇంట్రాడేలో 71,429.30 పాయింట్లునుంచి 72,484.80 పాయింట్ల మధ్య కదలాడింది. చివరికి 1628.01 పాయింట్ల నష్టంతో 71,500.76వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 460.35 పాయింట్ల నష్టంతో 21,571.95 వద్ద స్థిరపడింది. సెన్సెక్స్‌లో హెచ్‌సిఎల్, ఇన్ఫోసిస్, టెక్‌మహీంద్ర, టిసిఎస్, నెస్లే ఇండియా పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ మినహా మిగిలిన అన్ని షేర్లు నష్టాల్లోనే నడిచాయి. డాలరుతో రూపాయి మారకం విలువలు 83.14గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్‌క్రూడ్ ధర 76.70 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతుండగా బంగారం ఔన్స్ ఒక్కింటికి 2027 డాలర్లస్థాయిలోనడుస్తోంది. సూచీల భారీ నష్టాలకు హెచ్‌డిఎఫ్‌సి కీలకంగా నిలిచింది. డిసెంబరుత్రైమాసికంలో బ్యాంకు ప్రకటించిన ఫలితాల్లో అటు కంపెనీ షేర్లతోపాటు సూచీలను కుదిపేసాయి. మదుపరులను మెప్పించలేకపోయింది. రుణాల్లో వృద్ధి, మార్జిన్ల పరంగా బ్రోకరేజి సంస్థల అంచనాలను అందుకోకపోవడంతో బ్యాంక్‌షేర్లలో అమ్మకాలు వెల్లువెత్తాయి. ఇంట్రాడేలో షేరు 8శాతానికిపైగా నష్టపోయింది. అమెరికా ఐరోపా మార్కెట్లు మంగళవారం నష్టాల్లోనే ముగిసాయి. నేటి ఆసియాపసిఫిక్‌సూచీలదీ అదే బాటలో ఉన్నాయి. చైనా ఆర్థికవ్యవస్థ నాలుగో త్రైమాసికంలో 5.2శాతం వృద్ధితో ఉంది. డాలర్ సూచి, ముడిచమురు, ఇతర కమోడిటీలు పెరగడం ప్రతికూలతకు కారణం అయింది. దిగుమతులపై ఒత్తిడిపెంచడంతోపాటు కరెంటుఖాతా పెరుగుదలకు దోహదం చేస్తాయన్న కలవరం వ్యక్తం అవుతోంది.మిడ్‌స్మాల్‌క్యాప్‌సెగ్మెంట్లలో షేర్ల విలువ భారీగా పెరిగింది. సూచీలపై ఈ ప్రభావం కూడా ఉంది.



## హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు భారీ పతనం

### నేటి ట్రేడింగ్‌లో 93 వేల కోట్ల నష్టం!



**ముంబై, జనవరి 17:** స్టాక్ సూచీల పతనంలో ప్రైవేటు రంగంలోని బ్యాంకింగ్ దిగ్గజం హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు అగ్రస్థానంలో ఉంది. సుమారుగా 93 వేల కోట్ల మేర నష్టపోయినట్లు తెలుస్తోంది. ప్రైవేటు బ్యాంకు షేర్లు నాలుగేళ్ల కనిష్టానికి పడిపోయాయి. త్రైమాసిక ఫలితాలు మార్కెట్ అంచనాలకు అనుగుణంగా లేకపోవడమే ఇందుకు కీలకం. తొమ్మిది శాతం మేర దిగజారాయి. 2020 మార్చి 23వ తేదీ నాటి కనిష్టాన్ని నమోదుచేసాయి. ఆర్థికసేవల స్టాక్స్ కూడా బెంచ్‌మార్క్ సూచీలపరంగా చూస్తే పతనం అయ్యాయి. సెన్సెక్స్ 2.25శాతం నష్టపోతే నిఫ్టీ కూడా 2.15 శాతం పతనం అయింది. 2023 జనవరి 27వ తేదీ నాటి కనిష్టాలను సూచీలు నమోదు చేసాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 13.52శాతంగా నిఫ్టీలో నష్టపోయింది. ఆర్థికసేవల ఖాతాల్లో కూడా ఈసూచీలు 35.26శాతంగా నష్టపోయాయి. నిఫ్టీ బ్యాంకు సూచి 4.46 శాతం దిగజారింది. 2022 మార్చి 7 నాటి కనిష్టాన్ని తాకింది. హెచ్‌డిఎ ఫ్‌సి, కోటక్ మహీంద్ర, ఐడిఎఫ్‌సి ఫస్ట్‌బ్యాంకు సూచీలు భారీ పతనం నమోదుచేసాయి.

## అదానీకి ఎల్ఐసి ఝలక్..

**ముంబై, జనవరి 17:** అదానీ సంస్థ తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొన్న సమయంలోనూ అండగా నిలిచిన అతిపెద్ద పెట్టుబడిదారుల్లో ఎల్ఐసి కూడా ఒకటిగా నిలిచింది. అయితే ప్రస్తుతం పరిస్థితులు పూర్తిగా మారిపోయినట్లు తెలుస్తోంది. ఇటీవలి మార్కెట్ల ర్యాలీ నేపథ్యంలో అదానీ గ్రూప్ షేర్లలో పెరుగుదల నమోదైన విషయం విదితమే. దీనికి తోడు కోర్టులో అనుకూలంగా తీర్పులు వచ్చిన నేపథ్యంలో మూడు అదానీ గ్రూప్ కంపెనీల్లో తన పెట్టుబడుల్లో కొంత భాగాన్ని ఉపసంహరించుకోవడం ద్వారా ఎల్ఐసి లాభాలను పొందింది. అదానీ ఎనర్జీ సొల్యూషన్స్, అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్‌లో ఎల్ఐసి తన వాటాను తగ్గించుకుంది. ఈ త్రైమాసికంలో



మొత్తంగా ఎల్ఐసి మూడు కంపెనీలకు చెందిన 3,72,78,466 షేర్లను విక్రయించింది. డిసెంబర్ త్రైమాసికంలో పెట్టుబడుల సమాచారం ప్రకారం ఈమూడు కంపెనీలకు చెందిన మొత్తం 3.72 కోట్ల షేర్లను ఎల్ఐసి విక్రయించింది. డిసెంబర్ త్రైమాసికంలో ఎల్ఐసి అంబుజా సిమెంట్స్‌కు చెందిన 4,500 షేర్లను కొనుగోలు చేసింది. అలాగే అదానీ ఎనర్జీ సొల్యూషన్స్‌లో ఎల్ఐసి తన వాటాను 3.68శాతం నుంచి 3 శాతానికి తగ్గించుకోగా ఈ త్రైమాసిక కాలంలో షేరు ధర 42శాతం పెరిగింది. ఇక అదానీ ఎంటర్‌ప్రైజెస్‌లో ఎల్ఐసి వాటా డిసెంబర్ త్రైమాసికం చివరి నాటికి 3.93శాతానికి చేరుకోగా, సెప్టెంబర్ త్రైమాసికం చివరి నాటికి వాటాలు 4.23శాతంగా ఉన్నాయి. మూడో త్రైమాసికంలో కంపెనీ షేరు ధర ఏకంగా 29 శాతం పెరుగుదలను నమోదు చేసింది. అలాగే అదానీ పోర్ట్స్‌లో ఎల్ఐసి తన వాటాను కూడా తగ్గించుకుంది. డిసెంబర్ త్రైమాసికం ముగిసే సమయానికి కంపెనీలో ఎల్ఐసి వాటా 7.86 శాతానికి చేరుకుంది. రెండవ త్రైమాసికంలో 9.07 శాతంగా ఉండగా, డిసెంబర్ త్రైమాసికంలో షేరు 46శాతం పెరిగింది.

## ఐఎఎన్ఎస్ ఇండియాలో అదానీ వాటాల పెంపు



**ముంబై, జనవరి 17:** ఇప్పటి వరకు అనేక రంగాల్లో వ్యాపారాలను నిర్వహిస్తున్న గౌతమ్ అదానీ తాజాగా మీడియా రంగంపై తన పట్టు క్రమంగా పెంచుకుంటున్నారు. గతంలో ఎన్డీటివి, క్వింట్ వంటి సంస్థల్లో అదానీ పెట్టుబడులు పెట్టిన విషయం విదితమే. తాజా అదానీ ఎంటర్‌ప్రైజెస్ సంస్థ బుధవారం మీడియా ఏజెన్సీ ఐఎఎన్ఎస్ ఇండియాలో తన వాటాలను పెంచుకుంది. ఈ క్రమంలో రూ.5 కోట్లు విలువైన తాజా ఈక్విటీ షేర్లను కొనుగోలు చేసినట్లు అదానీ గ్రూప్ ప్రకటించింది. బిలియనీర్ ఫ్లాగ్‌షిప్ సంస్థ అదానీ ఎంటర్‌ప్రైజెస్ అనుబంధ సంస్థ ఎఎంజి మీడియానెట్‌వర్క్స్, ఓటింగ్ హక్కులతో ఐఎఎన్ఎస్ షేర్ల యాజమాన్యాన్ని 76శాతానికి పెంచుకుంది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ రెగ్యులేటరీ ఫైలింగ్‌ప్రకారం ఎఎంజి మీడియా నెట్‌వర్క్ లిమిటెడ్, కంపెనీ పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ ఐఎఎన్ఎస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో ఐఎఎన్ఎస్ జారీ చేసిన తాజా షేర్‌లకు సభ్యత్వాన్ని పొందడం ద్వారా తన వాటాను పెంచుకున్నట్లు వెల్లడించింది. జనవరి 16, 2024న జరిగిన సమావేశంలో పై షేర్ల కేటాయింపును ఐఎఎన్ఎస్ బోర్డు ఆమోదించింది. డిసెంబర్ 2023లో అదానీ గ్రూప్ న్యూస్ వైర్ ఏజెన్సీ ఐఎఎన్ఎస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో 50.5 శాతంవాటానురూ.5.1 లక్షలకు కొనుగోలు చేసిన విషయం విదితమే. ఐఎఎన్ఎస్ కొనుగోలు అనేది అదానీ గ్రూప్ తాజా మీడియా వెంచర్. ఇది డిసెంబర్ 2022లో న్యూస్ బ్రాడ్‌కాస్టర్ ఎన్‌డిటివిలో 65శాతం వాటాను, ఆ తర్వాత క్వింటిలియన్ బిజినెస్ మీడియాలో పెట్టుబడులు పెట్టింది.

## ఏసియన్‌పెయింట్స్ నికరలాభం రూ.1968 కోట్లు



**ముంబయి, జనవరి 17:** పెయింట్ల తయారీ సంస్థ ఆసియన్ పెయింట్స్ సమిష్టి నికరలాభంలో 34.5శాతం పెరిగింది. నికరలాభం 1968 కోట్లవరకూ రాగా గత ఏడాది ఇదే త్రైమాసికంలో వచ్చిన 1353 కోట్ల కంటే ఎక్కువ నమోదుచేసింది. రాబడులు 5.4శాతం పెరిగి 9075 కోట్ల వరకూ నమోదుకాగా నిర్వహణ మార్జిన్‌లు 27.6శాతం పెరిగి 2028 కోట్ల వరకూ ఉన్నాయి. మార్కెట్ అంచనాలు 1977 కోట్లను సైతం అధిగమించింది. ఇక నికరలాభం పరంగాచూస్తే 34.5శాతం పెరిగి 1968 కోట్లుగా నమోదుచేసింది. సంస్థ ఖండాలా, కస్నా ప్రాంతాల్లోని ప్లాంట్లను విస్తరిస్తోంది. ఖాండాలా సామర్థ్యం మూడు లక్షల కిలోలీటర్లనుంచి నాలుగు లక్షల కిలోలీటర్లకు పెంచింది. కస్నా ప్లాంట్‌లో 80 వేల కిలోలీటర్ల నుంచి లక్ష కిలో లీటర్ల మేర సాలీనా పెయింట్లను ఉత్పత్తి చేయాలని చూస్తోంది. అయినా కానీ సూచీల్లో కంపెనీ షేర్లు 1.5శాతం క్షీణించాయి. బెంచ్‌మార్క్ నిఫ్టీ 2.13శాతం క్షీణత కంటే కొంతమేర కంపెనీ మెరుగ్గా ట్రేడ్ అయింది.

## బెంగళూరులో ఆపిల్ కొత్త ఆఫీస్

**బెంగళూరు, జనవరి 17:** టెక్ దిగ్గజం ఆపిల్ ఇండియాలో క్రమంగా విస్తరిస్తుంది. తాజాగా బెంగళూరులో కొత్త ఆఫీసును ప్రారంభించింది. ఇది నగరం మధ్యలో మిన్స్క్ స్క్వేర్ వద్ద ఉంది. దీనిలో దాదాపు 1200 మంది ఉద్యోగులు పనిచేసే అవకాశం ఉంది. ఇది 15 అంతస్తుల్లో ఉంటుంది. లోపల ప్రత్యేక ల్యాబ్, ఉద్యోగులకు అవసరమైన అన్ని సదుపాయాలు ఉన్నాయి. ఆఫీస్ 100శాతం పునరుత్పాదక శక్తితో నడుస్తుందని కంపెనీ ఉన్నతాధికారులు తెలిపారు. బిల్డింగ్ గోడలు, ఫ్లోరింగ్ కోసం స్థానికంగా లభించే రాయి, కలప, ఫ్యాబ్రిక్ వంటి పదార్థాలను ఉపయోగించారు. అలాగే చుట్టూ చెట్లతో ఉద్యోగులకు ప్రశాంతమైన వాతావరణాన్ని అందిస్తుంది. కొత్తభవనం పూర్తిగా పునరుత్పాదక శక్తితో నడుస్తుందని, ఎనర్జీ అండ్ ఎన్విరాన్ మెంటల్ డిజైన్ లో లీడర్‌షిప్ ప్లాటినం రేటింగ్‌ను సాధించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆపిల్ తెలిపింది. కొత్త కార్యాలయం కబ్బన్ మెట్రో స్టేషన్‌కు సమీపంలో ఉంటుంది. దీంతో ఉద్యోగులు ఇంటి నుంచి కార్యాలయాలకు రావడం సులభంగా ఉంటుందని అధికారులు తెలిపారు. కంపెనీ ఇప్పటికే బెంగళూరు, ముంబై, హైదరాబాద్, గురుగావ్‌లలో ఆఫీసులను కలిగి ఉంది. బెంగళూరు కార్యాలయంలోని ఉద్యోగులు సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, సేవలు, ఐఎస్అండ్‌టి, కార్యకలాపాలు, కస్టమర్ సపోర్ట్, ఇతర వ్యాపారాలలో పని చేస్తారు. ప్రస్తుతం భారత్‌లో ఆపిల్ మూడు వేల మంది ఉద్యోగులను కలిగి ఉంది.



## ప్రపంచంలోనే అత్యంత విలువైన టాప్ 10 కరెన్సీలు ఇవే..

**న్యూఢిల్లీ, జనవరి 17:** కరెన్సీ విలువ దేశ ఆర్థిక శక్తిని ప్రతిబింబిస్తోంది. దాని విలువ పెరుగుతున్నా కొద్దీ దేశం బలమైన ఆర్థికశక్తిగా ఎదిగేందుకు అవకాశం ఉంటుంది. విలువతో పాటు వాణిజ్యానికి అనువైన కరెన్సీ చలామణిలో ఉంటే ఆ దేశ పురోగతే మారుతుందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఐక్యరాజ్యసమితి ప్రపంచంలోని 180 కరెన్సీలను అధికారికంగా గుర్తించింది. ఆయా దేశాల ఎగుమతులు, దిగుమతులు, ఫారెక్స్ రిజర్వ్‌లు, బంగారం నిల్వలు, రోజు వారీ వాణిజ్యం ఆధారంగా నిత్యం కరెన్సీ విలువ మారుతోంది. తాజాగా ప్రపంచంలోనే అధిక విలువైన కరెన్సీ జాబితాను ఫోర్బ్స్ విడుదల చేసింది. అత్యంత విలువైన కరెన్సీ అనగానే యుఎస్ డాలర్, బ్రిటిష్ పౌండ్, యూరో వంటివి మన మదిలో మెదులుతాయి. కానీ ప్రపంచంలోనే అత్యంత విలువైన కరెన్సీగా కువైట్ దినార్ నిలిచింది. మన రూపాయితో పోల్చుకుంటే దినార్ విలువ రూ.270.23కు చేరింది. స్థిరమైన ఆర్థిక వ్యవస్థను కలిగి ఉండడం వల్లే కువైట్ దినార్ అత్యంత విలువైన కరెన్సీగా కొనసాగుతోందని తెలిసింది. కువైట్ దినార్ రూ.270.23, బహ్రెయిన్ దినార్ రూ.220.4, ఒమానీ రియాల్ రూ.215.84, జోర్డానియన్ దినార్ రూ.117.10, జిబ్రాల్టర్ పౌండ్ రూ.105.52, బ్రిటిష్ పౌండ్ రూ.105.54, కేమ్యాన్‌ఐలాండ్ పౌండ్ రూ.99.76, స్విస్ ఫ్రాంక్ రూ.97.54, యూరో రూ.90.80, యుఎస్ డాలర్ రూ.90.80గా ఉన్నాయి. అమెరికా డాలర్ ఈ జాబితాలో చివరి స్థానంలో నిలిచింది. అయితే ప్రపంచవ్యాప్తంగా యుఎస్ డాలర్లలో అత్యంత విస్తృతంగా వాణిజ్యం జరుగుతోంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.